వాలు గత వారంలోఫుల్లె విలేస్ట్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

20-9-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 231, పేజీలు : 10+6 వెల : 6.50

సూర్యుడి వైపు దూసుకెళ్తున్న ఆదిత్య ఎల్-1

లష్కరే కమాండర్‌ను మట్టుబెట్టిన సైన్యం

5లో

# సీమరైతు వెతలు తెలుసు




మంగళవారం డోన్ బహిరంగసభలో నాగలిపట్టిన సీఎం జగన్. చిత్రంలో మంత్రులు బుగ్గన, అంబటి, ఎంఎల్‌ఏ, ఎంపి, ఎంఎల్‌సిలు

## చెరువులు నింపడంతో వారి కళ్లలో ఆనందం

## నాన్న హంద్రీనీవా తెస్తే, నేను చెరువులు తెచ్చా

## అక్టోబర్‌లో వెలిగొండ రెండో టన్నెల్ మొదలు

## బాబు అసలు స్వరూపం బయటపడింది..

## డోన్ బహిరంగసభలో సిఎం జగన్

**డోన్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** సీమ ప్రాంతంతరతరాలుగా ఎంతటి దుర్భర పరిస్థితులను అనుభవించిందో...రైతన్నలు ఎన్ని కష్టాల, కడగళ్ళను చవిచూసారో.. రాయలసీమలో పుట్టిన బిడ్డగా తనకు ప్రత్యక్షంగా తెలుసునని అందుకే వాటిని కడతేర్చి రైతు కళ్ళల్లో ఆనందం నింపి మేలు చేసేందుకు తాను పాటుపడుతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టంచేసారు. రైతు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని భావించి నంద్యాల, కర్నూలు జిల్లాల్లోని పత్తికొండ, డోన్, ఆలూరు, పాణ్యం, నియోజకవర్గాలను సస్యశ్యామలం చేసేందుకు చెరువులను నింపే కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా చేపట్టినట్లు చెప్పారు. తాగునీరు, సాగునీరు కోసం తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హంద్రీనీవాద్వారా సీమకు మేలు చేస్తే తర్వాత తాను చెరువులు నింపి సీమ బిడ్డగా రుణం తీర్చుకుంటున్నానన్నారు. ప్రజలకు మేలు చేసానా లేదా అన్నది ఆత్మపరిశీలన చేసుకోమని తాను అడుగుతుంటే జనాలను ముంచి ఆ నిజాన్ని దాచిపెడ్తూ దోచిపెడ్తున్న పచ్చమీడియా, ప్రశ్నించే దత్తపుత్రుడికి కొంచెమైనా సిగ్గుండాలని చంద్రబాబును దుయ్యబట్టారు. 10వేల ఎకరాలకు సాగునీటిని అందించే 77 చెరువులకు నీళ్ల నింపే మహత్తర కార్యక్రమాన్ని సిఎం జగన్ మంగళవారం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని డోన్‌లో రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి బుగ్గన రాజారెడ్డి నేతృత్వంలో చేపట్టారు. క్రిష్ణగిరి మండలం లక్కసాగరంవద్ద పంప్‌హౌస్‌ను ప్రారంభించిన అనంతరం డోన్ పట్టణ సమీపంలోని ప్రత్యేక గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన బహిరంగసభలో జగన్ పాల్గొన్ని ప్రసంగించారు.

**సీమకు మేలు చేసింది నాడు నాన్న..నేడు నేను:** రాయలసీమ ప్రాం తానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి >>6



మంగళవారం మంత్రులు, ఎంపిలతో కలిసి పార్లమెంటు కొత్తభవనంలోకి ప్రవేశిస్తున్న ప్రధాని మోడీ

# లోక్‌సభకు మహిళా బిల్లు

## 27యేళ్ల సుప్తావస్థ నుంచి తిరిగి సభలోకి

## కొత్తపార్లమెంటు ప్రారంభ సమావేశంలో ప్రవేశించిన తొలిబిల్లు

## రాజ్యసభ గతంలోనే ఆమోదం

## ఉభయసభల ఆమోదం అనంతరం మహిళలకు పార్లమెంటు, అసెంబ్లీల్లో 33శాతం ప్రాతినిధ్యం

## నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే అమలులోకి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** పార్లమెంటు ఉభయసభల్లో గడచిన 27 ఏళ్లుగా నలుగుతూ వచ్చిన 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. పార్లమెంటరీ వ్యవస్థకు వేదికగా నిలిచిన కొత్త పార్లమెంటు భవనంలో తొలిసారి నిర్వహించిన ప్రత్యేక సమావేశాల్లో ఈ మహిళా బిల్లును ప్రవేశపెట్టారు. నారిశక్తి వందన్ అధినియమ్ 2023 పేరిట మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభలో ఆమోదింపచేసుకునేందుకు మంగళవారం ప్రవేశపెట్టారు. రాజ్యాంగంలోని రిజర్వేషన్ అధికరణానికి 128వ రాజ్యాంగసవరణగా న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ సభలోప్రవేశపెట్టారు. ఈ బిల్లు ఆమోదం పొందితో లోక్‌సభ, రాజ్యసభలతోపాటు రాష్ట్ర అసెంబ్లీల్లోకూడా మహిళలకు 33శాతం ప్రాతినిధ్యం లభిస్తుంది. చట్టసభల్లో మహిళలనుమరింతగా ప్రోత్సహించేందుకు ఈబిల్లు దోహదం చేస్తుందని చెపుతున్నారు. లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీలు, ఢిల్లీ అసెంబ్లీల్లోకూడా మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుంది. ఈ బిల్లుపరిధిని న్యూఢిల్లీ జాతీయ రాజధాని ప్రాదేశిక ప్రాంతానికి సైతం అన్వ యింపచేసారు. ఢిల్లీ అసెంబ్లీలో మూడోవంతు ఎస్సీలకు కేటాయిస్తే ఇపుడు >>6



మంగళవారం పాతపార్లమెంటు భవనంలో చివరిసారి సమావేశమై ఎంపిలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

## ఎసిబి కోర్టులో విచారణ

# 21కి వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో తీర్పు రిజర్వులో ఉన్నందున అటు ఏసీబీ న్యాయస్థానంలో సీఐడీ దాఖలు చేసిన చంద్రబాబు కస్టడీ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. తన రిమాండ్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ ,మధ్యంతర బెయిల్ పిటిషన్లుపైనా విచారణ వాయిదా పడింది. పిటిషన్లపై విచారణను ఈ నెల 21కు ఏసీబీ కోర్టువాయిదావేసింది. హైకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ దృష్ట్యా విచారణ వాయిదా పడింది.

## మరో కేసులో పిటి వారెంట్

ఫైబర్‌నెట్ కుంభకోణంలో చంద్రబాబు నిందితునిగా ఉన్న కేసులో పిటి వారంట్ కోరుతూ సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టులో మరో పీటీ వారంట్ పిటిషన్ దాఖలైంది. ఫైబర్‌నెట్ కుంభకోణలో చంద్రబాబు ప్రధాన నిందితుడిగా ఉన్నారంటూ సీఐడీ పిటిషన్‌లో స్పష్టం చేసింది.రూ.121 కోట్లు నిధులు గోల్‌మాల్ అయ్యాయని దర్యాప్తులో తేలిందని సీఐడీ ఏసీబి కోర్టుకు వివరించింది.2021లోనే ఫైబర్ నెట్‌కుంభ కోణంలో 19మందిపై సీఐడీ కేసు నమోదు చేసింది.ఆ నాటి ఎఫ్‌ఐఆర్‌లో ఏ1గా వేమూరి ప్రసాద్,ఏ2గా మాజీ ఎండి సాంబశివరావులున్నారు. వేమూరి హరిప్రసాద్ చంద్రబాబు అత్యంత సన్నిహితుడు.

## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై

# హైకోర్టులో ముగిసిన వాదనలు

## రెండు రోజుల్లో తీర్పు

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏపీ అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు నాయుడు క్వాష్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో మంగళవారం వాదనలు ముగిసాయి.మంగళవిఆరం మధ్యాహ్నాం 12 గంటల నుంచి దాదాపు అయిదుగంటల పాటు వాదనలు కొనసాగాయి.ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వు చేసినట్లు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రకటించింది.మరో రెండు రోజుల్లో తీర్పు వెల్లడించనున్నట్లు తెలిపింది.ఈ కేసులో ఇరుపక్షాల తరుపున ఐదుగురు న్యాయవాదులు వాదనలు వినిపించారు.అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ అసలు ఈ కేసులో అవకతవకలు జరిగాయా?లేదా ? డబ్బులు పోయాయని సీఐడీ ఆరోపిస్తున్నప్పటికి..అసలు డబ్బు ఎక ్కడికి వెళ్ళిందో ఆధారాలు చూపకపోవడం నైపుణ్య కేంద్రాలు ఇప్పటికి తెరిచే ఉండటం.వాటిలో యువతకు శిక్షణ సైతం కొనసాగుతున్న పరిస్థితులను చం ద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టుకు వివరించారు.ఎన్నికల వేళ కావాలనే కుట్రపూరితంగా ఈ కేసులో చంద్రబాబును ఇరికించారని హైకోర్టు దృష్టికి తీసుకెళ్ళారు.ఈ కేసులో ఫిర్యాదే ఓ అభూత కల్పని అని,ఎఫ్ఐఆర్ చట్టవిరుద్ధంగా ఉందంటూ చంద్రబాబు తరపు న్యాయవాదులు హరీశ్ సాల్వే,సిద్దార్ లూద్రా హైకోర్టు ధర్మాసనం ముందు తమ వాదనలు వినిపించారు.ఇదంతా భోజనం విరామం ముందు జరుగగా అనంతరం సీఐడీ తరపున వర్చువల్‌గా సుప్రీంకోర్టు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు విన్పించారు.పక్కా నిందితునిగా చంద్రబాబు స్కిల్ స్కామ్‌లో ఉన్నారని ముకుల్ హైకోర్టుకు వివరించారు.ఆయన క్వాష్ పిటిషన్‌కు అనర్హుడన్నారు.ఎఫ్ఐఆర్ వేసిన వెంటనే చంద్రబాబును అరెస్ట్ చేయలేదు. రెండేళ్ళు అన్ని సాక్ష్యాలు సేకరించాకే అరెస్ట్ చేసారని తెలిపారు.పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చి చంద్రబాబు క్వాష్ పిటిషన్ కొట్టివేయలని ముకుల్ రోహత్గీ విధించారు. సెక్షన్319 ప్రకారం చార్జీషీట్లు ఎన్ని అయినా వేయవచ్చునన్నారు.ఎంతమంది సాక్షులను అయినా చేరొచ్చునని సీఐడీ తరపున న్యాయవాదులు ముకుల్ రోహిత్గీ,ఎఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి హైకోర్టుకు తమ వాదనలో వివరించారు. రూ.మూడు వేల కోట్లు ఎక్కడికి వెళ్ళాయో నిగ్గు తేల్చాల్సి ఉందని వారు హైకోర్టుకు వివరించారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఎం వోయూ నుంచి సబ్ కాంట్రాక్టుకు ఎలా వెళ్ళింది? అని ప్రశ్నించారు.అన్ని బోగస్ కంపెనీలు కలిపి ప్రజా ధనాన్ని లూటీ చేసాయన్నారు. ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా నిధులు దుర్వినియోగం జరిగిందని వాదించారు.ఈ డీల్‌కు ఆమోదం లేదని హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.చంద్రబాబు పథకం ప్రకారమే తన అనుచరులతో కలిసి బోగస్ కంపెనీల పేరుతో రూ.371 కోట్ల ప్రజాధనాన్నిదోచుకున్నారని సీఐడీ న్యాయవాదులు హైకోర్టుకు వివరించారు.ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.దీంతో హైకోర్టు తీర్పు రెండు రోజుల తరువాత ఎలా ఉంటుందనే ఉత్కంఠకు తెరలేచింది.




# రాజ్‌ఘాట్ వద్ద టిడిపి ఎంపిల మౌనదీక్ష



మంగళవారం రాజ్‌ఘాట్ వద్ద మౌనదీక్ష జరిపిన లోకేష్, గల్లా జయదేవ్ తదితరులు

## లోకేష్ నాయకత్వంలో పాల్గొన్న నేతలు

## హస్తినలో కొనసాగుతున్న నిరసనలు

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మాగాంధీ సమాధి ఉన్న ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద నారాలోకేష్ నివాళులర్పించారు.ఏపీలో ప్రజా స్వామ్య వ్యవస్థను భ్రష్టు పరిచే చర ్యలు జరుగుతున్నాయని ఆయన మహాత్మునికి విన్నవించారు.టీడీపీ నేత చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా దేశ రాజధానిలోని తనదైన శైలిలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో జాతిపిత మహాత్మాగాంధీకి రాజ్‌ఘాట్ వద్ద తెలుగుదేశం జాతీయ ప్రధానకార్యదర్శి తమపార్టీ ఎంపీలు,మాజీ ఎంపీలతో నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి మౌనదీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా నారా లోకేష్‌తో పాటు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి రాజ్యాంగ వ్యతిరేక కార్యకలాపాలను రాజ్‌ఘాట్ నుంచి దేశ ప్రజల దృష్టికి తీసుకెళ్తున్నట్లు చెప్పారు.అక్రమ కేసులు బనాయిస్తూ ప్రతిపక్షాలను వేధిస్తున్నారని మండపడ్డారు.జగన్ అవినీతి, నిరంకుశ పాలనపై కేంద్రం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేసారు.ఏపీలో వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని రద్దు చేసి ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలని కోరారు.ఏపీలో అవినీతిపరులుగా ఉన్న పాలకులు నీతిపరులను జైలుకు పంపుతున్నారన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ అంశంలో అవినీతిని నిరూపించలేని స్థితిలో సీఐడీ ఉందన్నారు. ప్రభుత్వం దగ్గర ఇందుకు సంబంధించిన ఆధారాలు లేవన్నారు. చంద్రబాబుకు డబ్బు అందిందని నిరూపించలేకపోయారన్నారు.ఎలాంటి స్కామ్ జరగలేదన్నారు. ఈ విషయాన్ని నిరూపించగల సత్తా తన దగ్గర ఉందన్నారు. అన్ని పత్రాలు చూపించి అవినీతి జరుగలేదని నిరూపిస్తామన్నారు. అపరిమిత అధికారం అపరిమిత అవినీతికిదారి తీస్తుందన్నారు.చంద్రబాబు కారణంగానే అభ్యున్నతి సాధించిన ఐటి రంగానికి చెందిన వారు.విద్యార్థులు ఆయన అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక కేసులకు, బెదిరింపులకు భయపడక ఆందోళనకు దిగారన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో >>6

# జనసేనకు మళ్లీ 'గ్లాసు'

## అదే ఎన్నికల గుర్తు కేటాయించిన ఇసి

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఎన్నికల సంఘం తిరిగి గ్లాస్ గుర్తును కేటాయించింది.ఆ మేరకు ఆ పార్టీ ఒకప్రకటన విడుదల చేస్తూ తమ పార్టీకిగా ఎన్నికల గుర్తుగా గ్లాసును తిరిగి కేటాయంచినందుకు ఎలక్షన్ కమీషన్‌కు కృతజ్ఞతలు తెలిపింది.2019లో ఏపీ జరిగిన ఎన్నికల్లో జనసేన గాజు గ్లాసు గుర్తుపై పోటీ చేసింది. ఏపీలో 137 అసెంబ్లీ స్థానాలకు,కొన్ని పార్లమెంటు స్థానాలకు జనసేన పోటీచేసింది.రాజోలు అసెంబ్లీ స్థానాన్ని గెలుచుకుంది. అయితే ఏ ఒక్కస్థానంలో గెలవలేదు.ఈ పర్యాయం తిరిగి ఆపార్టీ రెండు తెలుగురాష్ట్రాల్లో పోటీకి సిద్దమవుతుంది.జనసేన గాజు గ్లాస్ గుర్తును కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల రద్దు చేసినట్లు ప్రకటించింది.దీంతో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ పొత్తులో ఆ పార్టీ గుర్తుపైన పోటీచేస్తుందనే ప్రచారం జరిగింది.అందుకనుగుణంగా జనసేన పార్టీ నేత నాదెండ్ల మనోహర్‌పేరుతో సామాజిక మాధ్యమాల్లో లేఖ ట్రెండయింది. ఇదీ వివాదస్పదంశంగా మారిన క్రమంలో జనసేన పార్టీ కేంద్ర ఎన్నికల సంఘం లేవనెత్తిన అంశాలకు బదులిచ్చింది.అందుకు సంతృప్తిచెందిన ఎన్నికల సంఘం జనసేనకు తిరిగి గ్లాస్ గుర్తును కేటాయించింది.ఈ విషయాన్నే జనసేనపార్టీ ఒక ప్రకటన ద్వారా వెల్లడించింది.ఇది తమ పార్టీకి శుభ పరిణామంగా ఆపార్టీ అభివర్ణిం చింది.తమకు పార్టీ ఎన్నికల గుర్తు గ్లాసును తిరిగి కేటాయించడంపై ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ కేంద్ర ఎన్నికలసంఘానికి ఎక్స్(పూర్వపు ట్వీటరు వేదిక)గా కృతజ్ఞతలు తెలిపారు.ఈ విషయంలో తమ అభ్యర్ధనను మన్నించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# మహిళా బిల్లుపై సిఎం జగన్ హర్షం

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టడం ఎంతో గర్వకారణమని ఏపీ సీఎం జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. ఎక్స్(ట్వీటరు) వేదికగాను,సీఎంవో కార్యాలయం సమాచారాన్ని అనుసరించి మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ ప్రభుత్వం సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుందన్నారు.తమ పార్టీ పార్లమెంటు సభ్యులు ఉభయ సభల్లోను మద్దతు ప్రకటించారన్నారు.మహిళలకు సాధికారత కల్పించడం చాలా ముఖ్యమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగేళ్ళ కాలంలో ప్రవేశపెట్టిన పథకాలు, వివిధ కార్యక్రమాల ద్వారా మాత్రమే కాకుండా, సమాన ప్రాతినిధ్యాన్ని నిర్ధారించడం ద్వారా కూడా దీనిని సాధించామన్నారు.

కలిసికట్టుగా, ప్రకాశంతమైన,మరింత సమానమైన భవిష్యత్తును సృష్టిద్దామన్నారు.అని తన సందేశంలో సీఎం జగన్ పేర్కొన్నారు. స్థానిక సంస్థలతో సహా,మార్కెటింగ్ యార్డుతో పాటు వివిధ కార్పోరేషన్లల్లో 50శాతానికిపైగా స్త్రీలకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.మంత్రి మండలితో సహా మహిళలకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. మన హోంమంత్రి మహిళ అన్నారు. మహిళను ఉపముఖ్యమంత్రిగా కూడా చేయగలిగామన్నారు.

**THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY AND IS NOT A PROSPECTUS ANNOUNCEMENT. THIS DOES NOT CONSTITUTE AN INVITATION OR OFFER TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE TO SECURITIES. NOT FOR RELEASE, PUBLICATION OR DISTRIBUTION, DIRECTLY OR INDIRECTLY, OUTSIDE INDIA. THE EQUITY SHARES OF OUR COMPANY WILL GET LISTED ON MAIN BOARD PLATFORM OF THE STOCK EXCHANGES IN COMPLIANCE WITH CHAPTER II OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (ISSUE OF CAPITAL AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2018, AS AMENDED ("SEBI ICDR REGULATIONS").**

VAIBHAV® JEWELLERS

Please scan this QR code to view the Red Herring Prospectus and the abridged prospectus.

# MANOJ VAIBHAV GEMS 'N' JEWELLERS LIMITED

Our Company was originally incorporated as a private limited company under the provisions of the Companies Act, 1956 on March 13, 1989 as *"Hotel Anant Private Limited"*. The name of Company was changed to Hotel Anant Limited vide Certificate of incorporation dated March 09, 1998 issued by the Registrar of Companies, Andhra Pradesh on account of the Company becoming a deemed public company. The name of Company was changed to "Hotel Anant Private Limited" vide Certificate of incorporation dated September 13, 2002 issued by the Registrar of Companies, Andhra Pradesh to our Company regaining its status as a private limited company. The name of our Company was subsequently changed to *"Vaibhav Empire Private Limited"* pursuant to fresh certificate of incorporation issued by the Registrar of Companies, Hyderabad, Andhra Pradesh dated June 11, 2003. Subsequently, the name of our Company was changed to *"Manoj Vaibhav Gems 'N' Jewellers Private Limited"* and a fresh certificate of incorporation was issued by the Registrar of Companies, Hyderabad, Telangana dated July 04, 2016. Pursuant to a special resolution passed by our shareholders dated April 30, 2022, our Company was converted to a public limited company and our name was changed to *"Manoj Vaibhav Gems 'N' Jewellers Limited"*. A fresh certificate of incorporation consequent to change of name was issued by the Registrar of Companies, Vijayawada, Andhra Pradesh ("**RoC**") dated May 13, 2022. For further details in relation to change in name and Registered Office of our Company, please see the chapter titled *"History and Certain Corporate Matters"* beginning on page 200 of the red herring prospectus of our Company dated September 12, 2023 filed with the RoC ("**RHP**" or "**Red Herring Prospectus**").

**Corporate Identity Number:** U55101AP1989PLC009734

**Registered Office:** 47-15-8, V Square, Zone-A, Opp: TSR Complex, Station Road, Dwarakanagar, Visakhapatnam - 530016, Andhra Pradesh, India; **Tel:** + (91) 89 1663 7777; **Corporate Office:** D. No. 47-10-19, 2nd Lane, Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh – 530 016; **Tel:** + (91) 089 1663 6666
**Contact Person:** Bandari Shiva Krishna, Company Secretary and Compliance Officer; **Tel:** + (91) 089 1663 6666; **E-mail:** cs@vaibhavjewellers.com; **Website:** www.vaibhavjewellers.com;

**OUR PROMOTERS: GRANDHI BHARATA MALLIKA RATNA KUMARI (HUF), BHARATA MALLIKA RATNA KUMARI GRANDHI AND GRANDHI SAI KEERTHANA**

**INITIAL PUBLIC OFFERING OF UP TO [•] EQUITY SHARES OF FACE VALUE OF ₹ 10 EACH ("EQUITY SHARES") OF OUR COMPANY FOR CASH AT A PRICE OF ₹ [•] PER EQUITY SHARE (INCLUDING A SHARE PREMIUM OF ₹ [•] PER EQUITY SHARE) ("OFFER PRICE") AGGREGATING UP TO ₹ [•] MILLION (THE "OFFER") COMPRISING A FRESH ISSUE OF UP TO [•] EQUITY SHARES AGGREGATING UP TO ₹ 2100.00 MILLION BY OUR COMPANY (THE "FRESH ISSUE") AND AN OFFER FOR SALE OF UP TO 2,800,000 EQUITY SHARES AGGREGATING UP TO ₹ [•] MILLION BY GRANDHI BHARATA MALLIKA RATNA KUMARI (HUF) (PROMOTER SELLING SHAREHOLDER), (THE "OFFER FOR SALE"). THE OFFER WOULD CONSTITUTE [•] % OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY.**

**DETAILS OF THE OFFER FOR SALE**

| NAME OF PROMOTER SELLING SHAREHOLDER | TYPE | NUMBER OF EQUITY SHARES OFFERED/ AMOUNT (₹ IN MILLION) | WEIGHTED AVERAGE COST OF ACQUISITION (IN ₹ PER EQUITY SHARE)* |
|---|---|---|---|
| Grandhi Bharata Mallika Ratna Kumari (HUF) | Promoter Selling Shareholder | Up to 2,800,000 Equity Shares aggregating up to ₹ [•] million | 9.71 |

**As certified by our Statutory Auditor, M/s. Sagar & Associates, Chartered Accountants, pursuant to their certificate dated September 04, 2023.*

**Manoj Vaibhav Gems 'N' Jewellers Limited is a hyperlocal jewellery retail chain with presence in the states of Andhra Pradesh & Telangana. We have 13 showrooms (inclusive of two franchisee showrooms) across 8 towns and 2 cities, catering to all economic segments.**

**The Offer is being made pursuant to Regulation 6(1) of the SEBI ICDR Regulations.**
**QIB Portion: Not more than 50% of the Net Offer | Non-Institutional Portion: Not less than 15% of the Net Offer | Retail Portion: Not less than 35% of the Net Offer**

**PRICE BAND: ₹ 204 TO ₹ 215 PER EQUITY SHARE OF FACE VALUE OF ₹ 10 EACH**
**THE FLOOR PRICE IS 20.4 TIMES AND THE CAP PRICE IS 21.5 TIMES THE FACE VALUE OF THE EQUITY SHARES RESPECTIVELY**
**THE PRICE TO EARNINGS RATIO FOR FISCAL 2023 BASED ON DILUTED EPS AT THE FLOOR PRICE IS 11.14 AND AT THE CAP PRICE IS 11.74**
**BIDS CAN BE MADE FOR A MINIMUM OF 69 EQUITY SHARES AND IN MULTIPLES OF 69 EQUITY SHARES THEREAFTER**

***In accordance with the recommendation of the Independent Directors of the Company, the above provided price band is justified based on quantitative factors/ KPIs disclosed in the 'Basis for Offer Price' section of the RHP.***

***In making an investment decision, potential investors must only rely on the information included in the Red Herring Prospectus and the terms of the Issue, including the risks involved and not rely on any other external sources of information about the Issue available in any manner.***

**RISKS TO INVESTORS:**

1. **Concentration Risk – We have a total of 13 showrooms (inclusive of 2 Franchisee showrooms) spread across states of Andhra Pradesh and Telangana, catering to the consumers of these two states mainly. The net proceeds of the Offer will also be utilised by our Company to expand its presence across the state of Andhra Pradesh and Telangana by setting up of proposed 8 new showrooms.**
2. **The Percentage of Revenue Contribution of our top 5 showrooms (excluding sales to franchisee showrooms) for FY 2022-23 situated at Visakhapatnam (V Square), Gajuwaka, Kakinada, Rajahmundry and Gopalapatnam was 62%, 5.6%, 5.2%, 4.5% and 4.3% respectively. Failure in successfully implementing the strategy and efficiently executing the plans towards the objects of expanding our geographical reach by opening the new showrooms and our inability to effectively plan, manage and execute our current retail operations.**
3. **The prices and supply of raw materials such as gold bullion, silver, diamonds and other precious and semi-precious stones depend on factors beyond our control, including general economic conditions, competition, production levels and regulatory factors such as import duties. The percentage of our top 5 bullion purchases suppliers of the total purchase percentage for three month period ended June 30, 2023, and for the FY 23, FY 22, and FY 21 is 44.1%, 36.3%, 36.9% and 40.9% respectively.**
4. **Our business requires a substantial amount of working capital, primarily to finance our inventory, including the purchase of raw materials. We may need to raise additional capital from time to time, depending on business requirements. We may be unable to maintain sufficient cash flow, obtain or maintain credit facilities and other sources of funding, in a timely manner, or at all, to meet our working capital requirements or to meet outstanding financial obligations.**
5. **Our Company had negative cash flow.**

**(In ₹ Million)**

| Particulars | Period ended June 30, 2023 | For the year ended March 31, 2023 | For the year ended March 31, 2022 | For the year ended March 31, 2021 |
|---|---|---|---|---|
| Net Cash from (used in) Operating activities | 107.03 | 692.00 | 89.57 | (115.07) |
| Net Cash from (used in) Investing activities | (1.54) | (35.28) | 13.03 | 109.08 |
| Net Cash from (used in) Financing activities | (105.04) | (588.05) | (255.90) | 42.65 |

6. **Our business and results of operations are influenced by the strength and popularity of our brands, including the level of consumer recognition and perception of our brands in the mind of varied customers. The strength of our brands depends on factors such as our growth, our product designs, the materials used to make our products, the quality of our products, the designs, the distinct character and presentation of our products as well as the presentation and layout of our showrooms. Public communication activities such as advertising, public relations, promotions, offers and marketing as well as the general perception of our business also impact our brands.**
7. **Details of the public issues handled in the past Two years by two BRLMs associated with the Offer:-**

| Name of BRLMs | Total public issue | Issues closed below IPO price on listing date |
|---|---|---|
| Bajaj Capital Limited* | Nil | Nil |
| Elara Capital (India) Private Limited* | 1 | Nil |
| Common issues handled by the BRLMs | Nil | Nil |
| Total | 1 | Nil |

**Issues handled where there were no common BRLMs*

8. **The Offer Price of the Equity Shares, price to earnings ratio ("PE") ratio, market capitalization to revenue from operations ratio and enterprise value ("EV") to EBITDA ratio of our Company may not be indicative of the market price of the market price of the Equity Shares on listing for the years indicated.**

| Particulars (for Fiscal 2023) | Ratio vis-à-vis Floor Price of ₹ 204 | Ratio vis-à-vis Cap Price of ₹ 215 |
|---|---|---|
| Market capitalization to revenue from operations | 0.49 | 0.52 |
| Enterprise value to EBITDA | 10.06 | 10.44 |
| Price to earning ratio (Basic EPS) | 11.14 | 11.74 |
| Price to earning ratio (Diluted EPS) | 11.14 | 11.74 |

9. **Weighted average cost of acquisition at which all Equity shares were transacted in last 1 year, 18 months and 3 years preceding the date of the RHP is Nil.**

| Period prior to date of filing of the Red Herring Prospectus | Weighted Average Cost of Acquisition (₹)* | Cap Price is 'X' times the Weighted Average Cost of Acquisition | Range of acquisition price: Lowest Price – Highest Price (₹) |
|---|---|---|---|
| Last one year | NA | NA | NA |
| Last 18 months | NA | NA | NA |
| Last three years | NA | NA | NA |

***Certified by our Statutory Auditor, M/s. Sagar & Associates, Chartered Accountants, pursuant to their certificate dated September 04, 2023, Average Cost of Acquisition of Equity shares for the Promoter Selling shareholder is ₹ 9.71.***

10. **Weighted average cost of acquisition compared to Floor Price and Cap Price:**

| Past transactions | WACA (in ₹) | Floor Price in ₹ 204 | Cap Price in ₹ 215 |
|---|---|---|---|
| Weighted average cost of acquisition of times primary / new issue | NA^ | NA^ | NA^ |
| Weighted average cost of acquisition for *secondary sale / acquisition* | NA^ | NA^ | NA^ |
| Weighted average cost of acquisition of primary issuances / secondary transactions | NA^ | NA^ | NA^ |

***^ There were no primary/ new issue of shares (equity / convertible securities) or secondary sales / acquisition of shares of shares (equity/ convertible securities) transactions in last 18 months from the date of Red Herring Prospectus.***

## BID/OFFER PROGRAMME

**ANCHOR INVESTOR BIDDING DATE: THURSDAY, SEPTEMBER 21, 2023***
**BID/OFFER OPENS ON FRIDAY, SEPTEMBER 22, 2023****
**BID/OFFER CLOSES ON^ TUESDAY, SEPTEMBER 26, 2023****

* Our Company and the Promoter Selling Shareholder may, in consultation with the BRLMs, consider participation by Anchor Investors in accordance with the SEBI ICDR Regulations. The Anchor Investor Shall Bid during the Anchor Investor Bidding Date i.e., one Working Day prior to the Bid/Offer Opening Date.
** Our Company and the Promoter Selling Shareholder may, in consultation with the BRLMs, consider closing the Bid/Offer Period for QIBs one Working Day prior to the Bid/ Offer Closing Date in accordance with the SEBI ICDR Regulations. ^UPI mandate end time and date shall be at 5:00 pm on the Bid/Offer Closing Date.

In case of any revision to the Price Band, the Bid/Offer Period will be extended by at least three additional Working Days after such revision in the Price Band, subject to the Bid/Offer Period not exceeding 10 Working Days. In cases of force majeure, banking strike or similar circumstances, our Company and the Promoter Selling Shareholder may, in consultation with the BRLMs, for reasons to be recorded in writing, extend the Bid / Offer Period for a minimum of three Working Days, subject to the Bid/ Offer Period not exceeding 10 Working Days. Any revision in the Price Band and the revised Bid/Offer Period, if applicable, shall be widely disseminated by notification to the Stock Exchanges, by issuing a public notice, and also by indicating the change on the website of the BRLMs and at the terminals of the Syndicate Member(s) and by intimation to the Designated Intermediaries and the Sponsor Bank, as applicable. The Offer is being made through the Book Building Process, in terms of Rule 19(2)(b) of the Securities Contracts (Regulation) Rules, 1957, as amended ("**SCRR**"), read with Regulation 31 of the SEBI ICDR Regulations. The Offer is being made through the Book Building Process in terms of Regulation 6(1) of the SEBI ICDR Regulations, wherein not more than 50% of the Offer shall be available for allocation on a proportionate basis to Qualified Institutional Buyers ("**QIBs**" and such portion the "**QIB Portion**"). Our Company and the Promoter Selling Shareholder, may in consultation with the BRLMs, allocate up to 60% of the QIB Portion to Anchor Investors on a discretionary basis ("**Anchor Investor Portion**"), of which at one-third shall be reserved for domestic Mutual Funds only, subject to valid Bids being received from domestic Mutual Funds at or above the price at which allotment is made to the Anchor Investors (**Anchor Investor Allocation Price**). In the event of under-subscription, or non-allocation in the Anchor Investor Portion, the balance Equity Shares shall be added to the Net QIB Portion. Further, 5% of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis to Mutual Funds only, and the remainder of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis to all QIB Bidders, including Mutual Funds, subject to valid Bids being received at or above the Offer Price. However, if the aggregate demand from Mutual Funds is less than 5% of the Net QIB Portion, the balance Equity Shares available for allocation in the Mutual Fund Portion will be added to the remaining Net QIB Portion for proportionate allocation to QIBs. Further, not less than 15% of the Offer shall be available for allocation to Non-Institutional Bidders out of which (a) one third of such portion shall be reserved for applicants with application size of more than ₹ 200,000 and upto ₹ 1,000,000; and (b) two third of such portion shall be reserved for applicants with application size of more than ₹ 1,000,000, provided that the unsubscribed portion in either of such sub-categories may be allocated to applicants in the other sub-category of non-institutional investors*and not less than 35% of the Offer shall be available for allocation to Retail Individual Bidders in accordance with the SEBI ICDR Regulations, subject to valid Bids being received from them at or above the Offer Price. All Bidders, (expect Anchor Investors), are mandatorily required to participate in the Offer through the Application Supported by Blocked Amount ("**ASBA**") process by providing details of their respective ASBA Accounts (as defined hereinafter) including UPI ID in case of RIBs in which the Bid Amount will be blocked by the Self Certified Syndicate Banks ("**SCSBs**") or by the Sponsor Banks under the UPI Mechanism, as the case may be, to the extent of respective Bid Amounts. Anchor Investors are not permitted to participate in the Offer through the ASBA process. For further details, please see the chapter titled *"Offer Procedure"* beginning on page 355 of the RHP.

**Bidders/Applicants should ensure that DP ID, PAN and the Client ID and UPI ID (for UPI Bidders bidding through UPI Mechanism) are correctly filled in the Bid cum Application Form. The DP ID, PAN and Client ID provided in the Bid cum Application Form should match with the DP ID, PAN, Client ID available in the Depository database, otherwise, the Bid cum Application Form is liable to be rejected. Bidders/Applicants should ensure that the beneficiary account provided in the Bid cum Application Form is active. Bidders/Applicants should note that on the basis of the PAN, DP ID, Client ID and UPI ID (for UPI Bidders bidding through the UPI mechanism) as provided in the Bid cum Application Form, the Bidder/Applicant may be deemed to have authorized the Depositories to provide to the Registrar to the Offer, any requested Demographic Details of the Bidder/Applicant as available on the records of the depositories. These Demographic Details may be used, among other things, for giving Allotment Advice or unblocking of ASBA Account or for other correspondence(s) related to the Offer. Bidders/Applicants are advised to update any changes to their Demographic Details as available in the records of the Depository Participant to ensure accuracy of records. Any delay resulting from failure to update the Demographic Details would be at the Bidders/Applicants' sole risk.**

**CONTENTS OF THE MEMORANDUM OF ASSOCIATION OF OUR COMPANY AS REGARDS ITS OBJECTS:** For information on the main objects of our Company, investors are requested to see *"History and Certain Corporate Matters"* beginning on page 200 of the RHP. The Memorandum of Association of our Company is a material document for inspection in relation to the Offer. For further details, see *"Material Contracts and Documents for Inspection"* beginning on page 397 of the RHP.

**LIABILITY OF THE MEMBERS OF OUR COMPANY:** Limited by shares.

**AMOUNT OF SHARE CAPITAL OF OUR COMPANY AND CAPITAL STRUCTURE:** As on the date of the RHP, the authorised share capital of our Company is ₹ 55,00,00,000 (Fifty Five Crores) divided into 55,000,000 Equity Shares of ₹10 each divided into [•] Equity Shares of face value of ₹ 10 each. The issued, subscribed and paid-up Equity share capital of our Company is ₹ 390,800,000 (Thirty Nine Crores Eight Lakhs) divided into 39,080,000 Equity Shares of ₹ 10 each. For details of the capital structure of our Company, see *"Capital Structure"* beginning on page 82 of the RHP.

**NAMES OF THE INITIAL SIGNATORIES TO THE MEMORANDUM OF ASSOCIATION OF OUR COMPANY AND THE NUMBER OF EQUITY SHARES SUBSCRIBED BY THEM:** The initial signatories to the Memorandum of Association of our Company are Karri Suryanarayana and Karri Kanakaratnam who subscribed to one equity share each of ₹ 100 each, respectively. For details of the share capital history and capital structure of our Company see *"Capital Structure"* beginning on page 82 of the RHP. For details of the share capital history and capital structure of our Company see *"Capital Structure"* beginning on page 82 of the RHP.

**LISTING:** The Equity Shares, to be offered through the Red Herring Prospectus are proposed to be listed on the Stock Exchanges. Our Company has received 'in-principle' approvals from the BSE and the NSE for the listing of the Equity Shares pursuant to their letters dated October 17, 2022 respectively. For the purposes of this Offer, the Designated Stock Exchange shall be BSE Limited. A copy of the Red Herring Prospectus and the Prospectus shall be filed with the RoC in accordance with Sections 26(4) and 32 of the Companies Act, 2013. For details of the material contracts and documents available for inspection from the date of the Red Herring Prospectus until the Bid/ Offer Closing Date, please see the chapter titled *"Material Contracts and Documents for Inspection"* beginning on page 397 of the RHP.

**DISCLAIMER CLAUSE OF SECURITIES EXCHANGE BOARD OF INDIA ("SEBI"):** SEBI only gives its observations on the offer documents and this does not constitute approval of either the Offer or the specified securities stated in the offer document. The investors are advised to refer to page 338 of the RHP for the full text of the disclaimer clause of SEBI.

**DISCLAIMER CLAUSE OF BSE (the Designated Stock Exchange):** It is to be distinctly understood that the permission given by BSE Limited should not in any way be deemed or construed that the RHP has been cleared or approved by BSE Limited nor does it certify the correctness or completeness of any of the contents of the RHP. The investors are advised to refer to the page 340 of the RHP for the full text of the disclaimer clause of the BSE Limited.

**DISCLAIMER CLAUSE OF NSE :** It is to be distinctly understood that the permission given by NSE should not in any way be deemed or construed that the offer document has been cleared or approved by NSE nor does it certify the correctness or completeness of any of the contents of the Offer Document. The investors are advised to refer to page 340 of the RHP for the full text of the disclaimer clause of NSE.

**GENERAL RISKS:** Investments in equity and equity-related securities involve a degree of risk and investors should not invest any funds in the Offer unless they can afford to take the risk of losing their investment. Investors are advised to read the risk factors carefully before taking an investment decision in the Offer. For taking an investment decision, investors must rely on their own examination of our Company and the Offer, including the risks involved. The Equity Shares in the Offer have not been recommended or approved by the Securities and Exchange Board of India ("**SEBI**"), nor does SEBI guarantee the accuracy or adequacy of the contents of the Red Herring Prospectus. Specific attention of the investors is invited to section titled *"Risk Factors"* beginning on page 30 of the RHP.

**ASBA*** | **Simple, Safe, Smart way of Application!!!**

*Applications Supported by Blocked Amount ("**ASBA**") is a better way of applying to issues by simply blocking the fund in the bank account. For further details, check section on ASBA.
**Mandatory in public issues.**
**No cheque will be accepted.**

UPI UNIFIED PAYMENTS INTERFACE

**UPI-Now available in ASBA for UPI Bidders applying through Registered Brokers, DPs and RTAs.**
**UPI Bidder also have the option to submit the application directly to the ASBA Bank (SCSBs) or to use the facility of linked online trading, demat and bank account. Investors are required to ensure that the bank account used for bidding is linked to their PAN. Bidders must ensure that their PAN is linked with Aadhar and are in compliance with CBDT notification dated February 13, 2020 and press release dated June 25, 2021, read with press release dated September 17, 2021. CBDT circular no.7 of 2022, dated March 30, 2022, read with press release dated March 28, 2023.**

*ASBA has to be availed by all the investors except Anchor Investors. UPI may be availed by the UPI Bidders. For details on the ASBA and UPI process, please refer to the details given in ASBA form and abridged prospectus and also please refer to the section "Offer Procedure" beginning on page 355 of the RHP. The process is also available on the website of Association of Investment Bankers of India ("**AIBI**") and Stock Exchanges and in the General Information Document. ASBA bid-cum-application forms and the Abridged Prospectus can be downloaded from the websites of BSE Limited ("**BSE**") and National Stock Exchange of India Limited ("**NSE**", and together with BSE, the "**Stock Exchanges**") and can be obtained from the list of banks that is displayed on the website of SEBI at www.sebi.gov.in/sebiweb/other/OtherAction.do?doRecognisedFpi=yes&intmId=35 and https://www.sebi.gov.in/sebiweb/other/OtherAction.do?doRecognisedFpi=yes&intmId=43, respectively as updated from time to time. For the list of UPI apps and banks live on IPO, please refer to the link: www.sebi.gov.in. UPI Bidders Bidding using the UPI Mechanism may apply through the SCSBs and mobile applications whose names appear on the website of SEBI, as updated from time to time. Axis Bank Limited and Kotak Mahindra Bank Limited have been appointed as the Sponsor Banks for the Offer, in accordance with the requirements of SEBI circular dated November 1, 2018 as amended. For Offer related queries, please contact the Book Running Lead Managers ("**BRLMs**") on their email IDs as mentioned below. For UPI related queries, investors can contact NPCI at the toll free number: 18001201740 and mail Id: ipo.upi@npci.org.in.*

*Continued on next page...*

# హంసవాహనంపై శేషాద్రివాసుడు

**తిరుమల,సెప్టెంబరు 19ప్రభా త వార్త ప్రతినిధి:** కలియుగవై కుంఠం తిరుమలలో శ్రీవేంకటే శ్వరుని వార్షిక బ్రహ్మోత్స వాల్లో రెండవరోజు మంగళ వారం రాత్రి శేషాద్రివా సుడు హంసవాహనంపై సరస్వతీదేవి అలంకారంలో భక్తులను కటాక్షించారు. సాయంత్రం నిత్య కైంకర్యాలు పూర్తిచేసుకున్న తరువాత విశేష అలంకరణ భూషితుడైన శ్రీ మలయప్ప స్వామిని అర్చకులు వాహనం మండపం వద్దకు వేంచేపు చేశారు. ఇక్కడ హంసవాహ నంపై స్వామివా రిని అధిరోహింపచేశారు. శ్రీమలయప్ప ప్రత్యేక పూజలందుకున్న తరువాత రాత్రి 7 గంటలకు మాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చాడు. ఈ వాహనసేవలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదాభార్గవి,వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒలోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు,సివిఎస్ఒ నరసింహకిశోర్ పాల్గొన్నారు.

# గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు అస్వస్థత,శస్త్రచికిత్స

## గవర్నర్ ఆరోగ్యంపై ఆరా తీసిన సిఎం జగన్, పరామర్శ

## శస్త్రచికిత్స అనంతరం నిలకడగా ఆరోగ్యం



**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆరోగ్యపరిస్థితి కుదటపడుతుంది.ఆయనను విజయవాడ నగర శివారుల్లోని మణిపాల్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసే దిశలో వైద్యాధికారులు ఆలోచన చేస్తున్నారు.మంగళవారం ఆయన ఆరోగ్యపరిస్థితిపై సీఎం జగన్ ఆరా తీసారు.వైద్యాధికారులు ఆయనకు రోబిటిక్ అసిస్టెడ్ అపెండోసిటోమీని నిర్వహించామని సీఎం జగన్‌కు వివరించారు.ఈ శస్త్ర చికిత్స విజయవంతమైందని, క్రమంగా కొలుకుంటున్నారని ,ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు స్పష్టం చేసారు.ఇక సోమవారం ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉదర భాగంలో తీవ్ర నొప్పితో ఇబ్బంది పడ్డారు. వైద్యులు నివాసగృహం రాజ్‌భవన్‌కు స్వయంగా వచ్చి వైద్యపరీక్షలు నిర్వహించారు.ఆయనను ఆస్పత్రిలో చేరాలని సూచించి మణిపాల్ ఆస్పత్రికి తరలించారు.అక్కడ ఆయన అపెండిసైటిస్ బాధపడుతున్నట్లు గుర్తించారు.వెంటనే రోబిటిక్ అసిస్టెడ్ అపెండోసిటోమీని నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలక డగా ఉన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు మణిపాల్ ఆస్పత్రి హెల్త్ బులిటిన్‌లు విడుదల చేస్తోంది. ఆయనను ఈ సాయంత్రంగాని,బుధవారం గాని ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. రాజ్‌భవన్‌లో శస్త్రచికిత్స అనంతర వైద్యసేవలను అందిస్తారు. ఇందుకు ప్రత్యేక వైద్యనిపుణులను ఏర్పాటు చేస్తారు.ఇక కర్నూలు,నంద్యాల తదితర ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని నేటి మధ్యాహ్నం తరువాత తిరిగి వచ్చిన సీఎం జగన్‌నేరుగా మణిపాల్ ఆస్పత్రికి వెళ్ళి,అక్కడ చికిత్స పొందుతున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను పరామర్శిం చారు.ఆయన ఆరోగ్యపరిస్థితిని వైద్యులను అడిగితెలుసుకున్నారు. ఆయనకు మెరుగైన చికిత్సను అందించాలని కోరారు.



# చిన్నశేషునిపై శ్రీనివాసుడు చిద్విలాసం

**తిరుమల,సెప్టెంబర్19 ప్రభాతవార్తప్రతినిధి:** ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడుగా కలియుగంలో వేంకటేశ్వర స్వామిగా ఆవిర్భవించి ఏటా తొమ్మిదిరోజులు సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరిపించుకోవడం పరిపాటిగా వస్తోంది. తిరుమలలో కన్నులపండువగా ఆరంభమైన శ్రీనివాసుడి వార్షిక బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు మంగళవారం ఉదయంమలయప్పస్వామి ద్వారక కృష్ణుడు అలంకారంలో భక్తుల నుంచి కర్పూర హారతు లందుకున్నాడు. కుడిచేతిలో పిల్లనగ్రోవి,తలపై నెమలిపింఛం ధరించి భక్తులకు దర్శనమిచ్చాడు. ఉదయం 8గంటలకు వాహన మండపంవద్ద ఐదుతలల చిన్నశేషవాహనంపై వేంచేపుచేసిన మలయప్ప మాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించాడు.వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన కళా బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. శేషవాహ నాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్ఫలితాలు తొలగి భక్తులకు కుండలినీయోగ సిద్ధించి సుఖశాం తులతో ఆనందజీవులవుతారని విశ్వాసం. ఈవాహనసేవలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణా కర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదాభార్గవి,వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులువేణుగోపాలదీక్షితులు,సివిఎస్ఒ నరసింహకిశోర్ పాల్గొన్నారు.

## మలయప్పఉత్సవర్లకు చందనం,పిస్తా మాలలతో తొలి స్నపనం

**తిరుమల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరునికి మొదలైన వార్షిక బ్రహ్మో త్సవాల్లో రెండవరోజు మంగళవారం మధ్యాహ్నం రంగనాయకుల మండపంలో ఆలయ అర్చకులు తొలి స్నపన తిరుమంజనం జరిపించారు. వేదమంత్రాల నడుమ...పాలు,పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరిజలంతో కలగలిపిన సుగంధద్రవ్యాలతో స్నపనం నిర్వహించారు. ఈ ఏడాది బ్రహ్మో త్సవాల ఆరంభంలోనే తొలుత స్వామివారిని స్పృశించే అవకాశం చందనం, పిస్తా,ఏలకుల మాలలకు దక్కింది. ఏలకులు, వట్టివేరు ,పసుపుకొమ్ములు, రోజ్‌పెటల్స్, తులసిదండలు స్వామిఅమ్మవార్లకు అలంకరించారు. రంగురంగుల ఆర్కిడ్ పూలు, తామరపూలతో వేదికను సుందరంగా తీర్చిదిద్దారు. టిటిడి వేదపారాయణదారులు పారాయణం చేస్తుండగా ఆలయ అర్చకులు స్నపనతిరుమంజనం జరిపించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదాభార్గవి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణు గోపాలదీక్షితులు పాల్గొన్నారు.

# టిడిపి నేతల గృహనిర్బంధాలను పోలీసులు మానుకోవాలి

## ఆలయాలకు వెళ్లే స్వేచ్ఛకూడా లేకుండా చేస్తున్న దుర్మార్గపు ప్రభుత్వం: అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా తెదేపా నేతల గృహనిర్బంధాలను ఖండిస్తున్నామని ఎపి తెదేపా అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నా యుడు పేర్కొన్నారు. సైకోరెడ్డి పాలనలో దేవుడిని చూసేభాగ్యం కూడ లేదా? అని ప్రశ్నించారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఆపలేరని సిఎం జగన్‌రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. చంద్రబాబు ప్రజల మనిషి అని, తన జీవితమంతా ప్రజాసేవకే అంకితమైన గొప్ప వ్యక్తిని జగన్‌రెడ్డి అక్రమ కేసులు బనాయించి జైలులో పెట్టారన్నారు. చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని భగవంతుడిని ప్రార్థించేందుకు ఆలయాలకు వెళ్తున్న తెదేపా నేతలను అడ్డుకోవటం దుర్మార్గం అని అన్నారు. వారుఏం తప్పు చేశారని గృహనిర్బంధాలు చేస్తున్నారంటూ ప్రశ్నిం చారు. దేవుడికి బాధలు చెప్పే స్వేచ్ఛ కూడ ఈ దుర్మార్గుడి పాలనలోలేదనటానికి ఇంతకంటే నిదర్శనం ఏంకావాలన్నారు.. చంద్రబాబు అరెస్టు సమయం నుంచి తెదేపా నేతలను గృహనిర్బంధం చేస్తూనే ఉన్నారని, మీ అరాచకాలు బయట పడతాయని భయమా అని అన్నారు. మా వాళ్లుచేసి తప్పేంటని, ఎక్కడైనా విధ్వంసాలకు , చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారా? అని ప్రశ్నించారు.. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి శునకా నందం పొందుతున్న వైకాపా నేతల మాటలను పోలీసులు వినొద్దని అన్నారు. చంద్రబాబు కోసం అన్నివర్గాల ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డుపైకి వస్తుంటే అడ్డుకోవటం దేనికి సంకేతం అనిఅన్నారు. ఎన్నికలు దగ్గపడుతున్నా రాజారెడ్డి రాజ్యాంగాన్నే అమలుచేస్తామంటే చూస్తూ ఊరుకోమని అన్నారు. టిడిపి నేతల ను గృహనిర్బంధాలు చేయటం ఇకనైనా మానుకోవాలన్నారు.



# ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు

## తిరుమలేశుని సేవలో ముఖ్యమంత్రి జగన్



శ్రీవారి ఆలయంలో ధ్వజస్తంభానికి నమస్కరిస్తున్న సిఎం జగన్

**తిరుమల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్తప్రతినిధి:** నాలుగేళ్ళలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి జరిగిందని, ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలుచేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా వుండాలని దేవుడ్ని వేడుకున్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి మొదలైన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో రెండవరోజు మంగళవారం ఉదయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆలయ మహా ద్వారం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ ఆయనకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి,ఆలయ అర్చకులు వేదమంత్రాలు, మంగళవాయిద్యాలతో ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న ముఖ్యమంత్రి తొలుత ధ్వజ స్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందు కున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి శేష వస్త్రం బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు నారాయణస్వామి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, ఎమ్మెల్యేలు కిలివేటి సంజీవయ్య, బియ్యపు మధుసూదనరెడ్డి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్ పాల్గొన్నారు.

**భక్తితో స్వామికి పట్టువస్త్రాలు:** తొమ్మిదిరోజుల పాటు జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభంరోజు సోమవారం రాత్రి ముఖ్యమంత్రి హోదాలో ఐదవసారి వెంకన్నకు పట్టు వస్త్రాలు భక్తితో సమర్పించారు. అంతకుముందు ఆయన బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దకుచేరుకుని తలపై పట్టువస్త్రాలు పెట్టుకుని ఆలయంలోనికి తీసుకెళ్ళారు.22వతేదీ జరిగే గరుడసేవరోజు మలయప్పస్వామికి ఈ పట్టువస్త్రాలు ధరింపజేస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామివారికి వరుసగా ఐదవసారి పట్టువస్త్రాలు సమర్పించడం అదృష్టంగా సిఎం విశ్వాసం వ్యక్తం చేశారు. పట్టు వస్త్రాలు సమర్పణలో సిఎంతో బాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు ,పోలీసుడిఐజి రాజశేఖరబాబు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.సాంప్రదాయదుస్తులు ధరించి ఆద్యంతం ముఖ్యమంత్రి స్వామివారి ఆలయంలో భక్తిభావంతో గడిపారు.

# సీమ రైల్వే ఆసుపత్రుల అభివృద్ధికి రూ.5.84 కోట్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ జిల్లాలతోపాటు కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల పరిధిలో రైల్వే సిబ్బందికి, వారి కుటుంబాలకు వైద్య సేవలు అందిస్తున్న, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ఆసుపత్రితోపాటు డివిజన్ పరిధిలోని ధర్మవరం రైల్వే ఆసుపత్రులలో మెరుగైన వైద్యసేవలు, పనుల నిమిత్తం రైల్వే శాఖ తాజాగా రూ.5 కోట్ల 84 లక్షల, 13 వేలను మంజూరు చేసింది. గుంతకల్లు డివిజన్‌లో రైల్వే ఆసుపత్రిలో ఒపిడి బ్లాక్ ప్రక్కన ప్రత్యేక డిస్పెన్సరిని నిర్మించేందుకు రూ.84 లక్షల 73 వేలపు మంజూరు చేసింది.


**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ ఆఫీస్ : # 3-6-666 బర్కాలె ఛాంబర్స్, స్ట్రీట్ నం. 10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029. తెలంగాణ రాష్ట్రం.
Web:www.nationalfertilizers.com ఫోన్: 040-29701389.

**ఆంధ్రప్రదేశ్‌లో టోకు/చిల్లర విక్రయ వ్యాపారుల నియామకం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ ప్రదేశాలలో తమ ఉత్పత్తులైన యూరియా, DAP, MOP, కాంప్లెక్స్ ఎరువులు, కంపోస్ట్, విత్తనాలు, మరియు కీటక నాశకాలు/క్రిమి సంహారక మందులు వగైరాల విక్రయం నిమిత్తం టోకు/చిల్లర విక్రయ వ్యాపారుల నియామకానికి NFL దరఖాస్తు ఫారం ఆహ్వానిస్తోంది. డీలర్ల ఖాళీల వివరాలు, ఏరియా కార్యాలయం మరియు సంప్రదించవలసిన సంబంధిత వ్యక్తుల వివరాలు NFL వెబ్‌సైట్‌లో పేర్కొనబడినవి.
హైదరాబాద్ జోనల్ కార్యాలయం వద్ద పూర్తిగా నింపిన డీలర్ దరఖాస్తు ఫారాలను అంగీకరించడానికి చివరి తేది: 18.10.2023 సా.5.00గం. వరకు.
సవరణ (ఏదైనా) NFL వెబ్‌సైట్ పైన మాత్రమే జారీ చేయబడును. NFL కు ఏ దరఖాస్తునయినా అంగీకారం/తిరస్కారం లేదా అన్ని దరఖాస్తు ఫారాలకు సంబంధించి అన్ని హక్కులు రిజర్వ్ అయివున్నవి. జోనల్ మేనేజర్


# హౌస్ అరెస్టులు రాజ్యాంగ వ్యతిరేక చర్య

## మతవిశ్వాసాలను అవమానిస్తున్నారు: యనమల



**అమరావతి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నేతల హౌస్ అరెస్టులు రాజ్యాంగ వ్యతిరేక చర్య అని, మత విశ్వాసాలను అవమానించే చర్యఅని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసన మండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. సోమవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు. తమ పార్టీ అధినేత చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో ప్రార్థించేందుకు వెళ్తున్న తెదేపా నేతలను అడ్డుకోవటం జగన్‌రెడ్డినడ దుర్మార్గపుపాలనకు నిదర్శనమని అన్నారు. సైకోరెడ్డినడ పాలనలో దేవుడిని దర్శించుకునే స్వేచ్ఛ కూడ ప్రజలకు లేదా? అని మండిపడ్డారు.. ప్రజల మనిషి చంద్రబాబుపై జగన్‌రెడ్డి కక్షకట్టారని, అక్రమ కేసులు బనాయించి జైలుపాలుచేశారన్నారు. శాంతియుతంగా కార్యక్ర మాలు నిర్వహించే హక్కు కూడ ప్రజలకు లేదంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎక్కడున్నట్టు అని ప్రశ్నించారు.. విజయవాడ, గుంటూరు,ఉభయగోదావరి, శ్రీకాకుళం, చితూనతరు, అనంతపురం జిల్లాల్లో తెదేపా నేతలను పోలీసులు గృహనిర్బంధం చేయటం దుర్మార్గమని, ఇది పౌరుల ప్రాథమిక హక్కులను భంగం కల్గించటమే అవుతుందన్నారు.. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించటం దేనికి సంకేతం అని ప్రశ్నించారు..అధికార పార్టీకి ఒక రూలు ప్రతిపక్షాలకు మరో రూలా? అని ప్రశ్నించారు. రాష్ట్రమంతా పోలీసు చట్టం ఉంటే సిఎం తిరుపతిలో సభఎలా పెట్టారో పోలీసులు సమాధానం చెప్పాలని అన్నారు.టిడిపినేతలు ఎక్కడైనావిధ్వంసాలకు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారాఅని ప్రశ్నించారు. పోలీసులు కూడ చట్టాలను అతిక్రమించి వ్యవహరిస్తున్నారన్నారు. హద్దులు దాటి అణచివేతకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు.

# ఆచారాలు, సంప్రదాయాలను అపహాస్యం చేస్తున్న సిఎం

## మహాద్వార దర్శన నిబంధనలకు తిలోదకాలు

## టిటిడి జెఇఒ భక్తులకు వివరణ ఇవ్వాల్సిందే

## మీడియా సమావేశంలో టిడిపి నేతలు అశోక్‌బాబు, బుచ్చిరామ్ ప్రసాద్ నిలదీత



**అమరావతి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం స్థానంలో ఉండి చేయకూడని పనులు చేయటం, అనాదిగా వస్తున్న ఆచారాలు, సాంప్రదాయాలను అపహాస్యం చేయటం జగన్‌రెడ్డికే చెల్లిందని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు ధ్వజమెత్తారు.. తిరుమల బ్రహ్మోత్సవాలు ఎపుడు జరిగినా ఆయన సంప్రదాయాలకు అనుగుణంగా నడుచుకోలేదని, సతీసమేతంగా స్వామివారికి ఏనాడూ పట్టు వస్త్రాలు సమర్పించలేదని,క్రైస్తవ మతాన్ని అనుసరించే కుటుంబంలో ఒకరైన జగన్‌రెడ్డికేవలం ఓట్ల కోసమే గతంలో తాను హిందువునని నమ్మించే యత్నంచేశారని అన్నారు. సోమవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల ఆలయంలో సిఎం తనతోపాటు మహాద్వార దర్శనానికి ఎవరినీ తీసుకెళ్ళాలనే నిబం ధనను కూడ సిఎం విస్మరించారన్నారు. సిఎంతోపాటు అధికార పార్టీ ఎమ్మెల్యే కొడాలి నాని మహాద్వారం నుంచి స్వామివారి దర్శనానికి వెళ్లటం, దాన్ని టిటిడి అధికారులు నిరోధించకపోవటం ముమ్మాటికీ శాస్త్ర నిబంధనలకు విరుద్ధమే అవుతుందన్నారు. మహాద్వారం నుంచి స్వామివారం దర్శనానికి వెళ్లిన కొడాలి నానిని చూశాక, మంత్రులు అధికార పార్టీ ఎమ్మెల్యేలు కిందిస్థాయి నేతలు భవిష్యత్‌లో అదే పద్ధతి అనుసరించరని టిటిడి చెప్పగలదా అని ప్రశ్నించారు.. సిఎం బాటలోనే కొడాలి నాని టిటిడి సాంప్రదా యాలను తుంగలో తొకనకటాన్ని ఎవరూ హర్షించరని అని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అయినంత మాత్రాన సెక్యూరిటీ అధికారి కొడాలి నానిని మహాద్వార దర్శనానికి ఎలా అమనుతిస్తారో టిటిడిఅధికారులు సమాధానం చెప్పాలన్నారు. జరిగిన ఘటనలపై టిటిడి, ప్రభుత్వం, దేవాదాయ శాఖ మంత్రి స్పందించాల్సిందే అని అన్నారు.

**అక్షితలను చేతులతో దులిపేసి నేలపాలు చేసిన సిఎంను ఏమనాలి?: బుచ్చిరామ్‌ప్రసాద్:** సిఎం అయ్యాక దాదాపు 13 సార్లు వెంకటేశ్వరుని దర్శనానికి వెళ్లిన జగన్‌రెడ్డి ఏనాడూ సతీసమేంగా వెళ్లలేదన్నారు. దానివెనుకనున్న కారణం ఏంటోఆయనే చెప్పాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చిరామ్ ప్రసాద్ అన్నారు. జగన్‌రెడ్డికి హిందూమతంపై, టిటిడిపై ఏమాత్రం నమ్మకం, విశ్వాసం లేవని అనటానికి ఆయన చర్యలే నిదర్శనమని అన్నారు. తాజాగా జగన్ స్వామి దర్శనానికి వెళ్లిన సమయంలోస్వామి సన్నిధానంలో ఏ హిందువూ ప్రవర్తించనంత విధంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. స్వామి దర్శన సమయంలోఅర్చకులుభక్తులను ఆశీర్వదిస్తూ తలపై వేసేఅక్షితలు పరమ పవిత్రమని, అక్షింతలు అంటే క్షతము లేనవని అర్ధమన్నారు. ఎంతో పవిత్రంగా భావించే అక్షింతలను తన తలపై నుంచి జగన్‌రెడ్డి స్వామివారి సన్నిధానంలోనే చేతులతోదులుపుకోవటం వాటిని నేలపాలు చేయటాన్ని ఏమనాలి అని అన్నారు. జగన్ చేసింది తప్పుకాదు మహాపరాధం,క్షమించ రాని అతిపెద్ద తప్పిందం అని అన్నారు. హిందూమతంపై , ఆచా రాలు, సంప్రదాయాలపై తనలో నమ్మకం లేనపుడు జగన్‌రెడ్డి ఎందుకు తిరుమల వెళ్తున్నారని ప్రశ్నించారు. తిరుమల క్షేత్ర పవి త్రత, టిటిడి పనితీరుపై తాము ఎన్నిసార్లు ప్రభుత్వంతో మొరపెట్టుకున్నా జగన్‌రెడ్డిలో చలనం ఉండటం లేదని అన్నారు.


CSB Bank
Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 26th September 2023 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 17-09-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | VISAKHAPATNAM | BEESETTY GOPI KRISHNA | 3018384 | 9 | 382071.81 | 112.5 |
| 2 | VISAKHAPATNAM | CHIRLA VENKATA REDDY | 3629523 | 1 | 150991.95 | 34.6 |
| 3 | VISAKHAPATNAM | GADILI PRASAD | 7635724 | 3 | 1074351.33 | 237.5 |
| 4 | VISAKHAPATNAM | GOLAGANI PAVANI | 7645946 | 3 | 643347.77 | 142 |
| 5 | VISAKHAPATNAM | KADAMATI KRISHNARAO | 7639631 | 1 | 199546.75 | 45 |
| 6 | VISAKHAPATNAM | SETTI SANDHYA RANI | 7617487 | 3 | 153359.37 | 34.55 |
| 7 | VISAKHAPATNAM | SK MUNVAR | 7638960 | 1 | 510209.39 | 115 |
| 8 | NARSIPATNAM | BAGGU NIHARIKA | 7374144 | 1 | 220149.27 | 49.7 |
| 9 | NARSIPATNAM | OGIRALA SRINU | 4569616 | 1 | 55149.72 | 12.5 |
| 10 | ANAKAPALLE | ADARI ANAD GANESH NAGA RAMA SWAMI | 7418495 | 1 | 33074.23 | 7.2 |
| 11 | ANAKAPALLE | CHITRADA VENKATA LAKSHMI | 7645888 | 1 | 43699.21 | 9.6 |
| 12 | ANAKAPALLE | DADI BHASKAR | 7648815 | 1 | 23284.64 | 5.2 |
| 13 | GAJUWAKA | BALAGA GANESH | 7644744 | 2 | 342443.58 | 77.5 |
| 14 | GAJUWAKA | DEVARA SRINIVASARAO SRINU | 7496657 | 1 | 22327.69 | 5.1 |
| 15 | GAJUWAKA | JAGARAPU SRINU | 7646192 | 1 | 238080.43 | 53.7 |
| 16 | GAJUWAKA | RAYI LAKSHMI | 7586924 | 1 | 190134.77 | 41.9 |
| 17 | CHODAVARAM | YEDUVAKA HARI KRISHNA | 4516608 | 3 | 263942.57 | 62.35 |
| 18 | SABBAVARAM | RAVADA VIDHYA SAGAR | 4495595 | 1 | 135668.35 | 30.4 |
| 19 | SABBAVARAM | VALLI SRINIVASARAO | 4474095 | 1 | 41164.4 | 9.1 |
| 20 | DUPPITURU | SURISETTY SAI SUNANDA | 7576444 | 1 | 484522.89 | 108.95 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction po rtal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

VISHAKHAPATNAM | 20 September2023


...continued from previous page.



**CORRIGENDUM – NOTICE TO INVESTORS**

This Corrigendum ("**Corrigendum**") is with reference to the RHP read with the advertisements of the Price Band dated September 14, 2023 (the "Advertisements") in relation to the Offer. In this regard, the following statement disclosed in the section "Offer Structure" in relation to Maximum Bid by Non Institutional Bidders on page 353 of the RHP, shall stand amended as follows:

Such number of Equity Shares in multiples of [●] Equity Shares not exceeding the size of the Offer, excluding QIBs, subject to applicable limits .

The above notice shall be read in conjunction with the RHP, Advertisements including any statutory advertisements, the Bid cum Application Forms and the Abridged Prospectus and the above disclosure in relation to the Bids by Non Institutional Bidders will be included in the Prospectus to be filed by our Company with the RoC, SEBI and the Stock Exchanges, including in the section entitled "Offer Structure" on page 353 of the RHP. All capitalised terms used and not defined herein shall unless the context otherwise requires, have the same meanings as ascribed in the RHP.

**BOOK RUNNING LEAD MANAGERS TO THE OFFER**

BajajCapital

**Bajaj Capital Limited**
Mezzanine Floor, Bajaj House, 97, Nehru Place, New Delhi -110019, India
**Tel:** +91 11 4169 3000
**E-mail:** info@bajajcapital.com;
**Website:** www.bajajcapital.com
**Investor grievance e-mail:** info@bajajcapital.com
**Contact person**: P. Balraj
**SEBI Registration No:** INM000010544

ElaraCapital

**Elara Capital (India) Private Limited**
One International Centre, Tower 3, 21st Floor, Senapati Bapat Marg, Elphinstone Road (West) Mumbai 400 013
**Tel:** +91 (22) 6164 8599; **Email:** vaibhav.ipo@elaracapital.com
**Investor Grievance Email:** mb.investorgrievances@elaracapital.com
**Website:** www.elaracapital.com
**Contact Person:** Astha Daga
**SEBI Registration No.:** INM000011104

**REGISTRAR TO THE OFFER**

Bigshare Services Pvt. Ltd.

**Bigshare Services Private Limited**
Office No S6-2, 6th Floor, Pinnacle Business Park, Next to Ahura Centre, Mahakali Caves Road, Andheri (East) Mumbai – 400093, India
**Tel:** +91 22 6263 8200; **Facsimile:** +91 22 6263 8280
**Email:** ipo@bigshareonline.com; **Website:** www.bigshareonline.com
**Investor grievance email:** investor@bigshareonline.com
**Contact Person:** Jibu John
**SEBI Registration Number:** INR000001385

**COMPANY SECRETARY AND COMPLIANCE OFFICER**

**Bandari Shiva Krishna**
D.No.47-10-19, 2nd Lane, Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh– 530 016, India;
**Tel**: + (91) 089 1663 7777
**E-mail:** cs@vaibhavjewellers.com
**Investor Grievance E-mail:** investor@vaibhavjewellers.com
**Website:** www.vaibhavjewellers.com

Investors may contact the Company Secretary and Compliance Officer or the Registrar to the Offer in case of any pre-Offer or post-Offer related grievances including non-receipt of letters of Allotment, non-credit of Allotted Equity Shares in the respective beneficiary account, non-receipt of refund orders or non-receipt of funds by electronic mode, etc. For all Offer related queries and for redressal of complaints, investors may also write to the BRLMs.

**AVAILABILITY OF RHP:** Investors are advised to refer to the RHP and the "*Risk Factors*" beginning on page 30 of the RHP before applying in the Offer. A copy of the RHP will be made available on the website of the SEBI at www.sebi.gov.in, on the websites of the BRLMs, Bajaj Capital Limited at www.bajajcapital.com and Elara Capital (India) Private Limited at www.elaracapital.com and on the websites of the Stock Exchanges, for BSE at www.bseindia.com, for NSE at www.nseindia.com and on the website of the Company at www.vaibhavjewellers.com.

**AVAILABILITY OF BID CUM APPLICATION FORM:** Bid cum Application Form can be obtained from the Registered Office of Company, **MANOJ VAIBHAV GEMS 'N' JEWELLERS LIMITED:** Telephone: + (91) 89 1663 7777; **BRLMs: Bajaj Capital Limited:** Telephone: +91 11 4169 3000 and **Elara Capital (India) Private Limited:** Telephone: +91 (22) 6164 8599; **SYNDICATE MEMBER: Just Trade Securities Limited:** Telephone: + 11 41693000 and **Elara Securities (India) Private Limited:** Telephone: +91 22 6164 8574 and at selected locations of Sub-Syndicate Members (as given below), Registered Brokers, SCSBs, Designated RTA Locations and Designated CDP Locations participating in the Offer. ASBA Forms will also be available on the websites of the Stock Exchanges at www.bseindia.com and www.nseindia.com and the Designated Branches of SCSBs, the list of which is available on the websites of the Stock Exchanges and SEBI.

**SUB-SYNDICATE MEMBERS:** Axis Capital Ltd., Anand Rathi Share & Stock Brokers Ltd., Centrum Broking Ltd.,HDFC Securities Ltd., ICICI Securities Ltd., IIFL Securities Ltd., JM Financial Services Ltd., Kotak Securities Ltd., KJMC Capital Market Services Ltd., LKP Securities Ltd., Motilal Oswal Financial Services Ltd., Nuvama Wealth and Investment Ltd., Prabhudas Lilladher Pvt Ltd., Pravin Ratilal Share And Stock-Brokers Ltd., RR Equity Brokers Pvt. Ltd., Sharekhan Ltd., SMC Global Securities Ltd., YES Securities (India) Ltd.

**ESCROW COLLECTION BANK AND REFUND BANK :** Kotak Mahindra Bank Limited

**SPONSOR BANK:** Axis Bank Limited and Kotak Mahindra Bank Limited

**UPI:** UPI Bidders can Bid through UPI Mechanism.

**All capitalised terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in the RHP.**

For **MANOJ VAIBHAV GEMS 'N' JEWELLERS LIMITED**
On behalf of the Board of Directors
Sd/-
Bandari Shiva Krishna
Company Secretary & Compliance Officer

**Place:** Visakhapatnam, Andhra Pradesh
**Date:** September 18, 2023

**MANOJ VAIBHAV GEMS 'N' JEWELLERS LIMITED** is proposing, subject to receipt of requisite approvals, market conditions and other considerations, to make an initial public offer of its Equity Shares and has filed a red herring prospectus (the "**RHP**") with RoC. The RHP shall be made available on the website of the SEBI at www.sebi.gov.in as well as on the website of the BRLMs i.e., www.bajajcapital.com and www.elaracapital.com and the website of the National Stock Exchange of India Limited at www.nseindia.com and the website of the BSE Limited at www.bseindia.com and on the Company website at www.vaibhavjewellers.com. Any potential investor should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risks, see *"Risk Factors"* beginning on page 30 of the RHP. Potential investors should not rely on the RHP for any investment decision.

This announcement has been prepared for publication in India and may not be released in the United States. This announcement does not constitute an offer of securities for sale in any jurisdiction, including the United States, and any securities described in this announcement may not be offered or sold in the United States absent registration under the U.S. Securities Act of 1933 or an exemption from registration. Any public offering of securities to be made in the United States will be made by means of a prospectus that may be obtained from the Company and that will contain detailed information about the Company and management, as well as financial statements. However, the securities described in this announcement are not being offered or sold in the United States.

CONCEPT

వార్త

ఒక్క శత్రువు కూడా లేనివాడికి, ఒక్క మిత్రుడు కూడా ఉండడు.
-డేవిడ్ హ్యూమ్

-ఆల్‌ఫ్రెడ్ టెనిసన్

# చరిత్రలోకి 75 యేళ్ల పార్లమెంటు

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 75ఏళ్ల ప్రస్థానంలో నడిచిన పాతపార్లమెంటు భవనం ఇపుడు తెరమరుగవుతోంది. ఎన్నో కీలక ఘట్టాలు, కీలకమైన చర్చలు, అత్యంత ముఖ్యమైన చట్టాలను సాధించుకున్న ఈ పార్లమెంటు భవనం ఇపుడు రాజ్యాంగ సదన్‌గా మారుతోంది. సభ్యుల భావో ద్వేగాలకు, ఎన్నో చరిత్రాత్మక ఘట్టాలకు ఈభవనం వేది కగా నిలిచింది. 75 ఏళ్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో ఆనాడుఅద్భుత ఇంజనీరింగ్ నైపుణ్యంతో రూపొందిన ఈ భవనం స్థానంలోనే ఇపుడు కొత్త పార్లమెంటు భవనం వచ్చింది. పవిత్ర గణేశచతుర్థి సందర్భంగా ప్రారంభం అయిన ఈ కొత్తభవనంలో మొట్టమొదటి బిల్లుగా మహిళా బిల్లు చర్చకు వచ్చింది. అమృత్‌కాల్ సమయంలో పార్లమెంటరీ వ్యవస్థ ప్రస్థానం సమీక్షించు కోడానికే ఈ ప్రత్యేక సమావేశాలు కూడా ఏర్పాట య్యాయి. ప్రపంచంలో అత్యంత యువశక్తి ఉన్న ఆసి యాదేశాల్లో భారత్ ముందువరుసలో ఉంది. 2011 జనాభా లెక్కలప్రకారం 66శాతం జనాభా 35 ఏళ్లలోపు వారే కావడం విశేషం. లోక్‌సభలో ఈ యువతరం శాతం చూస్తే పూర్తిగా నిరాశేకలుగుతుంది. మొత్తం 545 మంది సభ్యులున్న ప్రస్తుత లోక్‌సభలో 35 ఏళ్లలోపు ఉన్నవారి సంఖ్య కేవలం 21మంది మాత్రమే. అక్షరా స్యత అంతంతమాత్రంగానే ఉన్న పేదరికం విలయ తాండవం చేస్తున్న సమయంలో ఏర్పడిన 1952 తొలి లోక్‌సభలో యువసభ్యుల సంఖ్య 82. ఆ రికార్డు ఇప్పటికీ అదే కొనసాగుతోంది. అంటే రానురాను చట్ట సభల్లో యువతకు ప్రాధాన్యం తగ్గుతున్నదన్నది అవ గతం అవుతోంది. ప్రపంచదేశాల్లోనే భారత్ యువజ నాభా ఉన్న దేశంగా ఆవిర్భవించినా చట్టసభల్లో యువత ప్రాతినిధ్యం గణనీయంగా పడిపోయింది. తొలి లోక్‌సభ లో ఎంపిల సగటు వయస్సు 46.5 అయితే ప్రస్తుత లోక్‌సభలో సగటు వయసు 55 ఏళ్లు అంటే వయసు రీత్యాకూడా భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. అప్పటితో పోలిస్తే పనిదినాలు కూడా తగ్గిపోయాయి. మొట్టమొదటి లోక్‌సభలో పనిదినాలు కనీసం 100 రోజులకు తగ్గ కుండా ఉన్నాయి. 1952 నుంచి 1965 వరకూ కూడా ప్రభుత్వ ఆర్డినెన్సులు రెండంకెల సంఖ్యను దాటిపో లేదు. అయితే రెండుదశాబ్దాలుగా మాత్రం ఈ ఆర్డినెన్సు లు సంఖ్య రెట్టింపు అవుతోంది. 1980 నుంచి చూస్తే మరింతగా పెరిగాయి సంకీర్ణ ప్రభుత్వాల శకంగా మారిన 1990లలో ఈసంఖ్య మరింత పెరిగింది. 2002నుంచి 2012మధ్య కొంతమేర తగ్గినప్పటికీ ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత సభా నిర్వహణలో అంతరాయం కారణం గా ఆర్డినెన్సులు పెరిగిపోయాయి. తొలినాళ్లలో ఉభయ సభల్లో ప్రశ్నోత్తరాలకు అత్యంతప్రాధాన్యం ఉండేది. దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలు అంశాలపై సభ్యు లు ప్రభుత్వాలను నిలదీసి ప్రశ్నించేవారు. కొన్ని అంశా ల్లో ప్రభుత్వాన్ని అప్రమత్తంచేసేవారు. అటువంటిది రానురాను ప్రశ్నోత్తరాలు, జీరో అవర్లు కూడా తగ్గిపోతు న్నాయి. ప్రశ్నోత్తరాలపై లోక్‌సభలో వెచ్చిస్తున్న పూర్తి సమయం కూడా తగ్గుతోంది. తొలిలోక్‌సభలో 15శాతం సమయం కేటాయించింది. అంటే 551 గంటల 51నిమి షాలు కేటాయించిందన్నమాట. అదే 14వ లోక్‌సభ నాటికి ఆ సమయం కాస్తా 11.4శాతానికి పడిపోయింది. పార్లమెంటరీ చరిత్రలో డిప్యూటి స్పీకర్ లేని చరిత్ర కూడా నమోదయింది. లోక్‌సభలో స్పీకర్‌ను ఎన్నుకున్న తర్వాత డిప్యూటీ స్పీకర్‌ను కూడా ఎంపికచేసి నియమిం చడం రివాజు. అయితే ప్రస్తుత 17వ లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీగానే ఉంది. ఎవ్వరినీ ఉప సభాపతిగా ఎన్నుకోకపోవడం పార్లమెంటరీ ప్రజాస్వా మ్యవ్యవస్థకు మచ్చతెచ్చేదిగా ఉంది. కొంతలో కొంత సంతోషించాల్సిన సమయం ఏమంటే మహిళలప్రాతి నిధ్యం పెరుగుతున్నది. తొలిసభలో 22 మంది అంటే 4.41శాతం మంది మహిళా ఎంపిలుంటే ప్రస్తుత సభలో వారి సంఖ్య 78కి పెరిగింది. అంటే 14.36శాతంగా ఉంది. ఈ రిజర్వేషన్ బిల్లు అమలుకు వస్తే ఉభయ సభల్లో 33శాతం మహిళా రిజర్వేషన్లు అమలు అవు తాయి. లోక్‌సభ ఎన్నికల చరిత్రలో ఇంత పెద్దసంఖ్యలో మహిళలు ఏ సభలోనూ లేరు. మహిళలకు ఇవ్వాలని రాజకీయపార్టీలు డిమాండ్ చేస్తున్న 33శాతం రిజర్వే షన్లు అమలుకు వస్తే మరింతగా పెరిగే అవకాశం ఉంది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాతనే కొత్త రిజర్వేషన్ బిల్లు అమలుకు వస్తుందనిముందే తెలిసింది. అంటే 2029 నుంచి మహిళా ప్రాతినిధ్యం చట్టసభల్లో పెరుగు తున్నదన్నమాట. మహిళల శాతంపెరుగుతున్నా ఎన్నిక ల్లో పోటీ చేసే మహిళాప్రతినిధుల సగటు కూడా పెరు గుతోంది. తొలి లోక్‌సభలో 45 మంది ఎన్నికల బరిలో నిలిస్తే 2019లోజరిగిన ఎన్నికల్లో ఏకంగా 726 మంది పోటీపడ్డారు. పాతపార్లమెంటుభవనంలో ఎన్డీయే ప్రభు త్వం అమలుకు వచ్చిన తర్వాత అత్యంత కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి అధికరణం రద్దు, రెండుకేంద్రపాలిత ప్రాంతా లుగా విభజించడం, ట్రిపుల్ తలాక్ రద్దు బిల్లు, ఉమ్మడి పౌరస్మృతి సవరణ బిల్లు, ఇటీవలి కాలంలో జరిగిన ఢిల్లీ ప్రభుత్వ అధికారుల నియామకాలు, బదలీల బిల్లు అం దుకు సంబంధించిన ఆర్డినెన్స్ వంటివి కీలకంగా నిలిచా యనడంలో ఎలాంటి సందేహంలేదు. అదేవిధంగా అయోధ్య రామాలయవివాదం, బాబ్రీమసీదు విధ్వంసం వంటి అంశాలు కూడా ఎడతెరిపిలేని చర్చకు వచ్చాయనే చెప్పాలి. ఎన్నో కీలక బిల్లులు, మరెన్నో అత్యంతప్రాధా న్యమైన ఆర్డినెన్సులు అమలుకు వచ్చిన ఉభయసభల్లో సభ్యుల హాజరు మాత్రం పలచగానే ఉందని చెప్పక తప్పదు. 75 ఏళ్లపార్లమెంటరీ వ్యవస్థకు తీపిగుర్తుగా నిలిచిన ప్రస్తుత పార్లమెంటుభవనం కాలగర్భంలో కలిసి పోకుండా ఉండేందుకుగాను రాజ్యాంగసదన్‌గా స్మరిం చుకునేందుకు పెద్దలు చేసిన నిర్ణయం బహుదా ప్రశంస నీయం అని చెప్పాల్సిందే.

ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులో నుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.



స్వామి వివేకానంద

ప్రపంచం మొత్తం మన నుండి తొలగినప్పుడు, మన ప్రపంచంలోకి అడుగు పెట్టినవాడే నిజమైన మిత్రుడు.



నేతాజీ

# ప్రజావాక్కు



## పోస్టులను క్రమబద్ధీకరించాలి

తెలంగాణ ప్రభుత్వంకాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసేం దుకు 26ఫిబ్రవరి 2016న జిఓ నెంబర్ 16ను తీసుకొచ్చింది. దీనికి అనుగుణంగా అసెంబ్లీలో 1,1600మంది రెగ్యులరైజేష న్‌కు అసెంబ్లీ ఆమోదించింది. కానీ 30ఏప్రిల్ 2023న తెలం గాణ రాష్ట్రసచివాలయ ప్రారంభోత్సవం సందర్భంగా 5,500 మందిని మాత్రమే రెగ్యులరైజ్ చేస్తూ జిఓ నెంబర్ 38ని విడుదల చేస్తూ ఇంటర్మీడియేట్‌లో పనిచేస్తున్న 3,550 మం దికిగాను 3,093 మందిని మాత్రమే క్రమబద్ధీకరించడానికి అనుమతినిచ్చింది. గత 23ఏళ్లగా ప్రభుత్వ కళాశాలలో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ, వా రికి ఉపాధి కల్పించే కోర్సులు బోధించేప్రభుత్వ కళాశాలలను కాపాడుతున్న తమకు, పోస్టులులేవనే కారణంతో రెగ్యులరై జేషన్ మొదటి లిస్టులో కలపకుండా వదిలేయడం జరిగిందని వారు ఆవేదన చెందుతున్నారు. ఉద్యోగాలు రెగ్యులర్ కాకపోవ డం వలన సమాజంలో తోటి అధ్యాపకుల నుంచి ఎన్నోరకాల అవమానాలు ఎదుర్కొంటున్నారు.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

## ప్రభుత్వ బడుల్లో అల్పాహారం

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుభవార్త తెలిపింది. దసరా కానుకగా అక్టోబరు 24 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు చదువుతున విద్యార్థులకు ముఖ్యమంత్రిఅల్పాహార పథ కం అందించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం హర్షణీయం. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పోషకాహారం అందించడంతోపాటు వారికి చదువుపట్ల ఏకాగ్రతను పెంచే దిశగా ఈపథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయి. ఈ పథకం ప్రారంభమైతే విద్యార్థులు ఉదయాన్నే పాఠశాలకు వచ్చిఅల్పాహారంచేసి, చక్కగా చదువుకొని పాఠశాలలోనే మధ్యా హ్నభోజనంచేసి సాయంత్రం ఇంటికి వెళ్లవచ్చు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## నిధులు విడుదల చేయాలి

జిల్లా పరిషత్‌లకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలి. గతంలో ఒక వెలుగు వెలిగిన జిల్లా పరిషత్‌లు ప్రస్తుతం నిధుల లేమి తో కొట్టుమిట్టాడుతున్నాయి. కొత్తగాఏర్పడిన జిల్లా పరిషత్‌లకు నిధుల కొరత, ఫర్నీచర్ కొరతతో ఇబ్బందిపడుతున్నాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నూతన జిల్లా పరిషత్‌లకు అధిక నిధులతోపాటు సిబ్బందిని కూడా కేటాయించాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## సాగర్ ఆయకట్టు కింద క్రాప్ హాలిడే

ఈ వర్షాకాలంలో కృష్ణానది ఎగువ నుండి వరద నీరు రాకపో వడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు లేకపోవడం డెడ్ స్టోరేజ్‌కి చేరుకోవడంతో రైతుల ఆశలు నిరాశకావడం, ఐదు జిల్లాల్లో దాదాపు పదిలక్షల ఎకరాల భూముల్లో పంటలు లేక పోవడంతో రైతులు తమపంటలకు సెలవు ప్రకటించడం ప్రభు త్వం కూడా ఆందోళన చెందవచ్చు రైతులతోసహా. ఎందుకంటే సాగర్ ఆయకట్టుకింద ఎక్కువగా వరిసాగు చేస్తారు. పంటలకు సెలవు ప్రకటించడంతో రాష్ట్రంలో వరి తగ్గి బియ్యానికి ధరలు పెరగవచ్చు. అంతేకాకుండా రైతులకు ఆదాయంపోతుంది. కూలీ లకు పని దొరకదు. రైస్ మిల్లులకు పని ఉండదు. రైతుల చేతు ల్లో డబ్బు లేకపోవడంతో అప్పులు తీర్చలేరు. కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. ఇన్ని సమస్యలతో అన్ని వర్గాలు నష్టపోతాయి. అందుచేత ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ పంటలు ప్రోత్స హించాలి. విరివిగా బోరు బావులకు రైతులకు ఆర్థిక సహాయం అందించి 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

## సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

రాష్ట్రప్రభుత్వం ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించా ల్సిన చేనేత సహకార సంఘాల ఎన్నికలను పూర్తిగా మరచి పోయింది. దీంతో చేనేత సంఘాలకు పాలకవర్గాలు ఉన్నాయా లేదా అనే సందేహం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘాలు, మత్స్యసహకార సంఘాలు, ఇతర సంఘాలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించి ఒక చేనేత విష యంలోనే నిర్లక్ష్యంప్రదర్శిస్తోంది. 2013లో ఎన్నికలు నిర్వహిం చింది. అయితే 2018సంవత్సరంలో కాల పరిమితి పూర్తయినా అప్పటి నుంచి ఇప్పటి వరకు పర్సన్ ఇంఛార్జీలనే నియమించి కార్యకలాపాలు చేస్తోంది. ఇప్పటికే చేనేత కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రభుత్వం చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల సదుపాయాలన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

-కూరపాటి శ్రావణ్, జనగామజిల్లా

## మహిళా బిల్లుకు మోక్షం కల్పించాలి

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో మహిళా బిల్లుతోపాటుగా ఎస్సీ వర్గీకరణ అంశాలపై చర్చ జరగాలి. ఇట్టి అంశాలపై సంవత్సరాలుగా పోరాటాలు జరుగుతున్నాయి. ఈ చట్టాలు అమలు అయితే చాలా మందికి మేలు జరుగుతుంది. అన్ని రాజకీయ పార్టీలు ఈ విషయంలో ఏకతాటిపై తీర్మానం చేయాలి. బిల్లుకు మోక్షం కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జమిలి ఎన్నికలు ఆచరణకు సాధ్యమేనా?

**ఎక్కువసార్లు ప్రజలు ఎన్నికలలో పాల్గొనడం కూడా ఒకందుకు మంచిది. రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగని మనస్తత్వం క్రమేపీ ప్రజలు అలవర్చుకొంటే ఎన్నికలకు మించిన ఆయుధం మరొకటి లేదు. జమిలి ఎన్నిక లను గురించి రాజకీయ నాయకులు తర్జనభర్జనలు పడుతున్నప్ప టికినీ ఆ ఎన్నికలు ఆచరణ సాధ్యం కావేమోనన్న దృక్పథం బలపడుతున్నది. అసెంబ్లీ వేరు, లోక్‌సభ వేరు అనైది సైద్ధాంతిక పరంగా ఫెడరలిజాన్ని నిలిపే కట్టడం! దానిని అవసరానికి తగ్గట్లు వాడుకొనే అవకాశం బహు తక్కువ. జమిలి ఎన్నికలు సూత్రప్రాయంగా అంగీకరించినా ఆచరణలో ఏర్పడే ప్రతిబంధ కాలతో ఏ ఎన్నికలు ఆ ఎన్నికలే అన్న స్థితిని అంగీకరించక తప్పదు. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యమా అన్న ప్రశ్న అందుకే నిరంతరం వెంటాడుతూనే ఉంటుంది.**



రావులపాటి సీతారాంరావు

రాజ్యాంగం ప్రకారం మనది సమాఖ్య ప్రభుత్వం (ఫెడరల్ గవర్నమెంట్). ఏకీకృత ప్రభుత్వం (యూనిటరీ గవర్నమెంట్) కాదు! అందువల్ల సమాఖ్య ప్రభుత్వంలో కొన్ని ప్రతిబంధకాలు ఎంత వద్దనుకున్నా అడ్డు తగులుతూనే ఉంటాయి. భారతదేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ అలాంటిదే! సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాల్సిన సమయంలో లోక్‌సభ ఎన్ని కలతోపాటు అన్ని రాష్ట్రాలలోని అసెంబ్లీల ఎన్నికలు జరగడం 1960 సంవత్సరం వరకు ఆనవాయితీగా ఉండేది. కానీ ఆ సంవ త్సరం చివర్లో ఒకేసారి ఎన్నికల ప్రక్రియకు అవాంతరం ఏర్ప డింది. కారణం 356 ఆర్టికల్‌ను కేంద్ర ప్రభుత్వం వాడటం వల్ల! ఈ ఆర్టికల్ ప్రకారం రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభు త్వాలను సస్పెండ్ లేక డిస్‌మిస్ చేసే అధికారం ఇచ్చింది. అంతే కాదు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో విశ్వాసం కోల్పోయిన ప్రభు త్వాలు అధికారం వదలుకోక తప్పదు. అప్పుడు తప్పనిసరిగా ప్రజలలోకి వెళ్లి (ఎన్నికల ద్వారా) అధికారం సంపాదించుకోక తప్పదు. అందువల్ల ఎంత వద్దనుకున్నా కొన్ని రాష్ట్రాలలో ఎన్ని కలు లోక్‌సభ ఎన్నికలతో కలిసి నిర్వహించే వెసులుబాటు లేని తప్పని పరిస్థితి. సార్వత్రిక ఎన్నికలు అన్ని రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికలతోపాటు కేంద్రంలోని లోక్‌సభ ఎన్నికలు జరిగే ప్రక్రియగా ప్రస్తుతం భావించలేం. ఏ ఎన్నికల దారి ఆ ఎన్నికలదే. ఆనిజాన్ని మన దేశంలోని రాజకీయ నాయకులు ఒప్పుకోక తప్పదు. జమిలి ఎన్నికల ప్రస్తావన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సమావేశాల్లో జరుగుతుందని అందరూ అనుకుంటున్న ఈ తరు ణంలో ఈ జమిలి ఎన్నికల లాభనష్టాలను బేరీజు చేసుకోవాల్సిన అవసరం ఆసన్నమయింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగితే రెండు లాభాలు స్పష్టంగా గోచరిస్తున్నాయి. ఒకటి ఎన్ని కల ఖర్చు తగ్గుతుంది. ఎన్నికల సంరంభం రెండుసార్లు ప్రజలు అనుభవించాల్సిన అవసరం లేదు. రెండు రాజకీయ పార్టీలు అసెంబ్లీ ఎన్నికల నుంచి లోక్‌సభ, లోక్‌సభ ఎన్నికల నుంచి అసెంబ్లీ శాశ్వతంగా ఎన్నికల కోసం ప్రచారాల్లో మునిగితేలాల్సిన అవసరం లేదు. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికల నిర్వహణే అన్న ఆలోచన ఉండదు. అంతేకాదు అయిదు సంవత్సరాలు ప్రభుత్వా లు అభివృద్ధి దిశగా ప్రయత్నాలు చేసే సమయం పుష్కలంగా దొరుకుతుంది. జమిలి ఎన్నికలు కుదరవు అనుకొనే వారి ఆలోచనలు మరోవిధంగా ఉన్నాయి. ఎన్నికల ఖర్చును దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామ్య ప్రక్రియను తాకట్టుపెట్టి, కిరాణ దుకాణ దారు మాదిరి లాభనష్టాలు బేరీజు వేసుకోవాల్సిన అవసరంలేదు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాల పేరిట ఖర్చు చేసే క్రమంలో జమిలి ఎన్నికల ఖర్చు ఏపాటిది! అయినా అసెంబ్లీ ఏ కారణం చేతనైనా అర్థాంతరంగా రద్దయినప్పుడు అసెంబ్లీ ఎన్నికలే జరుగుతాయి కానీ ఆ రాష్ట్రానికి సంబంధించిన లోక్‌సభ సభ్యుల ఎన్నికలు జరగవు కదా! రాష్ట్రాల ఎన్నికలు ఎప్పుడు ఏవిధంగా జరుపుకో వాలన్నా కనీస స్వేచ్ఛ ఈ ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలకు దక్కక పోవడం ఫెడరల్ విలువలకే సవాలు లాంటిది! నిజానికి కేంద్రా నికి సంబంధించిన మంత్రులూ, జాతీయ రాజకీయ నాయకులు



రాష్ట్ర ఎన్నికల తతంగంలో పాల్గొంటూ వారి విలువైన సమయా న్ని, ఆర్థిక వనరులను కోల్పోవడం అవసరమా? రాష్ట్రాలలోని రాష్ట్ర నాయకులే అక్కడ జరిగే ఎన్నికల్లో పాలుపంచుకుంటే జాతీయ నాయకులు అనవసరపు శ్రమ నుంచి విముక్తులవుతారు. ఆ విషయం కేంద్రంలోని జాతీయ నాయకులు, జాతీయ పార్టీలు ఎందుకు పరిగణనలోకి తీసుకోవడం లేదో అర్థంకావడం లేదని జమిలి ఎన్నికలను ఒప్పుకోనివారి వాదం! కానీ కేంద్రీకృత రాజ కీయ సమీకరణాలతో రాజకీయ పార్టీలతో నడిచే మన వ్యవస్థలో ఈ విధమైన విడగొట్టే విధానం సరికాదేమో! మనది ఫెడలర్ ప్రభుత్వం అయినా ప్రధానమంత్రి దేశ రాజకీయాలలో ప్రధాన సూత్రధారి! ఒక విధంగా ప్రసిడెన్షియల్ విధానానికి దగ్గరగా మన ప్రధానమంత్రి వ్యవహారశైలి కాలక్రమేణా రూపుదిద్దుకుంది! అందు చేత భారతదేశ ఎన్నికలు ప్రధాన మంత్రి రాష్ట్రాలలో ముఖ్యపాత్ర నిర్వహించకుండా, భవిష్యత్తులో కూడా జరిగే అవకాశం కనపడ టం లేదు. జమిలి ఎన్నికలు కాదనేవారు మరోముఖ్యమైన విమర్శ చేస్తున్నారు. దాదాపు 1.4 బిలియన్ ప్రజలు ఉన్న మనదేశంలో రాష్ట్రాలలో కాని, కేంద్ర పరిధిలోని కానీ, ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం కష్టం. అంచెలంచెలుగా నిర్వహించక తప్పదు. ఒక్కసారి జమిలి ఎన్నికలు జరుపకలిగినా ప్రతిసారీ అలా నిర్వ హించగలగటం కష్టం. ఫెడరలిజం ప్రజాస్వామ్యం ఒప్పుకున్న తర్వాత జమిలి ఎన్నికల నిర్వహణ అంత తేలికయినా వ్యవహారం కాదు. సమాఖ్య ప్రభుత్వంగా రూపొందించుకొనడానికి అనేక కార ణాలు ఉన్నాయి. భిన్నత్వంలో ఏకత్వం సహజ సిద్ధమైన భారత దేశ రాజకీయ, సాంస్కృతిక, సాంఘిక, సమాజపరమైన విధానా లకు అడ్డంపడుతుండటం చేతనే జమిలి ఎన్నికలు కొంచెం కష్టతర మైన ప్రక్రియగా మారింది. ప్రజాస్వామ్యపరంగా రాష్ట్రాలలోని కొన్ని అంశాలు జాతీయ వ్యవస్థలోని అంశాలలో ఇమడలేవేమో అన్న అనుమానం రాజ్యాంగం నిర్మించిన వారికి ఉండటం చేతనే ఎన్నికల ప్రక్రియలో ఈ వెసులుబాటు కలిగించినట్లుయింది. ఒక విధంగా మన రాజ్యాంగం 'చెక్స్ అండ్ బాలెన్సెస్' ఉండే తరహాలో బహుళత్వాన్ని మన ఫెడరల్ ప్రభుత్వ విధానంలో అమర్చిందేమో నన్న భావన కూడా విజ్ఞులకు కలగక మానదు! పార్లమెంటులో లోక్‌సభ, రాజ్యసభ, అసెంబ్లీలో అసెంబ్లీ- కౌన్సిల్ ఏర్పరచడంతో ఎప్పటికప్పుడు అధికారాలను సమన్వయం చేసే ఏర్పాటుతోబాటు మితిమీరిన అధికారాన్ని కేంద్రీకృతం చేయడాన్ని కూడా అరికట్టగలి గింది. మన రాజ్యాంగం రికాల్-ప్లెబిసైట్ లాంటి అంశాలనుపొందు పర్చలేదు. ఎన్నికలు ఒక్కటే ప్రజలకు ఏర్పాటు చేసిన ప్రజాస్వామ్య వ్యవస్థ! ఓటింగ్ ప్రక్రియ ద్వారానే వారి ప్రతినిధులను తమను రిప్రజెంట్ చేసేందుకు పంపుతున్నారు. లోక్‌సభను రాజ్యసభ ఒకవిధంగా ఎప్పటికప్పుడు చెక్‌చేసే విధానాన్ని రాజ్యాంగం ఇచ్చిం ది. రాష్ట్రాలలోనూ, కేంద్ర పరిధిలోనూ క్రమపద్ధతిలో అవసరం మేర ఎన్నికలు జరుగుతండటం చేత 'రికాల్' అవసరం లేదన్న అభిప్రాయం కలుగుతున్నది. ఎక్కువసార్లు ప్రజలు ఎన్నికలలో పాల్గొనడం కూడా ఒకందుకు మంచిది. రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగని మనస్తత్వం క్రమేపీ ప్రజలు అలవర్చుకొంటే ఎన్నికలకు మించిన ఆయుధం మరొకటి లేదు. జమిలి ఎన్నిక లను గురించి రాజకీయ నాయకులు తర్జనభర్జనలు పడుతున్నప్ప టికినీ ఆ ఎన్నికలు ఆచరణ సాధ్యం కావేమోనన్న దృక్పథం బలపడుతున్నది. అసెంబ్లీ వేరు, లోక్‌సభ వేరు అనైది సైద్ధాంతిక పరంగా ఫెడరిలిజాన్ని నిలిపే కట్టడం! దానిని అవసరానికి తగ్గట్లు వాడుకొనే అవకాశం బహు తక్కువ. జమిలి ఎన్నికలు సూత్రప్రాయంగా అంగీకరించినా ఆచరణలో ఏర్పడే ప్రతిబంధ కాలతో ఏ ఎన్నికలు ఆ ఎన్నికలే అన్న స్థితిని అంగీకరించక తప్పదు. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యమా అన్న ప్రశ్న అందుకే నిరంతరం వెంటాడుతూనే ఉంటుంది. ●

# జి20 దేశాలలో భారత్ స్థానం!

డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

జి-20 దేశాలు ప్రపంచంలో 85 శాతం జిడిపిని 75 శాతం అంతర్జాతీయ వాణిజ్యాన్ని 66.67శాతం జనా భాను కలిగి ఉన్నాయి. భారత్ ప్రపంచం ఆర్థిక వ్యవస్థలో 7.2 శాతాన్ని కలిగి జనాభాలో 17.76 శాతాన్ని అనగా జనాభా రీత్యా నెంబర్ వన్ స్థానంలో ఉంది. అయితే ఒకప్పుడు 1700 సంవత్సరంలో 27.36 శాతం జనాభాతో 24.43 జిడిపినీ కలిగి ఉన్న దేశం మనది. అయితే వలస పాలనలో 1950 నాటికి ఈ జిడిపి 4.17శాతానికి పడిపోయింది. జనాభా కూడా ప్రపంచంలో 14.11 శాతానికి తగ్గిపోయింది. ఈ రీత్యా భారత్ సాధించిన అభివృద్ధి అంతంత మాత్రమే. జి20 దేశాలైన భారత్, ఆస్ట్రేలియా, చైనా, ఇండోనేషియా, జపాన్, సౌత్‌కొరియా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, రష్యా, టర్కీ యునైటెడ్ కింగ్డమ్, యూరోపియన్ యూనియన్, అర్జెంటీనా, బ్రెజిల్ మెక్సికో, కెనడా, యునైటెడ్ స్టేట్స్ సౌత్ ఆఫ్రికా, సౌదీ అరేబియా దేశాలతో పోలిస్తే భారత్ గత దశాబ్దాలుగా అధ్యయనం చేస్తే మానవ వనరుల అభివృద్ధిపరంగా, ఆయుష్ ప్రమాణం పరంగా, మోర్టాలీ పరంగా మొదలగు సామాజిక అభివృద్ధి అంశాలపరం గా అత్యంత దయనీయ పరిస్థితుల్లో వెనుకబడిపోతున్నది. ప్రపంచ బ్యాంకు గణాంక వివరాల ప్రకారం భారతదేశం జిడిపి రీత్యా చివరిస్థానంలో ఉంది. 1990-2021 మధ్యకాలంలో మానవ అభివృద్ధి చివరిస్థానం చేరుకున్నది. అనగా విద్య, వైద్య, జీవన ప్రమాణాల రీత్యా జి-20 దేశాలలో చివరి దేశం మనది. ముఖ్యంగా ఉద్యోగకల్పన రీత్యా శ్రామిక శక్తికి పరికల్పనలో కూడా అత్యంత తక్కువగా చివరి రెండో స్థానమైన 19వ స్థానం లో ఉంది. అనగా 15 సంవత్సరాలపైబడిన వారు శ్రామికులు గా చేస్తున్న వారి శాతం 1990లో 54.2 శాతం కాగా భారత్ అప్పుడు 18వస్థానంలో ఉండేది. 2021-22 నాటికి 19వ స్థానానికి పడిపోయింది. అంటే శ్రామికుల పనికల్పన శాతం 49.5 శాతం మాత్రమే. అంటే సగానికి సగం శ్రామిక శక్తి నిరుద్యోగంలో ఉన్నది. అంతేకాకుండా మహిళా సాధికారిక రీత్యా 1998లో 15గా ఉండగా 2022లో 18 స్థానానికి పోయింది. మహిళా రిజర్వేషన్ బిల్లును మనవారు ఎప్పటి నుంచో చేపట్టా లని అనుకుంటూనే ఉన్నారు. మహిళలు పార్లమెంటులో సభ్యు లుగా ఉండే సంఖ్యను బట్టి మన ర్యాంకు 2022 నాటికి 18వ స్థానంలో ఉంది. ఆకలితో అలమటిస్తున్న వారి రీత్యా కూడా మనదేశం అత్యంత వెనుకబడి ఉంది. ఆహార ధాన్యాలు ఉత్ప త్తిలో గణనీయంగా 7 మిలియన్ టన్నుల నుంచి 330 మిలి యన్ టన్నులకు పెరిగినప్పటికీ ప్రజాపంపిణీ ద్వారా ఆహార ధాన్యాల సరఫరా ప్రపంచంలోని ఎక్కువగా మనదేశంలో ఉన్నప్పటికీ పోషక ఆహార లోపంలో ఎక్కువగా ప్రజలు ఉన్న దేశం మనది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2022 ప్రకారం 121 దేశాలలో 107వ దేశం మనది. స్టేట్ ఆఫ్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ ఇన్ ద వరల్డ్ రిపోర్టు 2022 ప్రకారం ఆకలి నిలయంగా మనదేశం 224.3 మిలియన్ ప్రజలు పోషకఆహార లోపంతో అల్లాడుతున్నారు. 50 శాతం స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారు. 74 శాతం ప్రజలు మనదేశంలో ఆరోగ్యవం తమైన పోషక ఆహారం తీసుకోవడం లేదని ఇటీవల ఐక్యరాజ్య సమితి ఏజెన్సీ నివేదిక తెలియచేసింది. మనవాళ్లు మాత్రం భారత్ మెరిసిపోతుందని పేదరికం గణనీయంగా తగ్గిపోతున్న దని చెప్పుకుంటున్నారు. సబ్సిడీలు ఉచితాలు దేశంలో పేదరి కంతో పోరాడుతున్నాయని మర్చిపోయారు. ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులలో, ఉత్పత్తులతో ప్రజలు ఉద్యోగం కల్పించి ఆదా యాలు పెంపొందించి పేదరికం తగ్గిన దాఖలాలు లేవు. ఐక్య రాజ్యసమితి ప్రకారం రోజుకి సగటున 130 రూపాయలు ఖర్చుపెట్టగలిగితే వారుపేదలు కారు. మరి ఆ పేదరికపు లెక్క లు మన దగ్గర లేవు. తలసరి ఆదాయం రీత్యా చూస్తే మనదేశం 2020లో 197 దేశాలలో 142వస్థానంలో ఉందంటే ఆశ్చర్యం వేయక మానదు. 20-24 సంవత్సరాల వయసు వారిలో 63 శాతం నిరుద్యోగులు ఉన్నారని సెంటర్‌ఫర్ మానిటరింగ్ ఇండస్ ఎకానమీ తెలియచేస్తున్నది. నేడు మన ప్రధాని జి20 శిఖరాగ్ర సమావేశంలో దేశాలలో జిడిపి పెరిగితే సరిపోదు అందరితో కలిసి అభివృద్ధి జరగాలని సబ్కాసాత్ సబ్కా వికాస్ మంత్రం ప్రపంచ దేశాలకు రోల్‌మోడల్‌గా ఉండాలని ఆకాంక్షి స్తున్నారు. కావున జి-20 దేశాలలో భారత్ అగ్రస్థానానికి ఏమైనా దగ్గరిలో ఉందా అంటే లేదనే చెప్పాలి. జిడిపి రీత్యా భారత్ జి-20 దేశాలలో ఐదు శాతం కన్నా తక్కువగా ఉన్నది. తలసరి ఆదాయం మానవాభివృద్ధి సూచి, కార్మిక జనాభా ఉపాధి అవకా శాల రీత్యా ఆకలి సూచీ రీత్యా మిగతా సభ్యదేశాల కన్నా చాలా వెనుకబడి ఉంది. దేశంలో పై వాటిని సాధించగలిగితే జి-20 దేశాలలో మనదేశం ప్రముఖ దేశంగా ఉండగలదు. దేశంలో చేయవలసిన కర్తవ్యాలను మరచి గ్లోబల్ స్వప్నాలతో వెల్ఫేర్ ఆఫ్ ద వరల్డ్ అని వసుధైవ కుటుంబం అని గొప్పలు చెప్పుకుంటూపోతే సరిపోదు. మనదేశంలో అభివృద్ధి కార్యక్రమా లు ప్రజా సంక్షేమ రీత్యా ఉంటే అప్పుడు మనదేశం ప్రపంచా నికి రోల్‌మోడల్‌గా ఉంటుంది. అగ్రరాజ్యాలు అసూయపడే విధంగా 4100 కోట్ల రూపాయలకుపైగా జి-20 సమావేశాల నిర్వహణ కోసం భారత ప్రభుత్వం ఖర్చు చేసింది. ●

# ఏజెన్సీ గిరిజన విద్యకు గ్రహణం

పెనుక ప్రభాకర్

అనేక వేల సంవత్సరాల నుండి అడవులనే నివాసంగా ఏర్పరుచుకొని జీవనం సాగిస్తున్న వారిని సాధారణంగా గిరిజనులు లేదా ఆదివాసులు అంటారు. అయితే రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి ప్రకటించిన జాతులను 342(1) కింద షెడ్యూల్ ట్రైబ్‌గా పరిగణిస్తారు. వీరికి ప్రత్యేక సంస్కృతి భాషలు, సాంప్రదాయాలు ఉంటాయి. వీరి జీవన విధానం జీవనాధారం అటవీ ప్రాంతాల్లోని భూ సంపద, వృక్ష సంపద, నీటి సంపదలపై ఆధారపడి ఉంటుంది. ఇతర వర్గ ప్రజలతో పోలిస్తే అనేక రంగాలలో వెనుకబడి ఉన్న కారణంగా ప్రభుత్వం వీరికి కొన్ని ప్రత్యేక రాజ్యాంగ సదుపాయాలు కల్పించినది. గిరి జనులు అధికంగా నివసిస్తూ అభివృద్ధికి నోచుకోని, ఆర్థిక స్థాయిలో అంతరాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి రాష్ట్రపతికి ఆమోదం కోసం ప్రభుత్వం పంపుతుంది. అలా గుర్తించిన ప్రాం తాలను పాలన కోసం ప్రత్యేకంగా రాజ్యాంగం ఐదవ షెడ్యూల్‌లో నియమాలు పొందుపరిచారు. షెడ్యూల్డ్ ప్రాంతాలను ఏజెన్సీ ప్రాంతాలుగా కూడా పిలుస్తారు. షెడ్యూల్డ్ ప్రాంతాలలో గల భూములపై బదలాయింపుల ద్వారా గిరిజనేతరులకు హక్కులు సంక్రమించవు. గిరిజనులకు మాత్రమే భూములపై ప్రత్యేక హక్కులు ఉంటాయి. ఆ హక్కులను రక్షించడానికి ప్రత్యేక చట్టాలు నిబంధనలు ఉన్నాయి. స్వాతంత్ర్యం అనంతరం 1959లో భూమి క్రమబద్ధీకరణ నిబంధనలు ప్రభుత్వం రూపొందించిన తర్వాత వాటిని సవరిస్తూ 1970లో భూ నిబంధనలు ప్రభుత్వం తీసుకు వచ్చింది. వీటి ద్వారా గిరిజనులు గిరిజనేతరుల మధ్యభూ బద లాయింపులు నిషేధించబడ్డాయి. అలాగే గిరిజనేతరుల మధ్య కూడా భూబదలాయింపులు నిషేధించబడ్డాయి. 1996లో భారత ప్రభుత్వం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో స్థానిక పాలన ఉద్దేశించి ప్రత్యే కంగా పంచాయతీలు ప్రత్యేక నిబంధనల విస్తరణ చట్టం పేసా కూడా చేసింది. దీని ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం 1998లో షెడ్యూల్ ప్రాంతాల కోసం ప్రత్యేకంగా రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి కొత్త చట్టాన్ని తెచ్చింది. దీని ద్వారా గ్రామ సభలకు గ్రామపంచాయతీలకు మండల ప్రజాపరిషత్‌లకు స్థానిక పాలనలో ప్రత్యేక అధికారాలు, బాధ్యతలు కల్పించబడ్డాయి. భారత రాజ్యాంగ ఆర్టికల్ 29(1) ప్రకారంగా భారతదేశ భూభాగంలో నివసిస్తున్న పౌరుల్లో ఏదైనా విభాగంలో దాని సొంత భాష లిపి లేదా సంస్కృతిని కలిగి ఉన్న భాగాన్ని రక్షించే హక్కును కలిగి ఉంటుంది. 1954 నుంచి ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాలు ప్రజాపరిషత్ పాఠశాలలు పరిమితంగా అక్కడక్కడ ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలల్లో గిరిజన విద్య పరిమాణం శూన్యం. కనుక రాష్ట్రంలో గిరిజన అక్షరాస్యత 49.51 శాతం కనుక రాష్ట్రంలో ఇది దేశంలోని అతి తక్కువగా ఉందని 2011



లెక్కలు చెబుతున్నాయి. 1974-1975లో మొదలైన గిరిజన ఉపప్రణాళిక 20ఏళ్ల తర్వాత కూడా గిరిజన అభివృద్ధిలో మార్పు రాలేదని గిరిజన విద్యపై చిత్తశుద్ధి లేకపోవడమేనని 1974 తర్వాత గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా గిరిజన సంక్షేమ శాఖ వారు అక్కడక్కడ పాఠశాలలు స్థాపించారు. దీనిని ఆధారం గా చేసుకొని నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 1986 సంవత్సరంలో షెడ్యూల్ ఏరియాలో షెడ్యూల్ ట్రైబ్‌లతో భాష సంస్కృతిని రక్షిం చడానికి ఆ ప్రాంతంలో భాషా ప్రావీణ్యత కలిగిన షెడ్యూల్ ట్రైబల్ అభ్యర్థులకు ఉపాధ్యాయ పోస్టులు కల్పించి అక్షరాస్యత శాతాన్ని పెంచుటకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేయాలని తెలి యచేసింది. ఆర్టికల్ 350ఏ ప్రకారంగా ప్రాథమిక దశలో మాతృ భాషలో బోధనకు సౌకర్యాలు కల్పించాలని పిల్లలకు భాషాపర మైన మైనార్టీ వర్గాలకు చెందిన విద్య, ప్రాథమిక దశలో మాతృ భాషలో బోధన కోసం తగిన సౌకర్యాలు అందించడం కోసం భారత రాజ్యాంగం ఆర్టికల్ 244(1) ఐదవ షెడ్యూల్ పేరా 5(1) ప్రకారంగా దీనికి అనుగుణంగా గవర్నర్ కేంద్ర ప్రభుత్వం ట్రైబల్ అడ్వైజర్ కమిటీ తీర్మానం ద్వారా ఒక నోటిఫికేషన్ జారీ చేసి జీవో ఎంఎస్ నెంబర్ 275 ద్వారా నియమాలు చేపట్టారు. 1998 ఐపాడ్ నిధులతో ప్రతి గిరిజన గూడానికి గిరిజన విద్యా వికాస కేంద్రాలు జివివికె మంజూరు చేసింది, ఏజెన్సీ జీవో అను సరించి పాఠశాలకు రెండు కిలోమీటర్ల దూరంలో స్థానిక గిరిజను లతో భర్తీ చేసి వారికి తగిన శిక్షణ ప్రభుత్వమే ఇచ్చింది. అప్పుడు గిరిజనేతరులు ఈ జిఓను సుప్రీంకోర్టులో సవాలు చేయగా కోర్టు జీవో నెంబర్ 275ను 1998లో మరోమారు రద్దు చేసింది. చివ రకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని విధివిధానాలు సవరణ చేసుకొని చట్టపరమైన అడ్డంకులు రాకుండా టిఏసిని సంప్రదించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన జీవో ఎంఎస్ నెంబర్ 3ను 10 జన వరి 2000 సంవత్సరంలో జారీ చేసింది. ఐదవ షెడ్యూల్‌లోని 342(1) అధికరణ ప్రకారం 1950 జనవరి 26 నుంచి అటవీ ప్రాంతంలో స్థిరనివాసం ఉన్న గిరిజనులు మాత్రమే అర్హులు అవు తారని కాబట్టి జీవో నెంబరు 3 అనుసరించి కొన్ని పోస్టులు మంజూరు చేసింది. ఆ తర్వాత జీవో నెంబర్ 3ని కూడా గిరిజనే తరులు ట్రిబ్యునల్‌లో సవాల్ చేయగా 19 సెప్టెంబర్ 2000 రోజున జీవో ఎంఎస్ నెంబర్ 3రద్దు కాబడింది. అప్పటి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు హైకోర్టులో పిటిషన్ వేయగా తిరిగి జీవో నెంబర్ 3ని 23 నవంబర్ 2001 నుంచి పునరుద్ధ రించారు. ఆ తర్వాత 2008, 2012, 2013 డిఎస్సీలలో వంద శాతం గిరిజనులకు నియామకాలు పదోన్నతులు దక్కాయి. 21 ఏళ్ల తర్వాత జీవో నెంబర్ 3పై సుప్రీంకోర్టు ఇచ్చిన అనుకూల తీర్పు వల్ల 29 రకాల ఏజెన్సీ ఉత్తర్వులపై ప్రభావం పడింది. ఇందుకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రభుత్వాలు చొరవ తీసుకొని సుప్రీంకోర్టులో రివ్యూపిటిషన్ వేసి నాలుగు ఏళ్లు అవుతున్నా ఏ తీర్పు రాకపోవడంతో రాష్ట్రాల గిరిజనులు తీవ్రంగా నష్టపోతు న్నారు. ఈ విధంగా ప్రాంతీయ గిరిజనుల భాషలో విద్యార్థులకు అందాల్సిన విద్యకు ఇక నుంచి గ్రహణం పట్టినట్లు అవుతుంది. ఇప్పటికైనా ఆయా ప్రభుత్వాలు చొరవ తీసుకొని ఏజెన్సీ జీవోలను కాపాడవలసిన అవసరం ఉన్నది. ●

20-09Pg5:Layout 1 1/1/02 5:57 AM Page 1



# నిఫా కేసులు తగ్గుదల, ఆంక్షల సడలింపు

**తిరువనంతపురం, సెప్టెంబరు 19:** కేరళలో నిఫా వైరస్‌కేసులు అదుపులోకి రావడంతో కొయ్‌కోడ్ జిల్లాలోని పలు పంచాయతీల్లో ఆంక్షలు సడలించారు. ఈ మేరకు జిల్లా విపత్తు నిర్వహణ శాఖ ప్రకటించింది. సెప్టెంబరు 16 నుంచి రాష్ట్రంలో కొత్త కేసులు నమోదు కాలేదు. హై రిస్క్ కాంటాక్ట్ లిస్టులో ఉన్న 218 మంది నమూనాలను పరీక్షించగా, నెగెటివ్ లక్షణాలు కనిపించాయని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. దీంతో జిల్లాలోని 53 వార్డులు, పంచాయతీల్లో ఆంక్షలను సడలించినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇక నుంచి కంటైన్మెంట్ జోన్ల పరిధిలో ఉన్న దుకాణాలను రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంచవచ్చు. మధ్యాహ్నం 2 గంటల వరకు బ్యాంకు సేవలు అందుబాటులో ఉంటాయి. నిఫా పూర్తిగా నియంత్రణ కాకపోవడంతో కచ్చితంగా మాస్క్, సానిటైజర్లను వినియోగించాలని సూచించింది. దీంతోపాటు సామాజిక దూరం పాటించాలని ఆంక్షల్లో పేర్కొంది. కొత్త నిబంధనలు వచ్చేంత వరకు ఈ ఆంక్షలు అమలవుతాయని తెలిపింది. టెస్ట్ ఫలితాల కోసం ఎదురు చూస్తున్నవారు, నిఫా సోకిన వారు కఠినమైన ఆంక్షలను పాటించాలని పేర్కొంది. ఆరోగ్యశాఖ సూచన మేరకు క్వారంటైన్‌లో ఉండాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఇదిలా ఉండగా, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ ఆంక్షలు అమలవుతున్న వార్డుల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. అంతేకాకుండా విద్యార్థుల ఆన్‌లైన్ తరగతులు నిర్వహణపై చర్చించేందుకు విద్యాశాఖ మంత్రి శివన్‌కుట్టి సంబంధిత అధికారులతో సమావేశం కానున్నారు.




# భూకక్ష్యను వీడి సూర్యుడి వైపు దూసుకెళుతున్న ఆదిత్య ఎల్1

## మరో 110 రోజులకు ఎల్1 కక్ష్యలోకి
## ఇస్రో 5వ ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ సక్సెస్

**శ్రీహరి కోట (తడ), సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** సూర్య పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మొట్టమొదటిసారి ప్రయోగించిన ఆదిత్య ఎల్1 మిషన్ కీలక దశకు చేరుకుంది. మంగళవారం తెల్లవారుజామున 2 గంటలకు భూకక్ష్యను వీడి లాగ్రాంజ్-1 దిశ వైపు ఆదిత్య ఎల్1 మళ్లింది. భూకేంద్రాల నుంచి ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఇంతకుముందు నాలుగుసార్లు ఆదిత్య ఎల్1 కక్ష్యను పెంచుకుంటూ పోయారు. ప్రస్తుతం జరిగిన 5వ కీలక ఆపరేషన్ విజయవంతం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. చంద్రయాన్-3 ప్రయోగంలాగే ఆదిత్య ఎల్1 కూడా దిగ్విజయం సాధిస్తుందని నమ్ముతున్నారు. లాగ్రాంజ్-1 పాయింట్‌కు ఆదిత్య ఎల్1 చేరుకున్న తర్వాత సూర్యుడిపై అసలు సిసలు పరిశోధనలు జరుగుతాయి. భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో చేరి ఆదిత్య ఎల్1 తన పరిశోధనలు చేయనుంది. ఇప్పటికే ఆదిత్య ఎల్1 కీలకమైన శాస్త్రీయ డేటా సేకరించడం మొదలుపెట్టినట్లు ఇస్రో ఇదివరకే ప్రకటించింది. ఈ మిషన్‌లోని స్టెప్స్ పరికరానికి అమర్చిన సెన్సార్లు భూమికి 50 వేల కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉండే సుప్రా థర్మల్ ఎనర్జిటిక్ ఐయాన్స్ ఎలక్ట్రాన్స్ను కొలవడాన్ని మొదలుపెట్టాయి. భూమి చుట్టూ ఉండే కణాల ప్రవర్తనను విశ్లేషించడానికి ఈ సెన్సార్లు చేసే పరిశోధనలు ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. యూనిట్లలోని ఒకదాని ద్వారా సేకరించిన డేటా శక్తివంతమైన కణాల పర్యావరణంలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తుందని చెబుతున్నారు. ఇదిలావుంటే ఆదిత్య ఎల్1లో మొత్తం ఏడు పేలోడ్లను అమర్చి ఉన్నారు. ఇవి సూర్యుడి పొరలైన ఫొటోస్ఫియర్, క్రోమో స్ఫియర్‌తో పాటు వెలుపల ఉండే కరోనాన్ని కూడా అధ్యయనం చేయనున్నాయి. సౌర జ్వాలలు, సౌర రేణువులతో పాటు అక్కడి వాతావరణం గురించి ఇవి శోధించనున్నాయి. మొత్తంమీద ఆదిత్య ఎల్1 విజయవంతంగా తన పయనాన్ని కొనసాగిస్తుండటంతో సూర్యుడిపై పరిశోధనలు చేసే సామర్థ్యం భారత్‌కు కూడా ఉందని మరోసారి స్పష్టం కానుంది. కాగా, ఆదిత్య ఎల్1ను శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ నెల 2న ప్రయోగించారు. అప్పటి నుంచి బెంగళూరులోని ఇస్ట్రాక్, ఇతర భూకేంద్రాల నుంచి దాన్ని నియంత్రిస్తూ గమ్యస్థానం వైపు మళ్లిస్తున్నారు.



# శివుడి గుడిలో నమాజ్ చేసిన ముస్లిం మహిళలు

లక్నో, సెప్టెంబరు 19: దేశ రాజధాని ఢిల్లీకి చెందిన 20 యేళ్ల ముస్లిం యువతి తన సవతి తల్లితో కలిసి ఆలయాన్ని సందర్శించి అక్కడే సీక్రెట్‌గా నమాజ్ చేసిన తర్వాత ఆమెను ఉత్తరప్రదేశ్‌లో అరెస్టు చేశారు. బరేలీలోని భూటా పోలీస్ స్టేషన్‌లో నేరపూరిత కుట్ర, మత మనోభావాలను దెబ్బతీయడం ఆరోపణలపై ఆమెను అరెస్టు చేశారు. యువతి, ఆమె సవతి తల్లితో పాటు స్థానికులను అరెస్టు చేసి జైలుకు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఢిల్లీలో సోదరుడితో కలిసి ఉంటున్న యువతి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల బరేలీలో ఉన్న తన తండ్రిని చూసేందుకు వచ్చింది. ఔషధాలతో ఆమె వ్యాధిని నయం చేయలేకపోయింది. తర్వాత సవతి తల్లి స్థానిక దేవాలయాన్ని సందర్శించమని యువతికి సలహా ఇచ్చింది. సవతి తల్లితో కలిసి ఆ యువతి అక్కడకి వెళ్లగా గుడిలోపల ఆమె నమాజ్ చేస్తోందని గుర్తించి కొందరు విడియో చిత్రీకరించారు. గుడిలో యువతి నమాజ్ చేస్తున్న సమయంలో తీసిన విడియో సోషల్ మీడియాలో వైరగా మారింది. దీనిపై ఓ రైట్‌వింగ్ గ్రూప్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో యువతితో సహా ఆమె సవతి తల్లి, స్థానికులపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది. వివిధ సమూహాల మధ్య శత్రుత్వం పెంచేలా గుడిలో నమాజ్ చేశారని కొందరు ఆరోపించారు. ఇప్పటికే ఆ విడియో వైరల్ కావడంతో వివాదం ముదిరిపోయింది. మహిళలు ఆలయంలో నిలబడి ఇస్లామిక్ భంగిమలో ప్రార్థనలు చేయడాన్ని విడియోలో స్పష్టంగా చూడవచ్చు అని స్థానికులు అంటున్నారు. అలాగే రెండవ విడియో క్లిప్‌లో మహిళ తన చుట్టూ ఉన్న కొంతమందితో కలిసి శివుడి విగ్రహం ముందు నమస్కరిస్తున్నట్లు చూడవచ్చు. ఈ సంఘటనకు సంబంధించి బరేలి రూరల్ ఎఎస్పీ ముఖేష్ చంద్ర మిశ్రా మీడియాతో మాట్లాడుతూ శనివారం భూటా పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసర్‌పూర్ గ్రామంలోని పురాతన శివాలయంలో ఇద్దరు మహిళలు నమాజ్ చేస్తూ కనిపించారు. ఈ మేరకు ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని వివరించారు. ఫిర్యాదుదారు రెండవ విడియోను మాకు అందించలేదు. మరిన్ని విడియోలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేసి విచారణలో వాటిని పరిశీలిస్తామని ముఖేష్ చంద్ర మిశ్రా తెలిపారు. ఈ సంఘటనపై స్పందించిన మహిళ సోదరుడు నా సోదరికి ఆరోగ్యం బాగాలేదని, మా సవతి తల్లి ఆమెను చికిత్సకోసం బరేలీకి తీసుకువెళ్లిందని చెప్పాడు. ఆమెకు వ్యాధి నయం చేయడానికి ఇది ఒక్కటే మార్గమని ఆలయంలో పూజలు చేశామని, నా సోదరి నేరస్థురాలు కాదని, ఆమెను జైలుకు పంపకూడదని, ఆమె అనారోగ్యంతో బాధపడుతోందని పోలీసులకు మనవి చేశారు. అయితే ఈ విషయంలో లోతుగా విచారణ జరుగుతోందని పోలీసు అధికారులు తెలిపారు.

# దౌత్యవేత్తలపై వేటుకు దారితీసిన ఖలిస్థాన్ నేత హత్య వివాదం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** కెనడాలోని ఖలిస్థానీ ఉగ్రవాది హత్యలో భారత ప్రభుత్వ ప్రమేయం ఉందని సంచలన వ్యాఖ్యలుచేసిన కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో వెనువెంటనే అక్కడి భారత రాయబారిపై వేటువేసారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండించిన భారత్ కూడా అందుకుధీటుగా భారత్‌లోనిసీనియర్ కెనడా దౌత్యవేత్తను బహిష్కరించింది. జస్టిన్ ట్రూడో అతకుముందు గత జూన్‌నెలలో ఖలిస్థానీ ఉగ్రవాది హత్యలో భారత ప్రమేయం ఉందని చెపుతూ అక్కడి దౌత్యవేత్తను ఐదురోజుల్లోగా దేశం వీడి వెళ్లాలని అదేశించింది. హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య ప్రభుత్వ ఏజెంట్లు చేసిందేనని గతంలో కెనడా ప్రధాని విమర్శలుచేసారు. అయితే భారత ప్రభుత్వం వీటన్నింటినీ కొట్టిపారేసింది. అయితే కెనడా మాత్రం అక్కడి భారత రాయబార కార్యాలయంలోని సీనియర్ దౌత్యవేత్తను దేశం వీడివెళ్లాలని ఆదేశించింది. ఆ దౌత్యవేత్త పేరునుప్రకటించిన కెనడా ప్రభుత్వం దేశ విదేశాంగమంత్రి గుర్తించిన దౌత్యవేత్తగా ఉన్న వ్యక్తి భారత్‌లో రీసెర్చి అనాలిసిస్ వింగ్ చీఫ్‌గా పనిచేసినట్లు తేలడంతో ఆయన్ను బహిష్కరించారు. ఇందుకు ప్రతిగా టిట్‌ఫర్ టాట్ చర్యగా కెనడా దౌత్యవేత్తను దేశం వీడి వెళ్లాలని, భారత అంతర్గత వ్యవహారాల్లో వీరి ప్రమేయం పెరుగుతోందని, భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు విదేశాంగశాఖ హెచ్చరించింది. కెనడా పౌరుడిని మాదేశ గడ్డపై హత్యచేసేందుకు విదేశీ శక్తులప్రమేయం అనుమతించ బోమని మాదేశ సార్వభౌమత్వానికి భంగం కలిగించే ఏచర్య నయినా అనుమతించేది లేదని ప్రధాని ట్రూడో పార్లమెంటు అత్యవసర సమావేశంలో ప్రకటించారు. అయితే భారత ప్రభుత్వం మాత్రం కెనడాప్రధాని ఆరోపణలను పూర్తిగా ఖండించింది. ఖలిస్తానీ ఉగ్రవాదులు, హింసావాదుల ప్రాబల్యం నుంచి పక్క దారిపట్టించేందుకే ఇటువంటి ఆరోపణలుచేస్తున్నట్లు భారత్ ఖండించింది. ఖలిస్తానీ టైగర్ ఫోర్స్ అధిపతి, కెనడాలోని సిక్స్‌ఫర్ జస్టిస్ విభాగానికి అధిపతిగా కూడా ఉన్నాడు. గుర్తుతెలియని దుండగులు ఆతడిని సర్రే గురుద్వారా సమీపంలో హత్యచేసారు. నిజ్జర్ పంజాబ్‌లోని జలంధర్ ప్రాంతానికి చెందినవాడు కాగా 1997లోనే కెనడాకు వెళ్లిపోయారు. గత జులైలోనే భారత ఉగ్రనిరోధక సంస్థ ఆతనిపై పదిలక్షల రివార్డునుప్రకటించింది. పంజాబ్‌లోని జలంధర్‌లో ఒక హిందూ మతబోధకుడిని హత్యచేసినందుకుగాను ఆయనకోసం గాలిస్తోంది. కెనడాలోని భారత్ కమిషనలలో పనిచేస్తున్న సిబ్బందిపై దాడులను కూడా ఎన్ఐఎ దర్యాప్తు చేస్తోంది.

# లష్కరే కమాండర్‌ను మట్టుపెట్టిన సైన్యం 7 రోజుల సుదీర్ఘ ఎన్‌కౌంటర్‌కు ముగింపు

**శ్రీనగర్, సెప్టెంబరు 19:** జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో భద్రతా బలగాలు, ఉగ్రమూకలకు మధ్య ఏడురోజులుగా జరుగుతున్న ఎన్‌కౌంటర్ కొలిక్కి వచ్చింది. లష్కరే తొయిబా కమాండర్ ఉజైర్‌ఖాన్‌ను హతమార్చడంతో ఈ ఎన్‌కౌంటర్ ముగిసింది. అతడిని మట్టుపెట్టిన విషయాన్ని ఎడిజిపి పోలీస్ విజయ్‌కుమార్ ధృవీకరించారు. ఇప్పటికీ గాలింపు కొనసాగుతోందని, ప్రజలు అటువైపుగా వెళ్లవద్దని కోరారు. కాల్పులు ముగిసిన తర్వాత భద్రతా సిబ్బంది రెండు మృతదేహాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ రెండు మృతదేహాల్లో ఒకటి ఉజైర్ ఖాన్‌ది అని తెలిపారు. అనంతనాగ్ జిల్లాలోని కొకెర్‌నాగ్ ప్రాంతంలో దాక్కున్న ముష్కరులను ఏరివేసేందుకు భద్రతాసిబ్బంది వేట మొదలుపెట్టారు. ఓ రహస్య ప్రాంతంలో వారు నక్కి ఉన్నట్లు సమాచారం అందింది. దీంతో కర్నల్ మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని బృందం అక్కడకు వెళ్లి దాడి మొదలుపెట్టింది. ఈ క్రమంలో ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. తూటాలు తగలడంతో కర్నల్ మన్‌ప్రీత్‌సింగ్‌తో పాటు మేజర్ ఆశిష్ ధొనక్, జమ్మూకశ్మీర్ పోలీసు విభాగానికి చెందిన డిఎస్పీ హుమయూన్ భట్‌లు అమరులయ్యారు. అదే ఘటనలో ఓ జవాన్ ఆచూకీ గల్లంతయింది. సెప్టెంబర్ 18 ఆ జవాను భౌతికకాయాన్ని పోలీసులు గుర్తించారు. అతడు పంజాబ్‌కు చెందిన సిపాయి ప్రదీప్‌కుమర్ అని అధికారులు తెలిపారు. గత దశాబ్దకాలంలో సుదీర్ఘంగా జరిగిన ఎన్‌కౌంటర్ ఇదేనని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఉజైర్ అనంతనాగ్ ప్రాంతానికి చెందిన వ్యక్తి. అతడు 26 జులై 2022 నుంచి ఆచూకీ లేదని తెలుస్తోంది. లష్కరే కమాండర్‌గా ఉన్న అతడి కథ ఈ రోజుతో ముగిసిపోయింది.



# ఉక్రెయిన్‌కు మేం ఆయుధాలు అమ్మడంలేదు: పాకిస్థాన్

**ఇస్లామాబాద్, సెప్టెంబరు 19:** పాకిస్థాన్ ఐఎంఎఫ్ ప్యాకేజీ పొందేందుకు ఏకంగా ఉక్రెయిన్‌కు ఆయుధాలను సరఫరా చేస్తోందనే నివేదికలు వెలువడుతున్నాయి. అయితే ఈ నివేదికలను పాక్ విదేశాంగ శాఖ కార్యాలయం తోసిపుచ్చింది. ఈ మేరకు కార్యాలయ ప్రతినిధి ముంతాజ్ జారా బలోచ్ మాట్లాడుతూ, అటువంటి ఆరోపణలు పూర్తిగా ఆధార రహితమని, అభూత కల్పనలని ఖండించారు. ఓ నివేదిక అమెరికా సాయంతో ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజీ పొందేందుకు పాకిస్థాన్ రహస్యంగా ఉక్రెయిన్‌కు ఆయుధాలు విక్రయిస్తోందని పేర్కొంది. అమెరికా ఒత్తిడితోనే పాకిస్థాన్ ఈ సంక్షోభంలో తలదూర్చిందని వెల్లడించింది. దాదాపు యేడాది నుంచి క్రెమ్లిన్, వైట్‌హౌస్ మధ్య సమతౌల్యం పాటించేందుకు యత్నిస్తున్న సమయంలో ఈ నివేదిక బయటకు రావడం ఇస్లామాబాద్‌కు తలనొప్పిగా మారింది. ‘కష్టతరమైన ఆర్థిక సంస్కరణల కోసం ఐఎంఎఫ్‌తో చర్చలు విజయవంతంగా జరిగాయి. దీనికి వేరే కోణాలు ఆపాదించడం తగదు. రెండు దేశాల మధ్య సంక్షోభం విషయంలో పాకిస్థాన్ తటస్థ వైఖరిని బలంగా పాటిస్తోంది. ఎవరికీ ఆయుధాలు, మందుగుండు అందించడంలేదు. కఠినమైన ఎండ్ యూజర్ సమాచారం లభించాకే పాక్ ఆయుదాలు సరఫరా చేస్తుంది’ అని డాన్ పత్రిక వద్ద ముంతాజ్ వివరణ ఇచ్చారు. ఈ యేడాది జులైలో ఉక్రెయిన్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి దిమిత్రి కులేబ పాక్‌లో పర్యటించిన సమయంలో కూడా ఇటువంటి ప్రచారమే జరిగింది. కానీ అప్పట్లో ఆయన వాటిని తోసిపుచ్చారు. తమ మధ్య ఆయుధ పంపిణీ ఒప్పందంన లేదని వివరణ ఇచ్చారు.



# కెనడా విషయంలో ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** కెనడా విషయంలో భారత ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు తెలిపింది. కాంగ్రెస్ నేత జైరాం రమేష్ తన ఎక్స్ అకౌంట్లో ఈ విషయాన్నీ స్పష్టం చేస్తూ దేశ ప్రయోజనాలే ముఖ్యమని, ముఖ్యంగా ఉగ్రవాదంపై భారతదేశం ఎప్పుడూ రాజీపడదని రాశారు. భారతదేశం తీవ్రవాదిగా ముద్రవేసిన ఖలిస్థాన్ మద్దతుదారుడు హార్దీప్ సింగ్ నిజ్జర్ విషయంలో కెనడా వైఖరిపై భారత్ దీటుగా స్పందించింది. కెనడాలోని భారత దౌత్యాధికారిని బహిష్కరించిన నేపథ్యంలో భారత్‌లోని కెనడా హైకమిషనర్‌ని కూడా బహిష్కరించి ఐదు రోజుల్లో దేశాన్ని విడిచి వెళ్లాల్సిందిగా ఆదేశాలు జారీచేసింది. కానీ కెనడా ప్రధాని తన రాజకీయ ప్రయోజనాల కోసం భారత్‌పై నిందలు వేస్తున్నారని వాస్తవానికి కెనడా ప్రభుత్వం ఖలిస్థాన్ ఉగ్రవాదాన్ని అణచడంలో విఫలమైందని ఫలితంగా ఖలిస్తానీ మద్దతుదారులు కెనడాలో ఉంటూనే భారత్‌లో హింసాకాండలకు పాల్పడుతున్నారని భారత ప్రభుత్వ వర్గాలు ఆరోపించాయి. ఈ విషయంలో భారత ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ నేత జైరాం రమేష్ ట్వీట్ చేశారు. ‘ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనదేశం చేస్తున్న పోరాటంలో ఎలాంటి రాజీఉండకూడదని,య ఈ విషయాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ విశ్వసిస్తోందని, ముఖ్యంగా ఉగ్రవాదం భారతదేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతకు ముప్పు కలిగిస్తుంది కాబట్టి దేశ ప్రయోజనాలకే ఎప్పుడూ ప్రాధాన్యతనివ్వాలి’ అని రాశారు. ఈ యేడాది జూన్‌లో కెనడాలోని సర్రే ప్రాంతంలో గురుద్వారా ముఖద్వారాం వద్ద ఖలిస్థానీ తీవ్రవాది హార్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు గురయ్యాడు. బ్రిటిష్ కొలంబియా ప్రావిన్సు ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు కొంతమంది నిజ్జర్‌ను విచక్షణారహితంగా కాల్చి చంపారు. ఈ హత్య తర్వాత ఖలిస్థాన్ వేర్పాటువాదులు భారతదేశంపై విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తున్నారు. ఖలిస్థాన్ ఏర్పాటువాదంపైనా,

భారత వ్యతిరేక కార్యకలాపాలపైనా చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వం అనేకమార్లు కెనడా ప్రభుత్వాన్ని కోరినా ప్రయోజనం లేకపోయింది. చివరకు జి20 సదస్సు సమయంలో కూడా కెనడా ప్రధానికి భారత ప్రధాని ఈ విషయంపై మందలించారు.

దాని పర్యవసానమే భారత దౌత్యాధికారి బహిష్కరణ. భారత ప్రభుత్వం కూడా దీటుగా స్పందించడంతో కెనడా ఇరకాటంలో పడింది.

# అనర్హత పిటిషన్లపై జాప్యం చేసే ఉద్దేశం లేదు :మహారాష్ట్ర స్పీకర్ నర్వేకర్

**ముంబయి, సెప్టెంబరు 19:** మహారాష్ట్ర షిండేవర్గం ఎమ్మెల్యేలపై థాకరే వర్గం దాఖలుచేసిన ఫిరాయింపుల ఫిర్యాదుపై చర్యలు తీసుకునేందుకు ఆ పిటిషన్లను పరిశీలించేందుకు సుప్రీం గడువు ఇవ్వడంతో స్పీకర్ రాహుల్ నర్వేకర్ వీటిపై స్పందించారు. మహారాష్ట్ర ఫిర్యాదుల అనర్హత పిటిషన్లను జాప్యంచేసే ఉద్దేశ్యం లేదని, అయితే ఎవ్వరికీ అన్యాయం జరక్కుండగా పరిశీలనచేయడమే తన విధి అని పేర్కొన్నారు. ఈ అనర్హత పిటిషన్లపై తన విచారణ పరిశీలనచేసేందుకు వారంరోజుల్లోపు సుప్రీంకు వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షాఇండే ఆయన వర్గం ఎమ్మెల్యేలపై ధాకరే వర్గీయులు అనర్హత పిటిషన్లు దాఖలుచేసిన సంగతి తెలిసిందే. అయితేసుప్రీం వ్యాఖ్యలపట్ల తనకు అంతగా అవగాహన లేదని, అయితే జాప్యం చేయాలన్న ఉద్దేశ్యం తనకు లేదని, అలాగే హడావిడిగా నిర్ణయాన్ని ప్రకటించి ఎవరికైనా అన్యాయం చేయడం తనకు నచ్చదని అన్నారు. నిర్ణీత గడువులోపు పిటిషన్లపై తన అభిప్రాయం చెప్పాలని సుప్రీం చేసిన వ్యాఖ్యలపై స్పీకర్ స్పందిస్తూ సాధ్యమైనంత త్వరగానే ఈ పిటిషన్లపై నిర్ణయం తీసుకుంటామని, అయితే అందుకు రాజ్యాంగపరంగా ఉన్న నియమనిబంధనలకు లోబడి ఉంటుందని స్పీకర్ అన్నారు. తనకు సుప్రీం కోర్టు ఉత్తర్వుల కాపీ అందలేదని, కోర్టులో ఏంజరిగిందన్నది తనకు సమాచారం రాలేదని, ఉత్తర్వుల్లోని వివరాలు కూడా తనకు తెలియదని, కోర్టు ఉత్తర్వులు అందిన తర్వాత మాత్రమే తాను స్పందించగలనని నర్వేకర్ అన్నారు. స్పీకర్ హోదాలో తాను చేయదగినదంతా చేస్తానని చెపుతూ ఎన్ని పిటిషన్లు అందాయన్న అంశాన్ని దాటవేసారు.



# లంచం పంపకాలపై గొడవ నడిరోడ్డుపై కొట్టుకున్న బీహార్ పోలీసులు

**బీహార్, సెప్టెంబరు 19:** జనాల వద్ద నుంచి వసూలు చేసిన లంచం పంపకాల విషయంలో ఇద్దరు పోలీసుల మధ్య వివాదం చోటు చేసుకుంది. బీహార్‌లోని నలంద జిల్లాలో ఈ ఘటన జరిగింది. మాటామాటా పెరగడంతో హైవేపైనే తమ వాహనాన్ని ఆపి ఇద్దరూ కిందకు దిగారు. ఆపై రోడ్డుపైనే ఒకరినొకరు కొట్టుకున్నారు. చొక్కాలు పట్టుకుని మరీ పోలీసులు కొట్టుకుంటుండడంతో హైవేపైన వెళుతున్న వాహనదారులు కూడా ఆగి చోద్యం చూశారు. చుట్టూ గుమిగూడిన వాళ్లు వారిస్తున్నా పోలీసులు వినిపించుకోలేదు. ఒకరేమో వాహనంలోని లాఠీని తీసుకొచ్చి కొట్టేందుకు ప్రయత్నించగా, మరో పోలీసు ఆ పక్కనే ఉన్న చెట్టు కొమ్మను విరిచి దాడికి ప్రయత్నించాడు. ఇదంతా అక్కడున్న వారు తమ మొబైల్స్‌లో చిత్రించి సోషల్ మీడియాలో పెట్టడంతో అదికాస్తా వైరల్‌గా మారింది. పోలీసుల ప్రవర్తనపై నెటిజన్లు మండిపడుతూ కామెంట్లు పెడుతున్నారు. సోషల్ మీడియా ద్వారా విషయం బయటకు రావడంతో బీహార్ పోలీస్ ఉన్నతాధికారులు స్పందించారు. రోడ్డు మీద కొట్టుకున్న ఆ పోలీసులు ఇద్దరిపైనా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే వారిద్దరినీ పోలీస్ సెంటర్‌కు పలిపించామని, విచారణ జరిపి ఇద్దరిపైనా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అయితే ఆ పోలీసులు ఇద్దరినీ వెంటనే సస్పెండ్ చేయాలని కొంతమంది నెటిజన్లు డిమాండ్ చేస్తుండగా, మరికొందరు మాత్రం వారిద్దరినీ శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగించాలని అంటున్నారు. మరో యూజర్ మాత్రం బీహార్ పోలీసులకు ఇలాంటి వారి వల్లే చెడ్డపేరు వస్తోందని విమర్శించాడు.



# అదృశ్యమైన ఫైటర్ జెట్ విమాన శకలాలు గుర్తింపు

**వాషింగ్టన్, సెప్టెంబరు 19:** అమెరికాలోని సౌత్ కరోలినాలో సోమవారం కూలిపోయిన ఎఫ్-35బి ఫైటర్ జెట్ నుంచి శిధిలాలను కనుగొన్నట్లు యుఎస్ మిలిటరీ తెలిపింది. ఎఫ్-35బి లైట్నింగ్ ఈ ఫైటర్ జెట్ వందల కోట్ల విలువ ఉంటుందని అధికారులు తెలిపారు. ఆదివారం సౌత్ కరోలినాలోని బ్యూఫోర్ట్ ఎయిర్‌స్టేషన్ నుంచి బయల్దేరిన ఫైటర్ జెట్ సడెన్‌గా కనిపించకుండా పోయింది. తప్పిపోయిన ఈ మల్టీ మిలియన్ డాలర్ల విమానాన్ని కనుగొనడంలో సాయం చేయాలని అమెరికా మిలిటరీ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దీంతో అధికారులపై విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు విలియమ్స్ బర్గ్ కౌంటీలోని స్టకీకి సమీపంలోని అడవులపై ఫైటర్ జెట్ వెళ్లినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ సైట్‌లు పేర్కొన్నాయి. అధికారులు గాలింపు చేపట్టగా, విమానం శకలాలను గుర్తించారు. అయితే ఫైటర్ జెట్ కూలిపోవడానికి ముందే అందులోని పైలట్ పారాషూట్ కిందికి దూకినట్లు అధికారులు తెలిపారు.

అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగానే ఫైటర్ జెట్ శకలాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. కరాగా ఈ ఫైటర్ జెట్ విమానం చాలా ఆధునాతన టెక్నాలజీతో రూపొందించారు. ఇందులో అధునాతన ఫీచర్లు. రాడార్ గుర్తించ కుండా ఉండే వ్యవస్థలు ఉన్నా యి. ఫైటర్ జెట్ తప్పిపోవడంపై విమర్శలు వచ్చాయి.

# ఆస్ట్రేలియా ఆసుపత్రి నుంచి 5 వేల కోట్ల పరిహారం కోరిన ఎన్నారై, కోర్టులో చుక్కెదురు

తండ్రి మందలించాడన్న మనస్థాపంతో గడ్డిమందుసేవించిన నరేంద్ర (18)చికిత్సపొందుతూ మృతి చెందినట్లు పాయకరావుపేట పోలీసులు మంగళవారం తెలియచేసారు. అరట్లకోట గ్రామానికి చెందిన వేముల నరేంద్ర ఈనెల 13వతేదీన స్నేహితులతో కలిసి తిరుపతి వెళ్ళి 16వతేదీన ఇంటికి వచ్చాడు. తిరుపతి వెళ్ళి మ్రొక్కుకున్న గుండు కొట్టించుకోకుండా ఇంటికి తిరిగి వచ్చిన కొడుకు నరేంద్రను తండ్రి మందలించాడు. దీంతో మనస్థాపం చెందిన నరేంద్ర క్రిందటిరోజు 18వతేదీన గడ్డిమందు సేవించాడు. దీంతో తుని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సనిమిత్తం చేర్పించగా ఈరోజు తెల్లవారు ప్రాంతంలో నరేంద్ర మృతిచెందినట్లు మృతుడు తండ్రి ఇచ్చిన పిర్యాదుమేరకు ఎస్ఐ జోగారావు కేసునమోదుచేసి దర్యాప్తుసాగిస్తున్నట్లు తెలియచేసారు.

## జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో ఘనంగా వినాయక చవితి పండుగ వేడుకలు



**పాడేరు,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త**

హిందువుల మొదటి పండుగ వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో ప్రజలు జరుపుకున్నారు.పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు తన నివాసంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే పట్టణ వీధుల్లో వినాయకుని భారీ విగ్రహాలను ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్ఠించి గణనాధుని ఉత్సవాలను ప్రారంభించారు. విగ్రహాలను నిమజ్జనం చేయడానికి పాడేరు పట్టణం సమీపంలో ఉన్న వంతాడపల్లి గెడ్డ వద్దకు,మినుములూరు గెడ్డ వద్దకు వెళ్లి అక్కడ విగ్రహాలను నిమజ్జనం చేసారు..పాడేరు పట్టణం అంబేద్కర్ జంక్షన్ వద్ద 15 అడుగులు శివాకారంలో ఉన్న వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేయగా ఈ భారీ విగ్రహం అందరినీ ఆకట్టుకుంటుంది.విగ్రహా పటిష్ట తొలిపూజలో పాడేరు ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు,మెడికల్ స్టోర్ యజమాని రామకృష్ణ దంపతులు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం సమీపంలో భారీ వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈ ప్రాంతమంతా ప్రత్యేక విద్యుత్ దీపాలతో అలకంరణ చేసారు.కిండంగి గ్రామంలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.కిండంగి లో ఏర్పాటు చేసి వినాయకుని ఉత్సవాల్లో టిడిపి అదినేత,మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆరోగ్యవంతంగా వెంటనే విడుదల కావాలని రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొర్రా నాగరాజు,టిడిపి మహిళా కార్యదర్శి బొర్రా విజయరాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బుక్కా జగదీష్,సొనాయి నాగార్జున,డుంబేరి సతీష్కుమార్,డుంబేరి యువరాజ్,రవి,రామరాజు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సింధూర అలంకరణలో భక్తులు దర్శనమిచ్చిన వినాయకుడు

**చోడవరం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త**



చోడవరం స్వయంభూ విఘ్నేశ్వర స్వామి వారి దేవాలయంలో వినాయక నవరాత్రుల సందర్భంగా స్వామివారు రెండోరోజు సింధూర అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారు జాము నుంచి స్వామివారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. తొలిపూజ ప్రభుత్వ విప్ చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ స్వామివారి పూజలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు,

## ఆకట్టుకుంటున్న 15 అడుగుల గణనాధుని విగ్రహం



**పాడేరు,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త**

వినాయక చవిత పండుగను పురస్కరించుకుని పాడేరు అంబేద్కర్జంక్షన్ వద్ద సిద్దివినాయక కమిటీ నిర్వాహాకులు ఏర్పాటు చేసిన 15 అడుగుల శివుని ఆకారంలో ఉన్న వినాయకుని విగ్రహం భక్తులను ఎంతగానో ఆకట్టు కుంటుంది. ఈ విగ్రహాన్ని దర్శించుకోవడానికి భక్తులు అదిక సంఖ్యలో వస్తూ స్వామివారిని దర్శించుకుం టున్నారు.

## వినాయక నీ మూర్తికే మా మొదటి ప్రణామం

### -వైభవంగా చవితి ఉత్సవాలు



**గాజువాక,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త**

హిందువుల ఆరాద్యదైవం, విఘ్నాలు తొలగించే శ్రీగణనాధుని చవితి ఉత్సవాలు గాజువాకలో అంగరంగ వైభవంగా ప్రారంభమైయ్యాయి. విధ్యుత్తు అలంకరణతో మండపాలను, వివిధ ఆకృతులతో స్వామివారిని ప్రతిష్టించారు. గణపతి దేవాలయాలలో, మండపాలలలో కొలువైన మహాగణపతి స్వామివారికి నిర్వహించిన తొలి పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారికి ఇష్టమైన కుడుము, పాయసం, ఉండ్రాళ్ళుతోపాటు,గరికె, పూలు, కొబ్బరికాయ,పలురకాల కాయలు, పండ్లు నైవేధ్యంగా సమర్పించి, కోరిన కోర్కెలు తీర్చాలంటూ మ్రొక్కి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వేదపండితుల మంత్ర ఉచ్ఛరణతో శాస్త్రోత్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలలో భక్తజనసందోహం 'గణపతి బొప్పా మోరియా' 'అంటూ భక్తులచేసిన నామస్మరణతో వినాయక ఆలయాలు,మార్మోగాయి. ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్రెడ్డిలతో పాటు, వైకాపా, జనసేన, తేదేపాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు,యువత, వర్తకులు, విద్యార్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 87వ వార్డులో కణితికాలనీ కళింగ వీధి రామాలయంలో కొలువైన వరసిద్ధి వినాయకుని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య తదితరులు దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.కళింగ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు,దుగ్గపు దానప్పలు, బొడ్డ గోవింద్, ముద్దపు దామోదర్, ప్రగడ శ్రీనివాస్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గాజువాక మర్కెట్ హోల్సేల్, రిటైల్ వర్తకుల సంఘం ఆద్వర్యంలో కొత్తగాజువాక కూడలి వద్ద నిర్వహించిన గణపతి ఉత్సవాలలో 66వ,70వ వార్డు కార్పోరేటర్లు, జనసేన నాయకులు కోనతాతారావు, తెదేపా నాయకులు రఫీ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. 86వ వార్డులో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక చవితి ఉత్సవాలలో వార్డు వైకాపా ఇంచార్జ్ దామా సుబ్బారావు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పెదగంట్యాడ సీతానగర్ ఎస్సీ కాలనీ వద్ద నిర్వహించిన శ్రీశ్రీశ్రీ సిద్ధి వినాయక పూజా కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, వైకాపా నాయకులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మర్డపూడి పరదేశి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కోనేరులోపడి వివాహిత దుర్మరణం

**గాజువాక,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త**



వినాయకపూజా సామగ్రిని కోనేరులో కలిపేందుకు వెళ్ళిన వివాహిత ప్రమాదవసాత్తు కాలుజారి కోనేరులో పడి మృతిచెందింది. మంగళవారం గాజువాక పోలీస్టేషన్ పరిధి రెడ్డి తుంగ్లాం రామాలయంవీధిలో ఈ సంఘటన చోటుచేసుకుంది. గాజువాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జీవీయంసీ 69వ వార్డు రెడ్డి తుంగ్లాం రామాలయంలో భర్త సత్యన్నారాయణ, ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్న సామోజు నాగమణి(58) మంగళవారం కోనేరులో వినాయక చవితి పూజా సామగ్రిని కలిపేందుకు వెళ్లింది. ఈనేపద్యంలో కాలు జారి ప్రమాదావసాత్తు నీటిలోపడడంతో ఉపిరి ఆడక మృతిచెందింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గాజువాక పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతిరాలుని పోస్టు మార్టం నిమిత్తం కె.జి.హెచ్ కు తరలించారు. మృతురాలు మానసికరోగిఅని, పూర్తి వివరాలు తెలియవలసిఉందని, సి.ఐ.భాస్కరరావు పర్యవేక్షణలో ఎస్ఐ ఎం.రవికుమార్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాజవొమ్మంగి పిహెచ్సిలో వైద్యులు లేక రోగులు ఇక్కట్లు : స్పందించిన ఎంపిపి



**రాజవొమ్మంగి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం వైద్యాధికారులు లేక రోగులు ఇబ్బందులు పడ్డారు ఈపిహెచ్సిలో ఇద్దరు మహిళా వైద్యాధికారులు ఉన్నారు. ఈపిహెచ్సి పరిధిలో 26 గ్రామాలకు చెందిన 18,238 మంది జనాబా, 40 అంగన్వాడీ కేంద్రాలు, 8 హాస్టల్స్ లో విద్యార్థినీ, విద్యార్థులు, ప్రాధమిక పాఠశాలల్లో విద్యార్థులకు వైద్యసేవలను అందించాలి. 19 తేదీన 138 మంది పైనే రోగులు వచ్చారు. వారిలో 100 మంది జ్వరపీడితులు ఉన్నారని సమాచారం. వైద్యాధికారులు లేక నాడిపట్టుకుని చూసే నాధుడే లేరు. ఈసమాచారం తెలిసిన రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి రంపచోడవరం అడిషినల్ డియంఅండ్ హెచ్ఓతో ఫోన్లో సమస్యను తెలుపగా జెడ్డంగి పిహెచ్సిలో ఉన్న డా.యామిని ప్రియదర్శినిని రాజవొమ్మంగి పిహెచ్సికి పంపించారు. ఈవిషయంపై రంపచోడవరం అడిషినల్ డియంఅండ్హెచ్ఓ బాస్కర్ను ప్రభాతవార్త ఫోన్లో వివరణ కోరగా ఒక వైద్యాధికారి ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమానికి వెళ్ళారని, ఇంకో వైద్యాధికారి ఆకస్మిక అస్వస్థతకు గురి అయ్యారని అన్నారు. ఉన్నతస్థాయి అధికారులకు వైద్యులు ఇబ్బందులు వెంటనే చెబితే రోగులు ఇబ్బంది పడే పరిస్థితి ఉండదని గిరిజనులు అంటున్నారు.

## రెండోసారి మండల వైకాపా కన్వీనర్గా రామకృష్ణ



**రాజవొమ్మంగి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల వైకాపా కన్వీనర్గా శింగిరెడ్డి రామకృష్ణ రెండోసారి ఎంపిక కావడం జరిగింది. తనకు ఈపదవి రెండోసారి రావడంపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలకు రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరినీ కలుపుకుంటూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని రామకృష్ణ అన్నారు. రెండోసారి మండల కన్వీనర్గా ఎంపికయిన రామకృష్ణను యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్పిటిసి వడుగుల జ్యోతి, జిల్లా వైసిపి కార్యదర్శి దాట్ల వెంకటేష్రాజు, మండల సర్పంచులు సమైఖ్య అద్యక్షులు కొంగర మురళీకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, వైస్యంపిపిలు చప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, సర్పంచులు, యంపిటిసిలు, పార్టీశ్రేణులు రామకృష్ణను కలిసి అభినందనలు తెలిపారు.

## ఐదు ఆలయాలకు 25 కిలోలు లడ్డూలను ఇచ్చిన ట్రస్టు సభ్యులు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో వినాయకచవితి సందర్భంగా వాడవాడలా వినాయకుని విగ్రహాలను పెట్టి పూజలను చేస్తున్నారు. రాజవొమ్మంగి మండల కేంద్రంలో శ్రీరామ్నగర్, శాంతినగర్, విద్యానగర్, 99 క్వార్టర్లు ఏరియా, సాయిబాబాగుడివీధి, అల్లూరి జంక్షన్ సమీప వీధిలో వినాయకుని విగ్రహాలను కమిటీలు ఏర్పాటు చేసి నిత్య పూజలను చేస్తున్నారు. రాజవొమ్మంగి గ్రామానికి చెందిన అమ్మానాన్న ట్రస్టు సభ్యులు ఐక్యంగా ఒకొక్క ఆలయానికి ఐదు కిలోలు వంతున ఐదు ఆలయాలకు 25 కిలోలు లడ్డూలను ఉత్సవ కమిటీలకు సంబందిత ఆలయాల్లో ఇచ్చారు. ఈకార్యక్రమంలో గుప్త, టి.అప్పారావు, ట్రస్టు సభ్యులు పాపాని శివప్రసాద్, తాడపు నూకరాజు, నక్కా అప్పన్న, శివాజీ,గాదె వీరబాబు పాల్గొన్నారు.

## పిహెచ్సిలో రోగులకు స్టాఫ్నర్స్ వైద్యం : ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు



**రాజవొమ్మంగి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లాగరాయి ప్రభుత్వ ఆసుపత్రిని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు మంగళవారం మద్యాహ్నాం ఆకస్మిక తనిఖీ చేసారు. పిహెచ్సిలో స్టాప్నర్స్ రోగులకు వైద్యసేవలను చేస్తుందన్నారు. ఈపిహెచ్సిలో ఇద్ధరు వైద్యులులో ఒకరు డిప్యూటేషన్పై వెళ్ళడం జరిగిందన్నారు. ఇంకో వైద్యాధికారి సెలవులో ఉన్నారన్నారు. తనిఖీ సమయంలో 47 మంది రోగులు ఉండగా, వారిలో 27 మంది జ్వరపీడితులు ఉన్నారన్నారు. మందులు గది, ల్యాబ్, రోగులు వార్డులు, హాజరు రికార్డులను పరిశీలించామన్నారు. కింద్ర గ్రామంలో 2016.17 సం.లో ఉపాధిహామీ నిధులుతో నిర్మించిన సిసి రోడ్డును పరిశీలించామన్నారు. కింద్ర, లబ్బర్తి సచివాలయాలను ఆకస్మిక తనిఖీలను చేసి జగనన్న ఆరోగ్య సురక్ష పధకంపై సమీక్షించినట్లు యంపిడిఓ వెల్లడించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బూసరి సత్యనారాయణ, ఏపిఓ సురేష్కుమార్, ఫీల్డ్అసిస్టెంట్ గంటిమళ్ళ నూకరత్నం, వైద్యసిబ్బంది దైవకృపాచార్యులు,యం.అర్జున్కుమార్, మణిదీఫ్,విశ్వారెడ్డి, స్టాప్నర్స్ భూలక్ష్మి పాల్గొన్నారు.

## 40 లీటర్లు నాటుసారాతో వ్యక్తి అరెస్టు : రిమాండ్

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి నూకాలమ్మగుడి వీదిలో జి.ఈశ్వరరావు అనే వ్యక్తిని 40 లీటర్లు నాటుసారాతో మంగళవారం ఉదయం పట్టుకున్నట్లు రాజవొమ్మంగి అడిషినల్ ఎస్ఐ.జాన్కుమార్ తెలిపారు. అడ్డతీగల కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారన్నారు. ఈకార్యక్రమంలో అడిషినల్ ఎస్.ఐ. జాన్కుమార్, కానిస్టేబుల్ బి.వి.వి.రమణ పాల్గొన్నారు.

## మాజీ సీఎం చంద్రబాబు కడిగిన ఆణిముత్యంలా బయటకు వస్తారు

### -మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి



అగనంపూడి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ కార్యాలయంలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సామూహిక నిరాహారదీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొని దీక్షను ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అవినీతి జరగని స్కిల్ డెవలప్మెంట్ లో ఎంతోమంది ఉపాది కలిగిందని అది చూసి వార్వలేని జగన్మోహన్‌రెడ్డి అక్రమంగా చంద్రబాబు ని అరెస్టు చేయడం చాలాదారుణమైన పని అన్నారు. మంగళవారం నిరాహార దీక్ష చేస్తున్న అందరు నాయకులను ఆయన అభినందించారు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా విడుదలై వస్తారని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కరణం సత్యారావు వార్డు అధ్యక్ష కార్యదర్శులు మచా శివకుమార్, బొబ్బరి సూర్య, మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి భవాని, డి సుబ్బ రాజు, బొండా రమణ, డి అర్జున్, రౌతు వరాహ నరసింహమూర్తి, కారణం అప్పారావు, గుర్రం రాజు టి శ్రీను, నాయుడు, యు అప్పలనాయుడు, అధిక సంఖ్యలో మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన సేవలందించండి

### -ఎంపీపీ గొర్ల సూరిబాబు



అనకాపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

అనకాపల్లి మండలం తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు రోగులకు అందుతున్న వైద్యం సేవలపై డాక్టర్లతో చర్చించారు. అనంతరం హాస్పటల్ లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో కే ధర్మారావు మండల కోఆప్షన్ సభ్యులు బొండా అప్పలరాజు, పెద్దాడ రామ్ శంకర్ మొల్లేటి శివాజీ, వూడేరు సర్పంచ్ సిరిగిరి శెట్టి కృష్ణమోహన్ దాడికుమార్, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొండయ్యవలస రామాలయంలో సీసీ కెమెరా ప్రారంభించిన దువ్వాడ సీఐ బి శ్రీనివాసరావు



అగనంపూడి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

అగనంపూడి పునరావాస కాలనీ అండమాన్ కొండయ్య వలస రామాలయంలోసురేష్ గుప్తా వితరణ చేసిన సీసీ కెమెరాను శ్రీ బాల గణపతి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధి సీఐ బి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల సూచన మేరకు యూత్ స్ఫూర్తిగా తీసికొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు సీసీ కెమెరాలు వితరణ చేసిన సురేష్‌గుప్తా నీ అభినందించారు. ఎంతో సొమ్ము ఖర్చుపెట్టి దేవాలయాల నిర్మించి దేవుని విగ్రహాలకు బంగారు ఆభరణాలు ఉండిలో సొమ్ములు ఇటీవల తరచూ దొంగలు దొపిడీ చేయడం జరుగుతుంది అని వాటిని అరికట్టాలని ఉద్ధేశంతో సిటీ పోలీసు కమిషనర్ దేవాలయాల్లో అపార్మెంట్‌లో పెద్ద షాపుల్లో కాలేజీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నేటి సమాజంలో యువత తమ తల్లిదండ్రులు ఎంతో ఆశలు పెట్టుకొని ఉన్నత చదవులు చదువుకోమని ప్రోత్సహింస్తుంటే కొంతమంది యువత చెడు వ్యసనాలకి బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తుని పాడు చేసుకుంటున్నారని అన్నారు. అన్యాయం జరిగిన వారికి పోలీసు రక్షణ ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. అగనంపూడి కూడలి వద్ద స్థానికంగా కాలేజీలకు వెళ్లే అమ్మాయిలను ఎవరైనా అబ్బాయిలు ఈ టీజింగ్ చేసినట్లుయితే మా దృష్టికి తీసుకురావాల్సిందిగా తెలియజేశారు. నావిధి నిర్వమణలో సహకరిస్తున్న సిబ్బందికి గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తూ నాకు సన్మానించిన కొండయ్య వలస యూత్ ని గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ జననీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విందుల వెంకటరమణ, అగనంపూడి ఆర్టికల్చర్ సొసైటీ అధ్యక్షులు నెల్లి శ్రీనివాసరావు విశాఖ జిల్లా ఓ బిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తోకడ రాము ఈపీఎస్ కన్వీనర్ దానబాల పైడికొండ కొండయ్యవలస శ్రీభాలగణపతి కల్చరల్ అసోసియేషన్ సభ్యులు గ్రామ పెద్దలు స్థానిక అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## నగరంలో నర్సింగ్ క్లాత్ ఎంపోరియం రెండో స్టోర్ ప్రారంభం



విశాఖపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

సంప్రదాయ ఎథ్నిక్ వేర్‌కు నిలయం కావడంతో పాటుగా మహోన్నతమైన భారతీయ వారసత్వం సంప్రదాయాలకు గత 60సంవత్సరాలుగా ప్రసిద్ది చెందిన నర్సింగ్ విశాఖ నగరంలో తన రెండో స్టోర్ ను ప్రారంభించింది. ఈ సందర్భంగా నర్సింగ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేశ్ కుమార్ సింఘానియా మాట్లాడుతూ విశాఖ మధురవాడలో ఈ క్లాత్ షోరూం ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణా లోని హైదరాబాద్‌తో పాటుగా ఏపీలో పలు షోరూమ్‌లను ఏర్పాటు చేసిన నర్సింగ్ ఇప్పుడు మధురవాడలో తమ నూతన షోరూమ్‌ను ప్రారంభించిందన్నారు. వైజాగ్ లోని సీతమ్మధార వద్ద తమ తొలిషోరూమ్ నర్సింగ్ ప్రారంభించామన్నారు. తాజా కలెక్షన్ పట్టు స్కిల్ చీరలతో పాటుగా సంప్రదాయ ఫ్యూజన్‌వేర్ పై 10శాతం రాయితీని మొత్తం స్టాక్ పై అందుబాటులోనుంచామన్నారు. డిజైనర్ సిల్క్ పట్టు చీరలు, సల్వార్ అన్‌స్టిచ్డ్ డ్రెస్ మెటీరియల్స్ కుర్తీలు, మిక్స్ అండ్ మ్యాచ్ స్టైల్‌లో నర్సింగ్ అందిస్తుందని చెప్పారు.

## భక్తులకు ప్రసాదం వితరణ



విశాఖపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సీతమ్మధార వరసిద్ది వినాయక స్వామి ఆలయం ఆవరణలో పివిఆర్ ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పివిఆర్ ప్రాజెక్ట్స్ చైర్మన్ పీవీసి గుప్తా నేతృత్వంలో సుమారు 2వేల మందికి భక్తులకు వివిధ రకాల ప్రసాదాలను అందజేశారు. నవరాత్రి తొమ్మిది రోజులు పాటు ఆలయంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్నట్లు పీవీసి గుప్తా తెలిపారు. కార్యక్రమంలో రాజు నాయుడు, మూర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర నియోజకవర్గంలో కొనసాగిన నిరసన దీక్ష





విశాఖపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

ఉత్తర నియోజకవర్గం కొనసాగిన నిరసన దీక్ష జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అక్రమ అరెస్టుపై చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జి చిక్కాల విజయబాబు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం శాసనసభ్యులు నివాసం వద్ద నిర్వహించారు. అనంతరం చంద్రబాబు త్వరగా విడుదల కావాలని ఆ దేవుని దయతో ఆరోగ్యంగా క్షేమంగా ఉండాలని కోరుకుంటూ చంద్రబాబు త్వరగా విడుదల కావాలని ఆ దేవుని దయతో ఆరోగ్యంగా క్షేమంగా ఉండాలని కోరుకుంటూ చంద్రబాబునాయుడుకు లేఖలు రాసి రిజిస్టర్ పోస్టులు పంపించడం జరిగినది ఈకార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 22 నుండి ఐఫోన్ 15సిరీస్ ప్రీ-బుక్ చేసుకునే సదుపాయం

జగదాం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

క్రోమా స్టోర్‌లలో ఐఫోన్ 15 సిరీస్‌ను కేవలం రెండు వేల రూపాయలతో ప్రీ-బుక్ చేసుకునే సదుపాయం ఉందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. 24 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐని పొందవచ్చని, డెలివరీ రోజున పర్చేజ్‌చేసేవారికి మరిన్నిఆఫర్లు తగ్గింపులు ఉంటాయన్నారు. భారతదేశంలో యాపిల్ యొక్క తాజా ఐఫోన్ 15 సిరీస్ ప్రవేశంతో, టెక్ గీక్స్ మొబైల్‌ఫోన్ ఔత్సాహికులు ఇప్పుడు 15 నుండి క్రోమాస్టోర్‌లు, క్రోమా డాట్‌కామ్ అంతటా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫోన్ 15 సిరీస్‌ను ప్రీ-బుక్ చేసిన మొదటి వ్యక్తులలో ఒకరుగా నిలవవచ్చున్నారు. న్యూపోరియం ఐఫోన్ 15 సిరీస్, యాపిల్‌వాచ్ సిరీస్ 9, యాపిల్ వాచ్ అల్ట్రా 2 అన్నీ ఈనెల 22 నుండి క్రోమాలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశానికి నేడే చివరి రోజు

విశాఖపట్నం సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

డాక్టర్ వి.ఎస్ కృష్ణాప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సర ప్రవేశానికి ఈనెల 20వ తారీఖు వరకు గడువు ఇవ్వడమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ విజయబాబు ఒ ప్రకటనలో తెలియజేశారు. కావున విద్యార్థులు ఓ ఎ ఎం డి ఎస్ సి నుండి ఎలాట్ మెంట్ ఆర్డర్, సర్టిఫికెట్లు తీసుకొని కళాశాలలో బుధవారం సాయంత్రంలోగా హాజరుకావలసిందని తెలియజేశారు.

## హిందూ సమాజ ఆచారాలను మంటగలుపుతున్న జగన్‌రెడ్డి

### -టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్



విశాఖపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై జగన్‌రెడ్డి ప్రభుత్వం అక్రమకేసులకు నిరసనగా అన్యాయంగా జైలుకు తరలించడంపై సింహాచలం సింహాద్రి అప్పన్న కు ప్రత్యేక పూజలు నిర్వహించి బాబు ఆరోగ్యంగా క్షేమంగా ఉండాలని అక్రమ కేసులు తొలగిపోవాలని వేడుకోవడానికి అనకాపల్లి జిల్లా అన్ని నియోజకవర్గాల ఇన్చార్జులు పార్టీ నాయకులు పాల్గొనడానికి సింహాచలం వెళ్తే దైవ దర్శనానికి కూడా అనుమతులు ఉండాలని విశాఖ పోలీసులు ఓవరాక్షన్ ఎక్కువైందని స్వామి దర్శనానికి వెళ్లకుండా అక్రమంగా అరెస్టు చేసి విశాఖ ఎయిర్పోర్ట్ పోలీసు స్టేషన్‌కి తరలించి అన్యాయంగా నిర్బందించారని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు జగన్‌రెడ్డిపై మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో జగన్‌రెడ్డి హిందూ సాంప్రదాయాన్ని పాటించకుండా తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను దెబ్బతీస్తున్నారని అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయుకుడు కలియుగ ఆరాధ్య దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు స్వామివారికి పట్టు వస్త్రాలు సతీసమేతంగా సమర్పించవలసిన జగన్‌రెడ్డి గత మూడు సంవత్సరాలుగా స్వామివారికి అపచారం చేయడం వల్ల అశాంతి నెలకొంది రాష్ట్రం కరువుతో కరెంటు కోతలతో పరిశ్రమలు పవర్‌హాలిడే తో అట్టుడుకుతుంటే రోమనగరం తగలబడుతుంటే రూమ్ చక్రవర్తి పిడేలు వాయించుకున్న చందంగా జగన్‌రెడ్డి పాలన ఉందని జగన్‌రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరిందని మానసిక స్థితి లేకపోవడంతో ప్రతిపక్షాలను చూసి భయపడుతున్నాడని నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడని నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడని తాను ప్రశాంతంగా లేకపోవడం వల్ల ఇతరులు కూడా ప్రశాంతంగా ఉండకూడదని ఉద్దేశంతంగా పోలీసులను వైసీపీ ప్రైవేట్ సైన్యంగా వాడుకుంటూ తెలుగుదేశం పార్టీ శ్రేణులను రోడ్డు మీదకు రావకుండా అక్రమ నిర్బంధన చేస్తున్నారని వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. తిరుమలలో బ్రహోత్సవాలు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పించే సమయంలో దర్శనం అనంతరం ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తికి అర్చుకులు ఆశీర్వదించడం ఆనావాయితీగా వస్తుందని అనంతరం అత్యంతల వేఊసి దీవిస్తారని అటువంటి భాగ్యం అందరికీ కలగదని కానీ క్రైస్తవ మతుస్థుడైన జగన్‌రెడ్డి అక్షింతలు భక్తులు చూస్తుండగానే దులుపు వేసుకోవడం హిందూ సాంప్రదాయాన్ని మంటగలిపే ఉద్దేశంతోటే ఇటువంటి చేష్టలుఏ చేశారని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో కుప్పిలి జగన్, బోడి వెంకట్రావు, అండి బోయిన శేషు, డివివి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## లలిత సంగీత అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన 'కొసనా'

### -అంబరాన్నంటిన స్వరరంజని వార్షికోత్సవ వేడుకలు



జగదాంబ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

స్వరరంజనీ లలిత సంగీత సాంస్కృతిక సంస్థ 34వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ద్వారకానగర్ పౌరగ్రంధాలయం ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరరంజని గాయనీ గాయకులు ఆలపించిన లలిత గీతాలు అందరిమన్ననలు పొందాయి. సంస్థ అధ్యక్షురాలు లతారాములు నేతృత్వంలో , ప్రధానకార్యదర్శి కోరుకొండ రంగారావు వ్యాఖ్యానం చేయగా, ప్రోగ్రాం కన్వీనర్‌గా ఎం.రూపవాణి వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా లీడర్ పత్రికా సంపాదకుడు వివి రమణమూర్తి హాజరై జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. గౌరవ అతిధులుగా వి.నాంచరయ్య , వి.శ్రీమన్నారాయణ, శివలరఘురాం, కె.బ్రహ్మాజీ హాజరయ్యారు. అతిధులు మాట్లాడుతూ 1989లో స్వర్గీయ కొసనా స్థాపించిన స్వరంజనీ లలిత సంగీత సాంస్కృతిక సంస్థ స్థాపించి లలిత సంగీత అభివృద్ధికి ఎనలేని కృషిచేసారని కొనియాడారు. వారి అనంతరం ప్రస్తుత కార్యవర్గ సభ్యులు, సంస్థ గాయనీ, గాయకులు లలిత సంగీత సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ఇంత చక్కని రీతిలో వార్షికోత్సం జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. ఈకార్యక్రమంలో గాయనీ, యకులు లతారాములు, పివి పద్మిని, కోరుకొండరంగారావు, మురవడ లక్ష్మ ఎంవిఆర్ నాగేశ్వరరావు, దుర్గాప్రసన్న, కోరుకొండ లీలాకుమారి, మాధవి, జగదీష్, ఆత్రేయ, రాధాకృష్ణ, కుసుమ మొగిలి, జివిత్రినాధ్ తదితర గాయనీ గాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చసిన సంగీత అభిమానులకు ఉపాధ్యక్షురాలు ఎం లక్ష్మి వందనసమర్పణ చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## చంద్రబాబుపై అక్రమ కేసులు కొట్టివేయాలని 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు

జగదాంబ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



జివిఎంసి 33వవార్డులో ఉన్న బలిగిరి వేకటేశ్వరస్వామి ఆలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండిబాబ్జి ఆదేశాల మేరకు విశాఖ టిడిపి పార్లమెంట్‌పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, 33వవార్డు క్లస్టర్ ఇన్‌చార్జి, టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజికవర్గం సాధికారక సమితి సభ్యురాలు తిరుమలదేవి చక్రవర్తి ఆధ్వర్యంలో నారా చంద్రబాబునాయుడుపై బనాయించిన అక్రమ కేసులు త్వరగా కొట్టివేయాలని, చంద్రబాబు గోత్రమైన పునుగునోళ్ళ గోత్రంతో స్వామి వారికి వార్డు నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవంతుడు నారాచంద్రబాబునాయుడికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నివ్వాలని కోరుతూ 101 కొబ్బరికాయలు కొట్టి పూజలుచేసారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్లు, బూత్ బిఎల్‌ఒలు, గందాసత్య, సింగంపల్లి మాధవి, పట్నూరు మీనాక్షి, ఎల్.దుర్గా, జి.రాణి, సిహెచ్ వెన్నెల, పావని, పి.గౌరి, ఎం.స్వాతి, పి.లక్ష్మి, గంగా, రజిని, యశోద, భరత్‌కుమార్, నాగేశ్వరరావు, పి.వెకటఅప్పారావు, స్.శంకర్రావు, .దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి యజమాన్య పాఠశాలల్లో ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలి



జగదాంబ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని యాజమాన్య పాఠశాలల్లోను విద్యార్థుల హక్కుల పరిరక్షణ, సంక్షేమంలో భాగంగా ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేయాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్సీపిసిఆర్) సభ్యుడు డా.గొండుసీతారాం పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచనల మేరకు ద్వారకానగర్‌లోని రవీంద్రభారతిపాఠశాల ప్రాంగణంలో మంగళవారం విద్యార్థుల ఫిర్యాదుల బాక్సలను ఏర్పాటు చేసి, వీటి ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిధిగా హాజరైన సీతారాం హాజరై ఫిర్యాదు బాక్సలను ప్రారంభించరు. అనంతరం విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం, వార్డుమహిళ సంరక్షణ కార్యదర్శులు సంయుక్తంగా ప్రతి ఫిర్యాదును నిర్ధేశించిన సమయంలోనిశితంగా పరిశీలన చేసి వాటితీవ్రతను బట్టి త్వరితగతిన పరిష్కార మార్గాలను చూడాలని ఆదేశించారు. బాలలకుప్రధానంగా ప్రాచుర్యం పొందిన నాలుగు హక్కులను పరిరక్షించాల్సిన భాధ్యత అన్నిపాఠశాలల యాజమాన్యాపై ఉందన్నారు. సీతమ్మధార మండల విద్యాశాఖాధికారి రామారవు మాట్లాడుతూ ఎస్సీపిసిఆర్ ఆదేశాలమేరకు, రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి అన్ని పాఠశాలల్లో విదార్థుల ఫిర్యాదులు పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. రవీంద్రభారతి పాఠశాల ఛీఫ్ జనరల్ మేనేజర్ జి.వసంత మాట్లాడుతూ ఎస్సీపిసిఆర్ సూచనలతోజిల్లాలోని తమకుచెందిన అన్ని పాఠశాలల శాఖల్లో ఫిర్యాదుల బాక్సలు ఏర్పాటు చేస్తామన్నారు. బాలల హక్కలకు అధిక ప్రాధాన్యనిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాబాలల సంరక్షణాధికారి రమేష్, అర్బన్ చైల్డ్‌డెవలప్‌మెంట్ ప్రోజెక్ట్ అధికరి శ్రీలత, సిఆర్‌ఎంటి.రాధ, వార్డు సచివాలయ అడ్మిన్ భవ్యశ్రీ, స్కూల్ ఎజిఎం జివిఎస్ మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలి

### చంద్రబాబు తప్పు చేశాడు కాబట్టే శిక్ష అనుభవిస్తున్నాడు

### -రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆ గణనాదుని కోరుకున్నట్లు పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. స్థానిక సీతమ్మధార లో వైసీపీ ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జి నెడ్‌క్యాప్ చైర్మన్ కె కె రాజు వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతిని మంత్రి అమర్నాథ్ మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు జైలు నుంచి విడుదల కావాలని వివిధ రాష్ట్రాలు దేశాలలో పూజలు నిర్వహించడం ఆందోళన చేయడం హాస్యస్పందంగా ఉందని అన్నారు. చంద్రబాబు దేశం కోసం ప్రజల కోసం త్యాగాలు చేయలేదని రాష్ట్ర ఖజానాలోని 371కోట్ల రూపాయలను కొట్టేసిన దొంగ అని మంత్రి అమర్నాథ్ వ్యాఖ్యనించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు బాబు నైజం అర్ధమైంది కాబట్టే ఇక్కడ ఆందోళన చేయడం లేదని ఆయన అన్నారు. ఇన్నాళ్లు తప్పులు చేసి తప్పించుకున్న చంద్రబాబు ఇక చట్టం నుంచి తప్పించుకోలేదని తప్పు చేశాడు కాబట్టే న్యాయస్థానాలు ఆయనను జైలుకు పంపించాయని అమర్నాథ్ స్పష్టం చేశారు. ఇక చంద్రబాబుకు బెయిల్ ఇచ్చే విషయంలో న్యాయస్థానంలో నిర్ణయం తీసుకుంటామని అమర్నాథ్ అన్నారు.

## శ్రీ సంపత్ వినాయగర్ ఆలయంలో అన్నసమారాధన



విశాఖపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సిరిపురం లో వేంచేసిన శ్రీ సంపత్ వినాయగర్ ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈనేపథ్యంలో గణనాథునికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గణపతిని రోజుకోక అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఈనేపథ్యంలో వివిధ రకాల ప్రసాదాలను అందజేశారు. నవరాత్రి తొమ్మిది రోజులు పాటు ఆలయంలో భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. మంగళవారం 1000మందికి పైగా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదంని స్వీకరించారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన



జగదాంబ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

శ్రీసంపత్ వినాయకగర్ ఆలయంలో వినాయక చవితి సందర్భంగా తొలిరోజున సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా వేదికపై నాట్య పరిమళ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమి 24 మంద విద్యార్థులుకూచిపూడి నృత్య అంశాలు ప్రదర్శించి అందర్నీ ఆకట్టుకున్నారు. అనంతరం కళాకారులకు దేవాలయం ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ టి.ఆర్ చోళన నాట్యగురువు కె.లిపికారెడ్డిని ఘనంగా సత్కరించి విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందచేసారు. ఈకార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మికవ్తే ఎంవిరాజశేఖర్ వ్యాఖ్యాతగావ్యవహరంచగా, దేవాయం అర్చకులు పి.మోహన్‌స్వామి సిబ్బంది ప్రసాద్, గోవింద్, వేద పండితులు, నాదస్వర కళాకారులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చింతామణి గణపతికి ప్రత్యేక పూజలు



జగదాంబ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

సాథ్నిక రైల్వేన్యూకాలనీ సుబ్బలక్ష్మినగర్‌లో వేంచేసియున్న శ్రీచింతామణి గణపతి దేవాలయంలో వినాయకచవితి సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి అభిషేకం నిర్వహించి సర్వాంగ సుందరంగా అలంకరించి ధూపదీఫ నైవేద్యం మంగళహారతి మంత్రపుష్పం సమర్పించారు .కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఆలయ అధ్యక్షులు సివిఎస్‌ఎల్ రాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, శ్రీను, నానాజీ, యుగంధర్ స్థానికులు పాల్గొన్నారు.

## 20న అక్కినేని నటించిన చిత్ర గీతాలతో సినీ సంగీత విభావరి

జగదాంబ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

20న కళాంజలి సినీ సంగీత సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ సాయంత్రం 6 గంటలకు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంను పురస్కరించుకుని సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నట్లు సంస్థ నిర్వాహకులు చెన్నాతిరుమలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంను పురస్కరించుకుని ఎంవిపి ఉషోదయ కూడలిలో గల కంచర్ల నివాసంలో వర్థమాన సినీ హీరో కంచర్ల ఉపేంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాంజలి సంస్థ అధ్యక్షులు న్యూరోషన్‌లాల్ ఆరె క్రస్టా అధినేత కె.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ 'ఎచటికోయి నీ పయనం' శీర్షికన ఈ సినీ సంగీత విభావరి జరగనుందని తెలిపారు.

## అభివృద్ధి సంక్షేమమే..ముఖ్యమంత్రి జగన్ ప్రధానలక్ష్యం

### -విశాఖ పశ్చిమ వైకాపా సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

జగదాంబ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

అభివృద్ధి సంక్షేమమే ప్రధానలక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నారని విశాఖ పశ్చిమ వైకాపా సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పశ్చిమ విశాఖ పారిశ్రామిక జివిఎంసి 59వ వార్డులో నిర్వహించిన గడప గడపకుమన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ పథకాల అమలు తీరును, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందచేయడంలో దేశానికి జగనన్న ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీసురేష్, వార్డువైకాపా అధ్యక్షుడు పుర్రెసురేష్, స్థానిక నాయకుఉ నానేపల్లి తాతారావు(రమేష్), ట్రేడ్‌యూనియన్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## 20న పలు రైళ్ళు రద్దు

జగదాంబ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

సౌత్ ఈస్ట్రన్ రైల్వే పరిధిలో జరుగుతున్న సమ్మె కారణంగా కొన్ని రైళ్ళ సర్వీస్‌లను రద్దు చేస్తున్నట్టు సీనియర్ డివిజనల్ కమర్షియ్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వేవిజయవాడ డివిజన్ నిర్వాహణా కారణాల వల్ల కింది రైళ్ళను రద్దు చేస్తున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా 20వ తేదిన విజయవాడ నుంచి బయల్దేరనున్న రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ ట్రయిన్ నెంబర్ 12718, అధేవిధంగా 12717 విశాఖపట్నం-విజయవాడ రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు రద్దుచేసినట్టు తెలిపారు.

## రేపు విమ్స్‌లో వైద్యుల పోస్టులకు ఇంటర్వ్యూలు



ఆరిలోవ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (విమ్స్) ఆసుపత్రిలో ఈ నెల 21వ ఖాళీగా ఉన్న 43 సూపర్ స్పెషలిస్టు, జనరల్ స్పెషలిస్టు వైద్యుల పోస్టులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు విమ్స్ డైరెక్టర్ కె. రాంబాబు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సూపర్ స్పెషలిస్టు వైద్యులకు నెలకు రూ. లక్ష 60వేలు, జనరల్ వైద్యులకు రూ. 92వేల జీతం అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వైద్యులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్ ను సంప్రదించాలనికోరారు. ఇంటర్వ్యూలు గురువారం ఉదయం 9 గంటల నుంచి రెండు గంటల వరకూ విమ్స్ ఆసుపత్రి పరిపాలన భవనంలో ఏపి మెడికల్ బోర్డు మంగళగిరి అధికారులు పర్యవేక్షణలోజరగనున్నట్లు తెలిపారు. అభ్యర్థులంతా ఒరిజనల్ సర్టిఫికేట్లుతో హాజరు కావాలన్నారు. ఈ మంచి అవకాశాన్ని ఆసక్తి ఉన్న వారంతా వినియోగించుకోవాలని డైరెక్టర్ రాంబాబు కోరారు.

## లోచలిపట్టులో వినాయక ఉత్సవాలను ప్రారంభించిన పాడేరు పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి



పాడేరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

పాడేరు జిల్లా కేంద్రం లోచలిపుట్టులో వినాయక చవితి ఉత్సవాలను పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గణనాధునికి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి.రమేష్, కొట్టగుల్లి కొండాజీ, కె.సుబ్బలక్ష్మి, కె.చినతల్లి, కె.సత్యవతి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## ప్రత్యామ్నాయ ప్రణాళికలో 80శాతం రాయితీపై విత్తనాలు

### జిల్లావ్యవసాయశాఖాధికారి బిమోహన్‌రావు





నక్కపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో 38శాతం తక్కువ వర్షపాతంతో 30శాతం వరినాట్లు మాత్రమే వేసుకోగలిగామని రైతులు తెలియచేసారు. మంగళవారం గొడ్డిచెర్ల, చినరామభద్రపురం, దేవవరం గ్రామాల్లో క్షేత్ర పర్యటనచేసి గొడ్డిచెర్లలో రైతులతో జిల్లా వ్యవసాయశాఖాధికారి బిమోహన్‌రావు, గ్రామసభ నిర్వహించారు. రైతులకు వివిధసూచనలు చేసారు. ఇలాంటి పరిస్థితులలో రైతులు ప్రత్యామ్నాయ పంటలు, ఆరుతడి పంటలకు అవకాశం ఉన్నచోట వేసుకోవాలన్నారు. ప్రభుత్వనిభంధనల ప్రకారం నీరులేక నారుఎండిపోయిన ఉడుపులు వేసుకోలేకపోయినా ఆయా రైతులుజాబితాను గుర్తించి రాయితీపై ప్రత్యామ్నాయ విత్తనాలు రాగులు, అపరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కరువుగా ప్రకటించాలని రైతులు కోరగా ఈవిషయం అధికారులకు తెలియచేస్థామని అన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్, సర్పంచ్ రమణ, గ్రామవ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించాలని డిమాండ్

పీఎం పాలెం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

నేటికీ అందని జీతాలు నేషనల్ హెల్త్ మిషన్ ఎంప్లాయ్స్ (ఎన్‌హెచ్‌ఎం) రాష్ట్రంలోని నేషనల్ హెల్త్ మిషన్ విభాగంలో సుమారుగా 26,000 మంది పనిచేస్తున్నారని వారికి ఆగస్టు నెల జీతం ఈరోజు అనగా 17వ తేదీ వచ్చిందని ఈనాటికి కూడా జీతాలు అందరిని పరిస్థితి ఉందని రెగ్యులర్ ఉద్యోగిస్తులకేనా అన్ని బాధలు ఉంటాయని ఒకటో తేదీకి జీతాలు నేషనల్ హెల్త్ మిషన్ వైద్య ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకి జీతాలు అందకపోతే ఎలాగా బతుకుతారని ప్రతి నెల ఈఎంఐలతో ఇబ్బంది పడుతున్నామని ప్రతినెలా పెనాల్టీ పడుతున్నాయని ప్రతి నెల ఇంటి అద్దెలు లేటుగా చెల్లించవలసి వస్తుందని ఇంటి ఒనర్స్ ప్రతినెలా ఎలా అయితే మేము మా ఖర్చులు ఎలా నీ ఇంటి ఓనరు ఇబ్బంది పెడుతున్నారని అలాగే పాలు కూరగాయలకు ఖర్చులు ఇతర స్కూలు ఆటోలు చెల్లించవలసిన ఖర్చులు ఫీజులు ఇంత లేట్ అయితే ఉద్యోగస్తులు ఎలాగా ఇబ్బంది పడుతున్నారని ఆలోచించి తోరితిగతి న ఇవ్వాలని ఆలోచన ఉండాలని విశాఖపట్నం జిల్లాలో సుమారుగా ఉమ్మడి జిల్లాతో కలుపుకొని నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు 1500 పైగా ఉన్నారని అందరూ ఈలాట్ ప్రాబ్లమ్స్ తోనే ఇబ్బంది పడుతూ వస్తున్నారని కావున మాకు త్వరగా జీతాలు ఇప్పించవలసిందిగా నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్‌ని కోరుచున్నామని నేషనల్ హెల్త్ మిషన్ విశాఖపట్నం జిల్లా విభాగం యూనియన్ సెక్రటరీ వి.వీరబ్రహ్మం కోరడం జరుగుతుందని తెలిపారు.

## 20న మారికవలస జంక్షన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

20న బుధవారం మధ్యాహ్నం 12 గం.ల నుండి సాయంత్రం 5గం.ల వరకు మారికవలస సబ్ స్టేషన్ నందు గల 11కేవి ఇండస్ట్రియల్ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం మారికవలస జం, మారికవలస గ్రామం, బిస్లరీ వాటర్ కంపెనీ, బోరవానిపాలెం, మారికవల్స జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీ, డంపింగ్ యార్డ్ బోరవానిపాలెం డ్రైవర్స్ కాలనీ, జెకె లేఅవుట్, టోయోటా షోరూమ్, కొత్త పరదేశిపాలెం, పాత పరదేశిపాలెం, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వుండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## ప్రపంచ ఆల్జీమర్స్ డిసీజ్- దినంపై అవగాహన : డా. కుప్పిలి సురేష్‌బాబు

పీఎం పాలెం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



ముసలితనంలో ఎదురయ్యే అనేక శారీరక సమస్యలతో పాటు మరింత ఇబ్బంది పెట్టే భారంగా మార్చే ఒక సమస్య ఈ అల్జీమర్స్ వ్యాధి. సాధారణంగా వయసు పైబడిన కొద్దీ మతిమరుపు సహజము. జనరల్‌గా ఈ మతిమరుపు 65సం.లు దాటిన వారిలో వచ్చును. మెదడు పనితీరులో వచ్చే మార్పుల వలన ఈ మతిమరుపు వచ్చును. కారణములు- వృద్ధాప్యంలో వచ్చే మతిమరుపుకు ఆల్జీమర్స్ డిసీజ్ ప్రధాన కారణము, తలకు దెబ్బలు తగలడం వలన, మెదడు కణాలు దెబ్బతినడం వలన, మెదడులో నీరు పట్టడం వలన, విపరీతమైన ఒత్తిడి వలన, 70 శాతం వరకు వంశపారంపర్యంగా వస్తుంది. సరైన పోషకాహారం తీసుకోలేక పోవడం వలన, అధిక రక్తపోటు వలన, అధిక బరువు వలన మొదలైనవి లక్షణములు ఏమనగా - తరచూ చేసే పనులు మర్చిపోతారు, ఇంటికి త్రోవ మర్చిపోవడం, తన పేరు మర్చిపోవడం, భార్య పిల్లలు పేర్లు మర్చిపోవడం, గుర్తించలేకపోవడం, లెక్కలు వేసే సామర్థ్యం తగ్గుతుంది, ఆకలి, దాహము అనేవి తెలియవు, ఎక్కడబడితే అక్కడ మల మూత్ర నియంత్రణ లేక విసర్జించడం, ఇప్పుడు జరిగిన సంఘటన మర్చిపోవడం, పాత సంఘటనలు గుర్తు ఉండడం, కళ్ళద్దాలు, బైక్ తాళాలు ఎక్కడ పెట్టారో మర్చిపోవడం, చెప్పిందే పదేపదే చెప్పడం, వ్యక్తిత్వము మరియు ప్రవర్తనలో లోపాలు నడకలో లోపాలు, సామాజిక ప్రవర్తనలో తికమక పడడం, బి12 విటమిన్లు లోపించటం వలన, భయాందోళనకు, గురవుతున్నారు. తీసుకొనవలసిన జాగ్రత్తలు ఏమనగా -తలకు గాయాలు తగలకుండా చూసుకోవాలి, మెదడుకు పదును పెట్టే పనులు చేయాలి అనగా క్యారం బోర్డు, చదరంగం ఆటను ఆడడము ,ఒత్తిడికి దూరంగా ఉండాలి, రక్తపోటును, మధుమేహం అదుపులో ఉంచుకోవాలి, కేవలం మతిమరుపు ఉన్నంత మాత్రాన ఈ వ్యాధిని నిర్ధారించే లేము. వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏమనగా -ఎంఆర్ఐ స్కాన్, పెట్ స్కాన్, కొన్ని రకాల రక్త పరీక్షలు, - నివారణ, చికిత్స ఎలా అనగా -వ్యాధిని నివారించడానికి గాని తగ్గించడానికి గాని ఎటువంటి శాశ్వత చికిత్స లేదు. తాత్కాలిక ఉపశమనం కొరకు వ్యాధి తీవ్రతను తగ్గించుటకు కొన్ని మందులు ఉన్నాయి. ప్రారంభంలోనే గుర్తించి వైద్యున్ని సంప్రదిస్తే కొంతవరకు తగ్గుతుంది, ఈ వ్యాధికి కచ్చితమైన కారణం ఇంతవరకు తెలియ లేదు. పై విధంగా ప్రపంచ అల్జీమర్స్ దినంపై అవగాహనను, ది ఏపిఐ అసోసియేషన్ ఆఫ్ ఇండియా - కన్వీనర్- విశాఖ శాఖ - సామాజిక ప్రజా వైద్యులు - డా. కుప్పిలి సురేష్ బాబు తెలిపారు.

## 20న జనసేన పార్టీ రైతు మద్దతు యాత్ర

చోడవరం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి పివిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో చోడవరం షుగర్ కర్మాగారం పరిధి నందలి చోడవరం నియోజవర్గంలో గల 8 కాటాల పరిధిలో గల చెరుకు రైతుల సమస్యల పరిష్కారానికి తేదీ 20న జనసేన పార్టీ రైతు మద్దతు యాత్ర నిర్వహించబడునని 2022-23 సంవత్సరం నందు రైతులకు బకాయి ఉన్న 7 కోట్లను వెంటనే చెల్లించాలని టన్నుకు 3500 కనీస మద్దతు ధర ప్రకటించాలని చెరకు సరఫరా చేసిన రైతులకు 15 రోజులకు ఒకసారి పేమెంట్లు చెల్లించాలని చెరుకు విత్తనాలు, ఎరువులు ఉచితంగా పంపిణీ చేయాలని కాటాల వద్ద రైతులతో సమావేశం సమయం 20న ఉదయం 7గం.కు రోలుగుంట కాటా ఉదయం 8గం.కు జె.నాయుడుపాలెం కాటా ఉదయం 10గం.కు రావికమతం కాటా ఉదయం 11గం.కు చినపాచిల కాటా మధ్యాహ్నం 12 గం.కు తట్టబంద కాటా, మధ్యాహ్నం 1గం.కు వడ్డాది కాటా మధ్యాహ్నం 3గం.కు బుచ్చయ్య పేట కాటా సాయంత్రం 4 గం.కు పిఎస్ పేట కాటా నిర్వహించబడునని ఈ కార్యక్రమంలో మన పార్టీ నాయకులు మీ కాటాల పరిధిలో గల చెరకు రైతులను సమీకరించి సదరు కాటాల వద్దకు పైన తెలిపిన సమయంలో తీసుకు రావాల్సిందిగా కోరుచున్నామని పివిఎస్ఎన్ రాజు ఇన్‌చార్జి చోడవరం నియోజకవర్గం తెలిపారు.

## జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటాం

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజా వీరసూర్యచంద్ర స్పష్టం చేశారు. మంగళవారం నర్సీపట్నం ఎన్టీఆ హోమ్‌లో నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాల జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ, జనసేన ఎన్నికల పొత్తు శుభరిణామమన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రానున్న ఎన్నికల్లో జనసేన, టీడీపి కలిసి పోటీ చేస్తాయని ఇచ్చిన పిలుపుకు తామంతా మద్దతుగా నిలుస్తామన్నారు. తామంతా ఒకే మాటపై ఉంటామన్నారు. భవిష్యత్లో పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్నా తామంతా కట్టుబడి ఉండి అందుకు తగ్గట్టుగా పని చేస్తామన్నారు. చేస్తామన్నారు. పవన్ కళ్యాణ్ ప్రకటనతో వైసిపి నాయకుల్లో వణుకు మొదలైందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ అంటే భయపడుతున్నారని, అందకే ప్రతి మీటింగ్లో పథకాల కంటే పవన్‌ను విమర్శించడానికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారన్నారు. విమర్శించే కొద్దీ పవన్ కళ్యాణ్ పట్ల ప్రజాధారణ పెరుగుతుందే గానీ తగ్గడం లేదని గుర్తించుకోవాలన్నారు. ప్రజల కోసం నిలిచే నాయకుడిని గుండెల్లో పెట్టుకుంటారని మరోమారు నిరూపితమైందన్నారు. పథకాలు మభ్యపెట్టి ప్రజలను మోసం చేసే రోజులు పోయాయన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి భూస్థాపితం కావడం ఖాయమన్నారు. రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్, ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య, సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, డాక్టర్ నారాయణరావు, నాలుగు మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, జన సైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 22న జగనన్నకు చెబుదాం : తహశీల్దార్ జి.ఆనందరావు

గొలుగొండ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఈనెల 22న మండల పరిషత్‌లో నిర్వహిస్తున్నట్లు తాహసిల్దార్ జి.ఆనందరావు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారం, వినతల స్వీకరణ పాటు మరి ఇతర సమస్యలున్న దరఖాస్తుల ద్వారా తెలియజేసుకోవచ్చని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొనే ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొంటారని అన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఈనెల 22న శుక్రవారం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎప్పటినుంచో ఉన్న వివిధ భూ సమస్యల పై రైతులు తమ అర్జీలను సమర్పించుకోవచ్చని తెలియజేశారు. అన్ని శాఖల అధికారులు రెవెన్యూ సిబ్బంది విధిగా హాజరవుతారని తహశీల్దార్ ఆనందరావు తెలిపారు.

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### గణనాథున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని అరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ ఆకాంక్షించారు. మంగళవారం అరకులోయలో శ్రీ గణేష్ మహోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక మండపాలు వద్దకు ఎమ్మెల్యే తమ బృందంతో కలిసి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో తమ కుటుంబాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ప్రజలు మంచి ఉద్దేశంతో చేపట్టే అన్ని కార్యక్రమాలు ఎటువంటి విఘ్నాలు లేకుండా గణనాథుడు విజయవంతం చేయాలని కోరారు. గణేష్ మహోత్సవాలను ఆయా కమిటీలు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, స్వామి వారి నిమర్జనం కార్యక్రమాలు పోలీసుల అనుమతితో నిర్వహించాలన్నారు. గిరిజన ప్రాంతం అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా ప్రణాళికలు తయారుచేసి పథకాలను అమలుపరుస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు పి ప్రణీత్, జగదీష్ పాత్రో, సురేష్ పాత్రో, కాపుగంటి సాకేత్, చంటి, రాజు, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు ప్రారంభం

గొలుగొండ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

మొదటి రోజు రెట్టించిన ఉత్సాహంతో పూజలు అణుపు ఉత్సవం వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తిశ్రద్ధలతో గ్రామ గ్రామాన వీధులు వెంట, ప్రధాన కూడలిలో గణేష్ విగ్రహాలను నిలిపి ఘనంగా పూజలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో పెద్దలు పిల్లలు వేరువేరుగా విగ్రహాలను నిలిపి భక్తిశ్రద్ధలతో గణేష్ పూజలు నిర్వహించి ఘనంగా కానుకలు సమర్పించారు. ఒక్కరోజు ఉత్సవాలు నిర్వహించిన గ్రామాల్లో భారీ అన్నసంతర్పణలు ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదంగా అందజేశారు. ఇక ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజలు, యువత ఉత్సాహం ఉల్లాసంగా సాగాయి. ప్రతి కార్యక్రమంలో మొదట బొజ్జ గణపయ్యను తలుచుకుని పూజ నిర్వహించి కార్యక్రమం ప్రారంభిస్తారు. అలాంటిది గణేష్ ఉత్సవమే ప్రారంభం కావడంతో యువతలో రెట్టించిన ఉత్సాహం కనిపించింది. తమ ఊర్లో ఎంతో ఘనంగా తమ ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలు పక్క గ్రామాలు కూడా ఆకర్షించే విధంగా మొదట రోజు పూజలు పూజలు సాగాయి.ఉత్సవాలలో మొదటి రోజు అనుపు కార్యక్రమాలు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఊరేగింపుగా గణేశుని వెంట తరలించి అణుపు నిర్వహించారు. అణుపు కార్యక్రమంలో పెద్దలు ఆధ్వర్యంలో పిల్లలు మహిళలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి గణపతిని ఊరేగింపు నిర్వహించారు. మహిళలు చిడతల భజన, కోలాటం నిర్వహించి వేడుకగా గణేష్‌ని వెంట నడిచారు. ఇటువంటి కార్యక్రమం మరో ఏడాదికి కానీ తమకు అవకాశం రాదని ఉత్సాహంగా ఆయా గ్రామ పెద్దలు పిల్లలు మహిళలు పాల్గొ మొదటి రోజు ఘనంగా ముగించారు. గణేష్‌ని వద్ద ఉంచిన లడ్డూలు పాటలు నిర్వహించి అధిక ధరకు భక్తులు దక్కించుకున్నారు. యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు పిల్లలు, మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వైసీపీ కుటుంబాలు

హుకుంపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని తడిగిరి పంచాయతీ కొండచీడిపుట్టు గ్రామానికి చెందిన 30 వైసిపి కుటుంబాలు ఏపీ ఆదివాసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చైర్‌పర్సన్ పాచిపెంట శాంతకుమారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. సాధారంగా స్వాగతం పలికి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో వైసిపి పార్టీలు కలిసి నిత్యవసర ధరలు భారీగా పెంచిందని అలాగే మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి మహిళలపై జరిగిన దాడి చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మరియు రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీతోనే గిరిజన హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు జరుగుతుందని బిజెపి పార్టీతొ జత కలిసిన వైసిపి టిడిపి జనసేన పార్టీలతో ఆదివాసులు హక్కులు చట్టాలకు భారీ నష్టం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆదివాసులు మేలుకోవాలని వైసిపి పార్టీ వైరస్ నుండి వీడి కాంగ్రెస్ పార్టీకి రావాలని ఆదివాసులకు ఆమే పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వం వలన ఆదివాసీలకు ఒరిగేదేమీ లేదని ప్రజా సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా పాలకుల సైతం ఆదివాసులు విస్మరిస్తున్నారని అందువలన వారి విధివిధానాలలో విసుకు చెంది కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి హుకుంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వంతల రామకృష్ణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సిధరి రాధా లక్ష్మి, దుంబ్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తడబారికి భీమారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీధరి మంగరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 4000 లీటర్లు బెల్లపు పులుపు ధ్వంసం

హుకుంపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని తీగల వలస పంచాయితీ రాతులు పుట్టు గ్రామ సమీపాన గల కొండ గడ్డ వద్ద తయారీకి నిలువచేసిన సారాపులు సుమారు 4000 లీటర్లు బెల్లపూ పులుపును మంగళవారం ధ్వంసం చేసామని ప్రొబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ ఏ.సంతోష్ విలేకరులకు పంపిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు సారబట్టీలలో తయారు చేస్తున్నట్టు సమాచారం అందిందని అప్పుడే దాడులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ దాడులలో సారా తయారీకి ఉపయోగించే కంచు సామాగ్రి అల్యూమినియం గిన్నెలు కూడా ధ్వంసం చేసామన్నారు. సారా తయారీ దారులను త్వరలో గుర్తించి వారిని పట్టుకుంటామని ఆయన తెలిపారు. మండలంలో ఎక్కడైనా సారా తయారు చేస్తున్నట్టు తమకు తెలియజేసినట్లయితే తప్పకుండా వారిని పట్టుకుంటామని అలాగే సారావలన అధిక నష్టాలు ఉన్నాయని, కొంతమంది గిరిజనులు సారాకు బానిసై మరణిస్తున్నట్టు ఆయన తెలిపారు. సారా మహమ్మారిని తరిమి కొట్టాలంటే ప్రతి ఒక్కరు తమకు సహకరించాలని ఆయన కోరారు. ఎక్సైజ్ ఎస్ఐ, టి సురేష్ కుమార్, నాయుడు బాబు, కే రామకృష్ణ, ఈసీ జిపి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాట్నాలపాలెంలో దళిత ప్రతినిధుల గర్జన పోస్టర్ ఆవిష్కరణ

### అట్రాసిటీ చట్టంలో 41ఏ నోటీసును రద్దు చెయ్యాలి -జై భారత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మూర్తి

కోటవురట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



కోటవురట్ల మండలం రాట్నాలపాలెం గ్రామంలో అట్రాసిటీ చట్టంలో 41ఏ నోటీసును రద్దు చేయాలని జై భారత్ ఎస్సి పోరాటవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు మైలపల్లి త్రిమూర్తులు అన్నారు. మంగళవారం రాట్నాల పాలెంలోని అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ విగ్రహాల వద్ద నర్సీపట్నంలో 23న జరగనున్న దళిత ప్రతినిధుల గర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో (డిఎస్‌పి) దళిత సేవా పరిరక్షణ జిల్లా అధ్యక్షులు యాదగిరి దాసు, డీకేఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు చిట్ల చలపతి, జై భారత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడాల వెంకటరమణ, జైభారత్ ఎస్‌సి పోరాటావేదిక రాష్ట్రకార్యదర్శి బోడపాటి రవికుమార్, దళితనాయకులు అప్పలరాజు, నడింపల్లి నూకరాజు, బుకా దాసు, మాజీ సర్పంచ్ మాణిక్యం, కమిటీ సభ్యులు కన్న, నాని, చంటి పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడల్లోసత్తా చాటిన పాములవాక విద్యార్థులు

కోటవురట్ల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



కోటవురట్ల మండలం పాములవాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడల్లో తమ సత్తాను చాటి నియోజకవర్గ స్థాయి క్రీడలకు వాలీబాల్, కబాడీ, కోకో, షటిల్, బాల్ బ్యాడ్మింటన్, త్రోబాల్ క్రీడలకు అండర్ 14 అండ్ అండర్ 17 బాలురు, బాలికలు సుమారు 40 మంది విద్యార్థులు సెలెక్ట్ అయ్యారని ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వి.అచ్యుతరావు తెలిపారు. వీరిని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ లక్ష్మీనారాయణ విద్యార్థులు మరింతగా రాణించి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు శ్రీను బాబు, మాజీ ఎంపీపీ సాయిబాబా, సర్పంచ్ సత్యవతి, కమిటీ చైర్మన్ ఈశ్వరరావు విద్యార్థులను అభినందించారు.

## కోటవురట్లలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

### -కార్యక్రమంలో పాల్గొన్న మండల అధికారులు

కోటవురట్ల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



కోటవురట్లలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య సిబ్బంది తో పాటు మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు మంగళవారం కోటవుట్ల గ్రామ సచివాలయ పరిధిలో ఆరోగ్య తనిఖీలు ముమ్మరం చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రజలలో అవగాహన కల్పించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి చేసిన సర్వేను అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అవసరమైన వారికి టెస్టులు చేసి కన్సల్టేషన్ అవసరం ఉంటుందో వారిని డాక్టర్ వద్దకు తీసుకెళ్తామని తెలిపారు. స్థానిక ఎంపీడీవో కాశీ విశ్వనాథ రావు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎవరికైనా అనారోగ్యంగా ఉన్నట్లయితే తమ పరిధిలో ఉన్న వాలంటీర్లను లేదా ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి మెరుగైన వైద్యం కోసం వారిద్వారా డాక్టర్లు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కనబడుట లేదు

కోటవురట్ల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



కోటవురట్ల మండలం అన్నవరం గ్రామానికి చెందిన కరణం శ్రీనివాసు, తండ్రి రమణ 29సం.లు టెంట్ హౌస్లో పనిచేస్తాడని, రంగు చామనఛాయ, ఎత్తు ఐదున్నర అడుగులు ఉంటాడని, నేవీ బ్లూ కలర్ చొక్కా లైట్ బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉండి ఈనెల 5 తేదీన అన్నవరం గ్రామం నుండి తప్పిపోయినట్లు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై నారాయణరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇతని ఆచూకీ తెలిసినట్లయితే ఈ క్రింది నంబర్లకు తెలియజేయాల్సిందిగా స్థానిక ఎస్సై నారాయణరావు తెలియజేశారు.

## ఎంపీ మాధవి సొంత నిధులతో 26మంది వైసీపీ నాయకుల ఢిల్లీ పర్యటన

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



అరుకు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 26 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలను అరుకు ఎంపీ గొడ్డేటి మాధవి తన సొంత నిధులతో ఢిల్లీ పర్యటనకు సోమవారం బయలుదేరి ప్రయాణమయ్యారు. ఎంపీ మాధవి ఆధ్వర్యంలో ఢిల్లీలో పలువురు నాయకులను కలిసే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. పార్లమెంట్ తదితర ప్రాంతాలను సందర్శించి తిరుగు ప్రయాణమవుతారు. ఈ సందర్భంగా దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ మాట్లాడుతూ ఒక సామాన్య గిరిజనుడు ఢిల్లీ వెళ్లాలంటే ఎన్నో వ్యయ ప్రయాసలు పడాలని ఢిల్లీని చూసే పరిస్థితి లేని సామాన్య కార్యకర్తలు నాయకులను ఎంపీ మాధవి తన సొంత ఖర్చులతో ఢిల్లీ తీసుకు వెళ్ళటం అభినందనీయమని, వైసిపి నాయకులు కార్యకర్తలు తరఫున ఎంపీకు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ రహదారి గుత్తేదారుల నిర్వాకం

### రహదారి నిర్మాణ పనుల్లో రెండున్నర కిలోమీటర్ల త్రాగునీటి పైపులు ధ్వంసం

### -గుక్కెడు నీటి కోసం అల్లాడిపోతున్న జనం -పట్టించుకోని అధికార యంత్రాంగం

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



జాతీయ రహదారుల నిర్మాణాలతో గిరిజన ప్రాంత ప్రజలకు ప్రయాణ సదుపాయం సులభతరం అయినప్పటికీ రహదారుల నిర్మాణంతో కొన్ని గ్రామాలలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి నిర్మాణ పనుల్లో గుత్తేదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మట్టిని తవ్వుతున్నప్పుడు ఇష్టానుసారంగా త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన పైపులను ధ్వంసం చేస్తుండడంతో కొన్ని గ్రామాలలో త్రాగడానికి గుక్కెడు త్రాగునీరు కరువైన పరిస్థితి ఏర్పడింది. పెదవలస పంచాయితీ పరిధిలో రంపుల చెరువు వీధి, కొత్తవీధి గ్రామాలలో త్రాగు నీటి కోసం ఏర్పాటు చేసుకున్న సుమారు రెండున్నర కిలోమీటర్ల మేర త్రాగునీటి పైపు పూర్తిగా ధ్వంసం కావడంతో త్రాగునీటి కోసం తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నామని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు, జాతీయ రహదారి నిర్మాణ గుత్తేదారులకు పలుమార్లు తమ సమస్యను తెలియజేసినప్పటికీ బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ సమస్య పరిష్కా రానికి చొరవ చూపడం లేదని పెదవలస సర్పంచ్ వంశీకృష్ణ తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు స్పందించి రెండు గ్రామాలలో ఉన్నటువంటి త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టా లని కోరుతున్నారు. సమస్య పరిష్కారం కాకపోతే రహదారుల నిర్మాణాన్ని అడ్డుకొని రోడ్డుపై బైఠాయి స్తామని హెచ్చరించారు.

## గుమ్మిరేవుల గ్రామంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు

### పశువులు మేకలను పరిశీలించి వ్యాధి నిరోధక టీకాల ఇంజక్షన్లు చేసిన పశు వైద్య సిబ్బంది

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



మండలంలో గుమ్మిరేవుల పంచాయితీ గుమ్మురేవుల గ్రామంలో పశు వైద్యులు వి.రాజశేఖర్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వింత వ్యాధులతో పశువులు మృతి చెందుతున్నాయని పలు పత్రికలలో వచ్చిన కథనాల మేరకు స్పందించిన పశు వైద్య శాఖ అధికారులు వైద్య శిబిరం ఏర్పాటు చేసి వింత వ్యాధులు ప్రబలి అనారోగ్యంతో ఉన్నటువంటి పశువులను మేకలను గుర్తించి వ్యాధి నిరోధక టీకాలు వేసి మందు లను అందించారు. పశుపోషణ, వ్యాధుల నివారణ గురించి అవగాహన కల్పించారు. 1962 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్ ప్రతిరోజు ఫీల్డ్ విసిట్ చేయటం జరుగుతుందని కానీ వారికి బిఎల్ఓ డ్యూటీలు వేయటం వల్ల పశువులను సరిగ్గా పరిశీలించలేక పోతున్నారని తెలిపారు. పశువులకు ఏర్పడిన వ్యాధి ఏర్పడిన పుండ్లు లంపి వ్యాధి కాదని తెలిపారు.

## యండపల్లి వలసలో ఘనంగా విశ్వకర్మ భగవాన్ ఊరేగింపు

అరకులోయ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



అరకులోయ మండలం యండపల్లి వలస రైల్వే స్టేషన్ పరిధిలో గల సిగ్నల్, టెలికామ్ రైల్వే కార్మికులు ఏర్పాటు చేసిన విశ్వ ఖర్మ భగవాన్‌ను మంగళవారం నిమజ్జన కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు ఊరేగింపును ఘనంగా చేపట్టారు. దీనిలో భాగంగా మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకొని నిమజ్జనానికి తరలి వెళుతున్న స్వామి వారిని రైల్వే కార్మికులు అంగరంగ వైభవంగా నృత్యాలతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిబంది జెఇ అప్పారావు, మోహన్ రావు, సుబ్బారావు, సతీష్ దేముడు రాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు కార్లలో రెండు వేర్వేరు కేసుల్లో 400 కేజీల గంజాయి పట్టివేత



మోతుగూడెం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త

మోతుగూడెం పోలీసులు సుకుమామిడి అటవీప్రాంతం నుండి తరలిస్తున్న 400 కేజిల గంజాయిని గొందుగూడెం రహదారి వద్ద పట్టుకున్నారు. ఎస్సై గోపాలరావు తెలిపిన వివరాల ప్రకారంగా తెలంగాణ రాష్ట్రంలో వున్నా కామారెడ్డికి రెండు కార్లలో 200 కేజల గంజాయిని తరలిస్తున్న సలావత్ రెడ్డి గోల్కొండ శ్రీకాంత్ విస్లవత్ సురేష్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా ఒడిస్సా రాష్ట్రంలో కొనుగోలు చేసినట్లు తెలిపారన్నారు. వారు ప్రస్తుతం పరారిలో వున్నారని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామన్నారు. మరో 200 కేజిలు తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాకు తరలిస్తున్న అపావత్ రమేష్ జోతుసురేష్, చింతూరు మండలం సుకుమామిడి గ్రామానికి చెందిన బందం పోతురాజు దగ్గర కొనుగోలు చేసితరలిస్తున్నట్లు తెలిపారు. సుమారు రూ.20 లక్షల విలువ ఉంటుందన్నారు. ముద్దాయిలను కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు.

## చంద్రబాబును అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య

ములగాడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 9వ రోజు మంగళవారం విశాఖ పట్నం పశ్చిమ నియోజవర్గం శాసనసభ్యులు గణబాబు ఆదే శాల మేరకు 62వ అధ్యక్షులు మజ్జిమాలి నాయుడు ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి. మజ్జి మాలినాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయట పడతారని, రానున్న ఎన్నికల్లో తెదేపాదే విజయమని, చంద్రబాబు నాయుడే ముఖ్య మంత్రి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా నాయకులు నిలాపు జోగి, సన్యాసిరావు, నర్సింగరావు, అప్పన్న, కోరుబిల్లి రాము, హరిహర రాజు, సేనాపతి రాము, చంద్రశేఖర్, దుర్గ, చైతన్య, సూరిబాబు, కోటి, దిలీప్ మహిళలు లక్ష్మి, రమణమ్మ, దీప, మహాలక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో చంద్రబాబు ఎలాంటి అక్రమాలు చేయలేదు

### టిడిపి సీనియర్ లీడర్ సనపల కీర్తి



మాధవధార, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో చంద్రబాబు ఎలాంటి అక్రమాలు చేయలేదని 51వ వార్డు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సనపల కీర్తి పేర్కొన్నారు. సోమవారం వినాయక చవితి సందర్భంగా సీతాన గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన 18 అడుగుల వినాయకుని విగ్రహాన్ని చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ప్లే కార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ చంద్రబాబుపై కేసు పెట్టి జైలుకు పంపించాలనే లక్ష్యంతోనే వాస్తవాలు కళ్ల ఎదుట కనిపిస్తున్న వాటిని పక్కకు తోసేసారని ఆయన ఆరోపించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పనితీరును ప్రజలు పరిశీలిస్తున్నారని ఆయన అన్నారు. అత్యంత విలువైన యంత్రాలు, ల్యాబ్లు, కంప్యూటర్లు ఉపయోగించి విద్యార్థులకు శిక్షణ ఇచ్చిందంతా నిజమని వీటిని అన్నిటినీ విస్మరించి నిధులు మరిలాయ అంటూ అడ్డగోలు ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్ర ఆవేదనను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జాన్, షణ్ముఖరావు, వసంతరావు, మధుసూదన్, హరికృష్ణ స్వామి, శ్రీనివాస్ రావు, బి. లలితా కుమారి, పి.లలితా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను దర్శించుకున్న రొయ్యి వెంకట రమణ

మాధవధార, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



ప్రథమ పూజితుడు, ఆది దేవుడైనటువంటి శ్రీ శ్రీ శ్రీ బొజ్జ గణపయ్య నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా 51వ వార్డులో ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని 51వ వార్డ్ కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ ముందుగా గాంధీనగర్-2 హరి హర క్షేత్ర యువసేన సేవా సంఘం వారి ఆధ్వర్యంలో, గాంధీ నగర్ ఆదిఆంధ్ర సేవా సంఘం వారి ఆధ్వర్యంలో, అంబేద్కర్ కాలనీ టీనేజర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో, శంకర్ నగర్ యంగ్ టైగర్ బాయ్స్ ఉమేష్, అప్పలనాయుడుఆధ్వర్యంలో వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ వుడా కోటర్స్ వెనుక వీధి వారి ఆధ్వర్యంలో ప్రతి ఒక్క వినాయకుడు మండపములను దర్శించుకున్నారు.



## సీతంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు-2023

మాధవధార, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ కమీషనర్, జిల్లా కలెక్టర్ వారి ఆదేశముల మేరకు విజయనగరం జిల్లాలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు (సాంస్కృతిక పోటీలు) 21న సీతం ఇంజనీరింగ్ కళాశాల, గాజుల రేగ, విజయ నగరం నందు నిర్వహించబడును. ఈ యువజనోత్సవాలలో భాగంగా సాంస్కృతిక విభాగంలో జానపద నృత్యాలు (బృందం), జానపద గీతాలు (బృందం), జానపద నృత్యాలు (సోలో), జానపద గీతాలు (సోలో), జీవిత నైపుణ్య విభాగంలో స్టోరీ రైటింగ్(సోలో), పోస్టర్ మేకింగ్ (సోలో), డిక్లమేషన్ (ప్రకటన) (సోలో), ఫోటోగ్రఫి (సోలో), వన్ మినిట్, పర్యావరణ పరిరక్షణపై (సోలో), యువకృతి, యువ వ్యాపారవేత్తలు (బృందం), డిజిటల్ ఇండియా (సోలో), సైన్సు అండ్ టెక్నాలజీ, ఆరోగ్యము మరియు శరీర దృఢత్వము విభాగములో యోగా ప్రదర్శన (బృందం), ఫుడ్ ఫెస్టివల్ (మిల్లెట్స్) పోటీలు నిర్వహించబడును. ఈ పోటీలలో 15-29సం. మధ్య వయస్సున్న యువతీయువకులు పాల్గొనవచ్చును. జిల్లా స్థాయిలో ప్రధ మ స్థానం సాధించిన వారు రాష్ట్రస్థాయి యువజనోత్సవాలలో పాల్గొందురు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారు జాతీయస్థాయి యువజనోత్సవాలలో పాల్గొందురు. జిల్లా స్థాయి యువజ నోత్సవాలలో పాల్గొనదలచినవారు సీతం కళాశాల ఎమ్.బి.ఎ. విభాఘాదిపతి డాక్టర్ ఎస్. వారుధిని, టి. రమణకు 20 సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తు పంపవలసినదిగా తెలియజేయడమైనది. దరఖాస్తులు అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారుల కార్యాలయముల వద్ద అందు బాటులో కలవు. పోటీలను సందర్శించుటకు అందరూ ఆహ్వానితులే. పోటీలలో పాల్గొనే అభ్యర్థులు పేర్లు, ఇతర వివరములు నమోదు చేసుకొనవలెనని బి.రామగోపాల్, ముఖ్యకార్య నిర్వహణాధికారి, సెట్విజ్, విజయనగరం వారు కోరితున్నారు.

## అమెరికా పర్యటనకు సమాయత్తం అవుతున్న దాసరి శ్రీనివాస్..

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

అమెరికా పర్యటనకు సమాయత్తం అవుతున్న ఉత్తరాంధ్ర హెచ్చరీస్ అసోసియేషన్ ఛైర్మన్, పవన్ హెచ్చరీస్ అధినేత దాసరి శ్రీనివాస్‌కి ప్రయాణం జయప్రదం కలగాలని కోరుకుంటున్నామని సర్పంచ్ దొరబాబు, లెక్కల నాయుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ గణపతిని దర్శించుకున్న....

7వ పేజీ తరువాయి..

కర్ణం రెడ్డి నర్సింగరావు దంపతలు తొలిపూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు చవితి ఉత్సవాలలో భాగంగా నిర్వాహకులు ఎత్తైన విగ్రహాన్ని అతిసుందరంగా నిర్మించి భక్తులకు సందర్శనార్ధం ఏర్పాటు చేసి గాజువాక విశాఖకు మంచి గుర్తింపును తీసుకురావడం అభినందనీయమని మావూరి వెంకటరమణ, కెఎన్ ఆర్లు పేర్కొన్నారు. 108వన మూలికలతో పవిత్రగంగానదులు మట్టితో పర్యావరణహితంగా 112 అడుగుల ఎత్తున్న విగ్రహాన్ని ఏర్పాటు చేసామని చవితి ఉత్సవాలను 21రోజులపాటు శాస్త్రోక్తంగా వేదపండితల పర్యవేక్షణలో హోమాలు ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నట్లు అలాగే భక్తులకు ఎటువంటి అసౌర్యం కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేశామని భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఉత్సవ కమిటీ ఛైర్మన్ బచ్చుల త్రిమూర్తులు కోరారు. అక్టోబర్ 8వ తేదీన శాస్త్రోక్తంగ నిమజ్జనం కార్యక్రమం చేయనున్నట్లు నిర్వాహకుల తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అవినీతి, వెన్నుపోట్లకు....

7వ పేజీ తరువాయి..

వస్తోందన్నారు. చంద్రబాబు జైల్లో కూర్చొని విజన్ 2047 గురించి ఆలోచిస్తున్నారని, జాతీయనేతలకు ధన్యావాదాలు చెప్పుకుంటున్నారని ఆ పార్టీ నేత యనమల రామకృష్ణచెప్పుకోవడం విడ్డూరంగా నూ, వింతగానూ ఉందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకమన్నారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో కనీసం 33 శాతం మహిళాలే ఉండేలా మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించినందకు పీఎం నరేంద్ర మోదీ సారథ్యంలోనే కేంద్ర మంత్రి వర్గ సభ్యులకు ధన్యావాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ బిల్లుకు మనస్ఫూర్తిగా మద్దతు ఇస్తోందని అన్నారు. దేశ జనాభాలో సగం మందిగా ఉన్న మహిళల రాజకీయ సాధికారతకు ఇది చారిత్రాత్మక అడుగని అన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీలు, మహిళలకు చట్టసభలలో జనాభాకు తగ్గట్టుగా రిజర్వేషన్లు కల్పించాలని, దేశ జనాభాలో 50శాతంపైగా ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు చట్ట సభలలో సరైన ప్రాధాన్యత లేదన్నారు. అసెంబ్లీలో 8శాతం, లోక్‌సభలో 15శాతం మాత్రమే ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ అంశాలన్నీ పరిగణలోకి తీసుకుని దేశంలో మార్పులకు శ్రీకారం చుట్టాలన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మారా ్చలని సంకల్పించుకోవడం విశేషమని, ఈ చారిత్రాత్మక ఘట్టమంలో భాగస్వామినైనందుకు సంతోషిస్తున్నానన్నారు. పార్లమెంట్ భవనాన్ని మారి ్చనప్పటికీ దాని మూలాలకు కట్టుబడి ఉండే కొత్త భారతదేశానికి ఈ నూతన భవనం ప్రతీకని అన్నారు. ప్రధాన ప్రజాస్వామ్య ఆర్థిక వ్యవస్థ కలిగిన పార్లమెంట్‌కు ఇదీ అనువైన భవనమన్నారు.

## 80 అడుగుల రోడ్డు విస్తరణకు ..

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

ఎన్ఎస్టిఎల్ రోడ్డు వంటిళ్ళు హోటల్ వద్ద నుంచి కుమారి ఫంక్షన హాలు వరకు 80అడుగుల రోడ్డు విస్తరణకు ప్లాన్ తో పాటు మార్కింగ్ చేపట్టాలని జివిఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ పట్టణ ప్రణాళికాధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-8పరిధిలోని ఎన్ఎస్టిఎల్ వద్ద ఉన్న వంటిళ్ళు హోటల్ నుంచి కుమారి కళ్యాణ మండపం వెళ్ళు రోడ్డు మార్గాన్ని రత్నగిరి కాలనీ చిన్నముషీరివాడ సుజాతా నగర్ తదితర ప్రాంతాలలో పర ్యటించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్ఎస్టిఎల్ వంటీల్లు వద్ద నుంచి కుమారి ఫంక్షన్ హాల్ వరకు 80అడుగుల రోడ్డు విస్తరణ కు ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. రత్నగిరి కోలనీ వద్ద ఉన్న థీం పార్క్‌ను సందర్శించి పార్కులో మౌలిక వసతులైన వాకింగ్ ట్రాక్, గ్రీనరీ లైటింగ్ త్రాగునీరు వాచ్‌మేన్ గది, మరుగుదొడ్లు ఆఫీసు రూమ్ మొదలైనవి ఈ నెల ఆఖరకు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. చిన్నముసిరివాడ సుజాతా నగర్ పరిసరాలలో పారిశుధ్యం సరిగ నిర్వహించడం లేదని వెంటనే యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులు నిర్వహించాలలని జోనల్ కమిషనర్‌కు ఆదేశించారు. ఈపర్యటనలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు పర్యవేక్ష ఇంజినీర్ రామ్మోహన్‌రావు, కార్యనిర్వాహక ఇంజినీరు రమణబమూర్తి ఉప కార్యానిర్వహాక ఇంజనీరు విజయ్‌కుమార్, డిసిపి పద్మజ, ఎంసిపి జయరాం తదితరలు పాల్గొన్నారు.

## మేము సైతం అని ఎమ్మెల్యే వెలగపూడి సతీమణి సుజన...

7వ పేజీ తరువాయి..

బాబుకి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా సుజన మాట్లాడుతూ చంద్రబాబు అనేక ఐటీ కంపెనీలు తెచ్చి ఎంతో మంది యువతకు ఉద్యోగావకశాలు ఇస్తే ఈ ప్రభుత్వం ఆయనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడి జైలుకి పంపించారు. ఆయన కడిగిన ముత్యంలా బయటకి వస్తారు అని మేము అంతా మనస్సు పూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోడే పట్టాభిరామ్ సతీమణి చోడే పద్మజ, లక్ష్మి శ్రీలక్ష్మీ, హేమ, గిరిజ, శ్రీదేవి, మాధవిలత, దేవి, దీప్తి, అమ్మాజి భవత తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా నిర్వహించాలి

7వ పేజీ తరువాయి..

దేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. రెండు సార్లు నమోదు కాబడిన వాటిని గుర్తించి ఒక పేరును జాబితా నుంచి తొలగించాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం 2024 లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి అందిన ఓటర్లకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులు అన్నింటిని పరిశీలన పూర్తి చేయడం జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. డోర్‌నెంబర్ లేని ఇళ్లలో ఉన్న ఓటర్లకు తనిఖీ చేసి ఓటరు జాబితాలో అడ్రెస్ చేయడం జరిగిందన్నారు. అర్హులైన ఓటర్లను తొలగించి నట్లుగా పొలిటికల్ పార్టీల ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదులు ఆధారంగా తనిఖీలు చేసి తగు చర్యలు తీసుకున్నామన్నారు.తప్పుడా తొలగించిన ఓటర్లు ఉంటే వారి నుంచి ఫారం -6 తీసుకునేవిధంగా చేయడం జరిగిందన్నారు. ఇంటింటి సర్వేలో గుర్తించబడ్డ వారందరి నుంచి సంబంధిత ఫారాలు తీసుకున్నామని అనంతరం తగు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే ఫారం 6, 7, 8, లకు సంబంధించి ఎలాంటిపెండింగ్ లేకుండా పరిశీలన సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇంటింటి ఓటరు సర్వే పూర్తి చేశామని ఆనలాయిన ఎంట్రీలు కూడ పరిశీలన చేస్తున్నామన్నారు. ఈవీయమ్ కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాధన్ ఆర్డీఓ భాష్కర్‌రెడ్డి, హౌసింగ్ పిడి డిప్యూటీ కలెక్టర్లు, ఈఆర్‌ఓ తహాశీల్దార్లు ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## లంకా మైదానంలో కొలువుదీరిన 117 అడుగుల..

7వ పేజీ తరువాయి..

దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంత ఎత్తైన గణపతి విగ్రహాన్ని నెలకొల్పి దేశంలోనే గాజువాకకు మంచి గుర్తింపును తీసుకొచ్చిన నిర్వాహకులను కొనియాడారు. దేవినేరెడ్డి మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందిలేకుండా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఎస్.వి.ఎంటర్‌టైన్మెంట్ సంస్థ ప్రతినిధి కొసిరెడ్డి గణేష్ మాట్లాడుతూ ప్రతీ ఏడాదిలానే ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసామని తెలిపారు. ఈసారి 117అడుగులు ఎత్తున్న అనంత పంచముఖ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసామన్నారు. 21రోజులపాటు ఈ ఉత్సవాలు కొనసాగుతాయని, అనంతరం అక్టోబర్ 8వ తేదీన వేదపండితుల సమక్షంలో నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు. భక్తులు 20న.లలో స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మహిళలు, భక్తులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా వుంటే.....కనీసం 50అడుగులు కూడా ఎత్తు లేని ఈ విగ్రహానికి 117అడుగులంటూ ప్రచారం వెనుక అంతర్యమేమిటి, గాజువాక ప్రజలు పోతుందని భక్తులు గుసగుసలాడుకుంటున్నారు. సుమారు 75లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టినట్లు నిర్వాహకులు పేర్కొనగా ఇంత విరాళం ఎవరుఇచ్చారు, ఎక్కడనుంచి వచ్చింది, ఇది అవాల ధనంగా పేర్కొంటు న్నారు. భక్తి ముసుగులో నిర్వాహకులు దోపిడీకి తెరతీసారని, స్టాల్స్, ఎగ్జిబిషన్ లను ఏర్పాటుచేసి భక్తులను నిలువుదోపిడీకి గురిచేసేందుకు తెర లేపారని, నిర్వాహలోపంతో పొరపాటున జరగరానిది జరిగితే భాధ్యత వహించేవారు అని కొంతమంది స్థానికులు ఆరోపణలను వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు, ఏసీబీ దర్యాప్తు చేసి నిగ్గు తేల్చాలని పలు ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

## చంద్రబాబు నిర్దోషిగా బైటకు రావాలని కోరుకుంటూ వినాయకునికి ప్రత్యేకపూజలు

పాయకరావుపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

టిడిపి జాతీయపార్టీఅధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులకు నిరసన తెలియచేస్తూ ఆయన నిర్దోషిగా బైటకు రావాలని కోరుకుంటూ పాయకరావుపేట పట్టణ శ్రీరామాఖాలవినాయక గుడ్డు ఆటో యూనియన్ అధ్యక్షులు గుల్లాలనాగరాజు ఆధ్వర్యంలో వినాయకచవితి వేడుకలలో భాగంగా విఘ్నేశ్వరునికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పేటమండల టిడిపిపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పట్టణపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, మండలప్రధానకార్యదర్శి కాశీవిశ్వనాధం, జిల్లాఎస్సీసెల్ అధ్యక్షులు విలియంరేరి, మాజీమండలఅధ్యక్షులు చింతకాయల రాంబాబు, వాణిజ్యవిభాగం జూరెడ్డిప్రసాద్, మండల తెలుగుయువత అధ్యక్షులు సారధి గిరిధర్, ముంజులూరిదుర్గాప్రసాద్, వేమూలపూడిఅప్పారావు, లెక్కలగోవిందు, రాజాన ఆది, సూర్యనారాయణచౌదరి,ఆటోయూనియన్ సభ్యులు సెక్రటరి పల్లాశ్రీను, జాయింట్‌సెక్రటరీ పెంకేనాగేశ్వరరావు, టి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం పనులు వేగంగా పూర్తి చేయండి

పాడేరు సెప్టెంబర్19, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వంలో చేపట్టిన పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీర్లు, పాడేరునియోజ వర్గం పరిధిలోని ఎంపిడిఓలు, ఎంపిపిలు, ఎపిటిసిలు, సర్పంచులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా 58పనులు పూర్తి చేసి రూ. 1 కోటి 35 లక్షల బిల్లులు చెల్లించామన్నారు. 119 నులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. నీటి సరఫరా విభాగం పరిధిలో 19 పనులను పూర్తి చేసి రూ.47 లక్షల 65 వేల బిల్లులను చెల్లించామని స్పష్టం చేసారు. గడప గడపకు మన ప్రభుత్వం కింద ప్రతీ పంచాయతీలో రూ.40 లక్షల విలువైన పనులు చేయడం జరుగుతుందన్నారు. మంజూరు చేసిన పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తి చేస్తే వెంటనే బిల్లులు విడదల చేస్తామని చెప్పారు. పనులపై సర్పంచులు నిఘాపెట్టి సకాలంలో పూర్తి చేసే విధంగా తగిన చర్యలు చేపట్టాలన్నారు. రూ.5 లక్షల విలువైన పనులకు నామినేషన్ విధానంలో పనులు చేయాలని చెప్పారు. రూ.5 లక్షల పైబడిన పనులకు టెండర్లు పిలిచి పనులు చేయాలని అన్నారు. బిల్లులు ఎక్కడా ఆపడం లేదని చెప్పారు. బిల్లులు చెల్లింపులులో జాప్యం లేకుండా చెల్లిస్తామన్నారు. ప్రాధాన్యత, ప్రాధాన్యేతర పనులు వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. తాగునీటి పథకాలు వేగంగాపూర్తి చేసి తాగునీటి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. పనులు చేయడానికి బయపడొద్దని బిల్లులు వస్తాయని స్పష్టం చేసారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నియోజక వర్గం పరిధిలో 97 సచివాలయాలలో 85 సచివాల యాలను పూర్తి చేసారని చెప్పారు. మిగిలిన 12 త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అధికారులు మండల సర్వసభ్య సమావేశాలకు హాజరు కావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. భవనాలు లేని పాఠశాలలకు భవన నిర్మాణాలకు, వాలంటీర్ల నియామకాలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, పంచాయతీ రాజ్ ఇఇ టి.కొండయ్య పడాల్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా క్రిష్ణ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం డి.ఇలు, ఎఇఇలు, ఐదు మండలాల పరిధిలో ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## చీడికాడ మండల వైసీపీ పార్టీ అధ్యక్షులుగా రాజబాబు

మాడుగుల,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

చీడికాడ మండలం వరహాపురం గ్రామానికి చెందిన గొల్లవిల్లి రాజబాబును చీడికాడ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమిస్తూ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా తారువలోని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి రాజబాబు కృతజ్ఞతలు తెలిపారు. తనపై సిఎం జగన్ ఉంచిన నమ్మకానికి పూర్తీ స్థాయిలో న్యాయం చేస్తానని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రాజబాబు తెలిపారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ కొండబాబు, చెట్టుపల్లి మాజీ సర్పంచ్ పాతాళం చిన్నం నాయుడు ఉన్నారు.

## హొమియో వైద్యశాల మరమ్మతుకు నిధులు మంజూరు

మాడుగుల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎం కోడూరు గ్రామంలో గల ప్రభుత్వ హొమియో వైద్యశాల మరమ్మతులకు ఆయుష్మాన్ భవ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.385 వేలు మంజూరు చేసినట్టు గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు మంగళవారం తెలిపారు. నిధులతో భవనం మరమ్మతులు ఫర్నిచర్ సౌకర్యం విద్యుత్ సౌకర్యం వంటి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు హిందూ సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అవసరమైతే వాస్తు ప్రకారం కూడా పనులు చేపడతామని ఇందుకు వాస్తు సిద్ధాంతి కూడా పరిశీలించారని చెప్పారు. ప్రభుత్వ హొమియో వైద్య అధికారితో పాటు వైసిపి నాయకులు పడాల అప్పలనాయుడు, సిద్ధాంతి లక్ష్మీనారాయణ శర్మ పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు

మాడుగుల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాడుగుల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఈ నెల పద్దెనిమిది నుంచి ప్రారంభించారు స్థానిక చిన్న కోమటి వీధిలో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా రెండు పూటలా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు సాయంత్రం వాసవి వనిత మర్యాద లలిత సహస్రనామ పారాయణం వాసవి పారాయణం వంటి కార్యక్రమాలను చేపడుతున్నారు. ఉత్సవాలు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## చంద్రబాబు అరెస్టు నిరసనగా సింహగిరిలో మోకాళ్ళ నిరసన

మాడుగుల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పార్టీ పిలుపుమేరకు మంగళవారం మాడుగుల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పివిజి కుమార్ ఆధ్వర్యంలో సింహగిరిలో మోకాళ్ళ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముందు తెలుగుదేశం కార్యకర్తల నాయకులు సింహాచలం వెళ్తుండగా మార్గమధ్యంలో పోలీసులు అడ్డుకొని అదుపులో తీసుకున్నారని విడుదల చేసిన తర్వాత బస్సులో సింహగిరి చేరుకుని స్వామి సన్నిధిలో మోకాళ్లు వేసి నిరసన తెలియజేశామని చంద్రబాబునాయుడు విడుదల చేయాలని కోరుకున్నట్టు పివిజి కుమార్ చెప్పారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీ

మాడుగుల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 20 నుండి 29 తేదీ వరకు జరుగుతున్న బైక్ రాలిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న వి.మాడుగుల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి చేశారు. మంగళవారం దేవరాపల్లిలో దీనికి సంభందించిన పోస్టర్‌ను విడుదల చేసి అనంతరం వారు మాట్లాడారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అమ్మేయాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించిందని.తెలుగు ప్రజలు పోరాడి 32 మంది ప్రాణ త్యాగాలతో, 16 వేల మంది రైతుల 22 వేల ఎకరాల భూత్యాగ ఫలంతో లక్ష మందికి ఉపాధి కల్పిస్తున్న ప్లాంట్‌ను రక్షించుకుని తీరతామని స్టీల్ ప్లాంట్ కార్మికులు,ఈ ప్రాంత ప్రజలు గత 1000 రోజులకు పైగా పోరాడుతున్నారని తెలిపారు అయినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు లేదన్నారు దీనిని అమ్మ నియ్యక పోతే మూసి వేస్తామని పార్ల మెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి బెదిరింపులకు పూనుకుంటున్నారని అన్నారు. ఆలస్యం అవుతున్న కొద్ది ప్రజలు, కార్మికులు నిర్సను తగ్గుతాయని ఉద్యమాన్ని ఆపి వేస్తారని మోడీ ప్రభుత్వం భావించిందని కాని వారి అంచనాలకు భిన్నంగా రెట్టింపు ఉత్సాహంతో, పట్టుదలతో కార్మికులు పోరాడుతున్నారని తెలిపారు. మన రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ఈ పోరాటానికి విశాల మైన మద్దతు లభిస్తోందని అన్నారు. సిపిఎం పార్టీ ఆదినుండి ఈ పోరాటంలో తనవంతు కీలక పాత్ర పోషిస్తోందన్నారు,దీనిలో భాగంగా ఈ నెల 20 నుండి 29 వరకు ఉత్తరాంధ్రలో బైక్ యాత్ర చేపాట్టిందని తెలిపారు. 20న విశాఖ జి విఎంసి స్టీల్ దీక్ష శిబిరం వద్ద యాత్ర ప్రారంభించి 29న కూర్మన్నపాలెం స్టీల్ దీక్షా శిబిరం వద్ద వేలాది మందిలో జరిగే బహిరంగ సభతో ముగుస్తుందని ఉత్త రాంధ్ర ప్రజలు బైక్యాత్రను, బహిరంగ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలోనే అతిపెద్ద పరిశ్రమగా ఉండి రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడం ద్వారానే రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకో గలమని అన్నారు. దీనికి భిన్నంగా రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి,పార్టీలు ఏదో మొక్కుబడిగా కార్మికుల పోరాటంలో తాము ఉన్నామని మోసపుచ్చడం తప్ప నిజాయితీగా కేంద్ర ప్రభుత్వ దుర్మార్గమైన నిర్ణయాన్ని అడ్డుకోవడం లేదన్నారు. అధికార వైసిపి అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులిపేసుకుందని ఇటువంటి పరిస్థితిలలో ప్రజలే స్వచ్ఛందంగా పోరాటానికి సిద్ధం అయ్యి స్టీల్ ప్లాంట్ ను రిక్షించుకోవాలని విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ యాత్ర లో పల్గోనాలని వారు పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో పి బన్ను సన్ని బాబు సూర్యనారాయణ దేముళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం బి.సి. గర్ల్స్ హాస్టల్‌కు బడిబస్సు పునరుద్ధరించాలి

చోడవరం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

చోడవరం మండలం అన్నవరం బీసీ బాలికల వసతగృహానికి బడి బస్సు పునరుద్ధరించాలని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నాయి. మంగళవారం వారు చోడవరం పట్టణంలో ఆందోళన చేపట్టి ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతినిధులు మాట్లాడుతూ ఈ బి.సి. బాలికల వసతి గృహంలో సుమారు 130 మంది విద్యార్థినిలు చదువుతున్నారు. వీరంతా చోడవరం పట్టణంలో ఉన్న గర్ల్స్ హైస్కూల్కు రోజు సుమారు 2 కిలోమీటర్లకు పైగా దూరం నుండి నడుచుకుంటూ రావల్సి వస్తోన్నది. రాను పోను సుమారు 4 నుండి 5 కిలోమీటర్ల దూరం రోజూ నడస్తున్నారు. వీరికి గతంలో బడిబస్సులో స్కూలుకు పిల్లలందరినీ తీసుకువెళ్లి, తీసుకువచ్చేవారు. కరోనా తరువాత బడిబస్సును నిలుపుదల చేశారు. అప్పటి నుండి పిల్లలందరూ రోజు నడిచే వెళుతున్నారు. సాంఘీక సంక్షేమ శాఖ అధికారు లకు, ఆర్టీసీ అధికారులకు ఎన్ని సార్లు విన్న విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు, ప్రభుత్వం జోక్యం చేసుకుని బడిబస్సును వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ హాస్టల్ నందు 3వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యార్థినిలు చదువుతున్నారు. రోజు 4 కి.మీ.కుపైగా పుస్తకాలు బ్యాగులు మోస్తూ విద్యార్థినిలు మెయిన్ రోడ్డు, ఇరుకు రోడ్డుల గుండా రాను పోను 1 గంట 30 నిఎఎలు నడుచుకుంటూ చోడవరం పట్టణం మీదుగా అన్నవరం హాస్టల్కు చేరుకుంటున్నారన్నారు. సాయంత్రం సమయంలో ఈ దారిలో ఆకతాయిలు బెడదతో పాటు మద్యం షాపులు, బార్లు వంటివి ఉండడంతో పిల్లలు భయభ్రాంతులకు గురౌతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆకతాయిల వేధింపులకు గురౌతున్నారన్నారు. మెయిన్ రోడ్డు, ఇరుకురోడ్లు కావడంతో యాక్సిడెంట్లుకు గురౌతున్నారు. ఈ ప్రాంతంలో షుగర్ ఫ్యాక్టరీ ఉండడంతో చెరుకు సీజన్లో ట్రాఫిక్ జామ్‌లతో స్కూల్‌కు సమయానికి చేరుకోలేకపోతున్నారు. పై ఇబ్బందులను గమనించిన తల్లిదండ్రులు సుమారు 40 మంది పిల్లలు టి.సి.లు తీసుకుని వెళ్లిపోయారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థినిల తల్లిదండ్రులు కూడా బడిబస్సు లేకపోతే మా పిల్లలను ఇళ్లకు గానీ, వేరే చోటకు గాని తీసుకువెళ్లిపోతామని రోజూ వస్తున్నారు. రోజు పిల్లలు స్కూల్ కోసం 4,5 కి.మీ. నడిచి రావడంతో నీరసంతో అనారోగ్యం పాలవ్వడం, పుస్తకాలను మోయలేక నడుం నొప్పులు, పాదాల నొప్పులకు గురై కొన్ని రోజులు స్కూల్కు కూడా వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ట్రాఫిక్, ఇతర సమస్యలు ఏర్పడినప్పుడు సమయానికి స్కూలుకి చేరుకోలేక పోతున్నారు. హాస్టల్ విద్యార్థిలందరూ పైన తెలిపిన ఇబ్బందులు లేకుండా, తమ చదువులు కొనసాగించే విధంగా చూడడం అత్యంత అవసరం. విద్యార్థినిలలో ఉన్న అభద్రతా భావం పోగొట్టాలని కోరుతు న్నారు. కాబట్టి గతంలో ఉన్నట్లు బడిబస్సును వెంటనే పునరుద్ధరించాలని కోరుతున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మామిడి రమణ, ఎస్. రమణ, కామేష్, రమేష్, సుందర్, గాయత్రి, బి.మాధురీలత, వర్శిని, వెంకటలక్ష్మి డివైఎఫ్ఐ నాయకులు ఎస్.వి నాయుడు, సీఐటీయూ నాయకులు గూనూరు వరలక్ష్మి, వివి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అందరికి మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించేట్టు జగనన్న సురక్ష ద్వారా తెలియజేద్దాం

### మండల ప్రత్యేకాధికారి త్రినాధరావు



నక్కపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మండలంలో ఉన్న ప్రతి ఒక్కరికి సంపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించేటట్టు దేవుడ్ని అడుగుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేస్తున్న మెడికల్ క్యాంపులు ద్వారా వారికి శాశ్వతంగా పరిష్కారం అయ్యేటట్లు కృషి చేద్దామని మండల ప్రత్యేకాధికారి త్రినాధరావు సూచించారు. మంగళవారం మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో జగనన్న సురక్షపై చర్చించారు. ఈ కార్యక్రమం అందరి భాగస్వామ్యంతో ప్రతి కిందస్థాయి ఉద్యోగి మొదలుకొని అందరూ బాద్యత తీసుకోవాలని, నక్కపల్లి మండలానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం వహించబట్టే ప్రస్తుతం అనారోగ్యం పాలవుతున్నారని, మంచి ఆహార అవాట్లు ఉంటే సంపూర్ణమైన ఆరోగ్యం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ డైరెక్టర్ వీసం రావు కృష్ణ మాట్లాడుతూ ఈ జగనన్న సురక్ష జయప్రదం చేసే విషయంలో గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా చేస్తే మంచిదన్నారు. గొడిచెర్ల సిహెచ్‌సి వైద్యాధికారి మురళీకష్ణా రెడ్డి జగనన్న సురక్షపై చేసే కార్యక్రమాలు 30వతేదిన ఒక్కసారిగా జరిగే మెడికల్ క్యాంపులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఎండివో శ్రీనివాసరావు, ఎవో దెందుకూరి సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్ జీఇ నాగభూషణం, ఎంఇవో నరేష్, ఇవో పివిపి రాజశేఖర్, పలువురు సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## కూరగాయల విత్తనాల పంపిణీ

నక్కపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



సంపూర్ణ ఆరోగ్యం పొందాలంటే పోషక విలువలతో కూడుకున్న ఆహారం తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఐకెపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన వివిధ రకాల కూరగాయాల విత్తనాల ప్యాకెట్లను ఎంపిపి ఏనుగుపల్లి రత్నం రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ప్రత్యేకాధికారి ఎపిఐఐసి ఇడి త్రినాధరావు, తహశీల్దార్ అంబేద్కర్, ఎండివో శ్రీనివాసరావు, ఎవో దెందుకూరి సీతారామరాజు చేతుల మీదుగా రైతులకు అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎపిఎం కె.ఉష్ణాదేవి ఆధ్వర్యంలో ప్యాకెట్లను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి రాజు, ప్రకాష్, అప్పారావు, గీత తదితరులు ఉన్నారు.

## ప్రత్యేకాధికారికి ఘన సత్కారం



నక్కపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

ఆ... ఆసుపత్రి పరిస్థితి చూసి చలించి పోయిన ఆ... అధికారి రోగుల కోసం ఆసుపత్రికి కుర్చీలను సమకూర్చేందుకు ముందుకొచ్చిన ఎపిఐఐసి, ఇడి త్రినాధ రావు మండల ప్రత్యేకాధికారిని రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపిపి ఏనుగుపల్లి రత్నంలు ఘనంగా మంగళవారం సత్కరించారు. త్రినాధరావు గొడిచెర్ల ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చేవారికి కూర్చోనేందుకు 70 కుర్చీలు జిల్లా ప్లాస్టిక్ అసోసియేషన్ నాయకులు కుమార్ రెడ్డి సహకారం అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండివో శ్రీనివాసరావు, తహశీల్దార్ అంబేద్కర్ ఎవో సీతారామరాజు తదితరులు ఉన్నారు.

## పోలీసులకు తెలియచేస్తే నిఘా ఏర్పాటుచేస్తాం

### పేట సిఐ అప్పలరాజు

పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

పాయకరావుపేట గ్రామప్రజలు అవసరం నిమిత్తం ఊర్లకు వెళ్ళే సమయాలలో ఇంట్లో విలువైన బంగారువెండినగలు, డబ్బు వంటి వస్తుఆభరణాలు ఉంచకూడదని సిఐ అప్పలరాజు తెలియచేసారు. ఈసంధర్భంగా మైక్‌ప్రక్రియ ద్వారా చాటింపు కార్యక్రమం చేపట్టారు. సుధూరప్రాంతాలకు ఊర్లకు వెళ్ళే వారు ముందుగా పోలీస్‌స్టేషన్‌లో తెలియపరిస్తే అటువంటి వారి ఇంటివద్ద రాత్రి సమయంలో నిఘా ఏర్పాటుచేయడం ఉంటుందన్నారు. అలాగే ఇంటిముందు ద్విచక్రవాహనాలు పార్కు చేసేటప్పుడు భద్రతగా తాళం వేసి కట్టుదిట్టంగా చూసుకోవాలన్నారు. సిసికెమేరాలు ఏర్పాటుచేసుకుని ఇంటివద్ద సామాన్లు జాగ్రత్తగా ఉండేవిధంగా చూసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలని మైక్ ప్రచారం ద్వారా పేటప్రజలకు సిఐ అప్పలరాజు తెలియచేసారు. కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, ఏఎస్ఐ గోవిందరావు సిబ్బంది ఉన్నారు.

## నేత్రపర్వం-వెంకన్న ధ్వజారోహణం పల్లకీపై స్వామి తిరువీధి సేవలు

నక్కపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉపమాక క్షేత్రంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయప్రాంగణంలో ధ్వజారోహణ కార్యక్రమం భక్తుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఆలయప్రధానఅర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు,భాగవతం సాయిగోపాలాచార్యులు, నండూరి రాజగోపాలాచార్యులు చతుర్వేద పారాయణం చేసారు. అనంతరం మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణం మధ్య ధ్వజారోహణం చేసారు. ఆలయ ఆచార వ్యవహారాలు సాంప్రదాయాల ప్రకారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధ్వజారోహణం సమయంలో ప్రత్యేక హారతులు ఇచ్చి గరుడ పొంగళిని భక్తులకు పంపిణీచేసారు. అంతకుముందు పెద్దపల్లకీపై స్వామివారిని అలంకరించి మాఢవీదుల్లో ఊరేగించారు. ఈకార్యక్రమంలో అధికారులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కావాలని ప్రత్యేక ప్రార్థనలు

చోడవరం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చోడవరంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఆదివారం చోడవరం పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు రిలే నిరాహార దీక్షల ప్రారంభించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని రిలే నిరాహారదీక్ష చేపట్టారు. చోడవరం నియోజకవర్గంలో చోడవరం, బుచ్చియ్యపేట, రావికమతం, రోలుగుంట, మండలాలలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అనంతరం బాబుతో నేను అనే కరపత్రాలను తెలుగు యువత ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం చర్చిలలో మాజీ ఎమ్మెల్యే రాజు, ఎమ్మెల్సీ చిరంజీవి, చోడవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు, తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లునాయుడు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చంద్రబాబుకు అక్రమ కేసులు కొట్టివేయాలని ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెదబాబు, గునూరు పెద అచ్చిబాబు, మాజీ జెడ్పీటీసీ మచ్చిరాజు, మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ నాగ గంగాధర్, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి వెంకట అప్పారావు, దొడ్డి కిషోర్, కొట్టాపు చిన్న, ముదుసు గోవింద, పట్నాల సంతోష్, ఎలక మల్లిబాబు, జెట్టి మాణిక్యం, తోపాటు జన సైనికులు సిరిపురపు రమేష్, అల్లం రామ అప్పారావు, గునూరు మూలినాయుడు, రమేష్, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా కమేళాలకు తరలిస్తున్న ఆవులు

పాయకరావుపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

కంటైనర్లో అక్రమంగా కమేళాలకు తరలిస్తున్న సుమారు 30ఆవులను స్థానిక దళితనాయకులు అడ్డగించారు. జాతీయరహదారిపై కంటైనర్లో ఆవులను తరలిస్తున్న విషయం గుర్తించిన దళితనాయకులు కంటైనర్‌ను ఆపి స్థానిక మార్కెట్‌యార్డుకు తరలించారు. అక్కడ ఆవులన్నింటినీ కంటైనర్‌నుంచి దించారు. అప్పటికే ఒక ఆవు కంటైనర్లోనే మృతిచెందింది. ఆవులకు ఊపిరి ఆడకపోవడంతో ఆవు మృతిచెందింది. జాతీయరహదారి వేదికగా కమేళాలకు తరలించే ఆవుల స్కాం భారీగా జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. పోలీసుల సాక్షిగా ఈఆవులు జాతీయరహదారి మీదుగా తరలిపోతున్నట్లు అలాగే దీని వెనుక పోలీసు ఉన్నతస్థాయి అధికారుల హస్తం ఉన్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. కాగా పాయకరావుపేటలో పట్టుకున్న ఆవులను దళితనాయకులు పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది.



నక్కపల్లి వెంకటనగర్ కాలనీలో ఉన్న బాలవినాయకుని ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, కొల్నాటి తాతాజీలు ఉన్న దృశ్యం (నక్కపల్లి - ప్రభాతవార్త)

## మాజీ ఎమ్మెల్యే కాకర అనారోగ్యంతో మృతి



ఎస్.రాయవరం,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కళాకారుడు కాకర నూకరాజు అనారోగ్యంతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సోమవారం తెల్లవారు ఝూమున ఐదుగంటలకు విశాఖలోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నుండి వరుసగా 1985,1989,1994లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తదుపరి జరిగిన పరిణా మాల నేపథ్యంలో ఆయన బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ పౌరాణిక నాట కాలలో కృష్ణుడు రాముడు పాత్రలను అవలీలగా పోషించేవారు. తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ హయాంలో అసెంబ్లీలో సాంస్కృతిక కార్యక్రమాలలో తన ప్రతిభను ప్రదర్శించి ఎన్టీఆర్ మన్ననలు పొం దారు. ఆయన మరణం కళారంగానికి తీరని లోటు. మాజీ ఎమ్మెల్యే కాకర మృతి పట్ల ఆయన అభిమా నులు, సిపిఎం నాయకులు ఎం.అప్పలరాజు, మాజీ ఎంపిపి వినోద్ రాజుసంతాపం వ్యక్తం చేశారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి.. గ్రామస్తుల ఆందోళన



ఎస్.రాయవరం,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త

మండలంలోని కొరుప్రోలు గ్రామంలో విద్యుత్ షాక్‌నకు గురై వ్యక్తి మరణించడంతో గ్రామస్తులు ఆగ్రహించి ఆందోళన చేపట్టారు. సోమవారం సాయంత్రం కొరుప్రోలు గ్రామానికి చెందిన వేగేశ్న సత్యన్నారాయణరాజు తన ఇంటి వద్ద నున్న అరటి చెట్లను తొలగిస్తుండగా, నక్కపల్లి హెటిరో పరిశ్రమకు వెళుతున్న హైటెన్షన్ విద్యుత్ లైనుకు తగలడంతో షాక్ తగిలి అక్కడికక్కడే మరణించాడు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు ఆందోళనకు దిగడంతో అడ్డు రోడ్డు రేవుపోలవరం రోడ్డులో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ విద్యుత్ లైను వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అటు హెటిరో యాజమాన్యం కాని ఇటు విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. హైటెన్షన్ లైను ఎత్తు పెంచాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు.

## చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలి : రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు అనిత



నక్కపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తక్షణమే విడుదల చేయాలని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిటి బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత కోరారు. టిడిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నక్కపల్లి ఎన్టీఆర్ విగ్రహం వద్ద అక్రమ అరెస్టు నిరసిస్తూ రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా వంగలపూడి అనిత మాట్లాడుతూ మహిళలకు ఉన్న స్థితిలో ఉంచిన వ్యక్తి గుర్తించిన వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని అటువంటి నారా చంద్రబాబు నాయుడును ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కక్షపూరితంగా వ్యవహరించి చెయ్యని నేరం మోపి అరెస్టు చేసి ఆనందం పొందుతున్నారని ఇది దారుణమని న్యాయం చంద్రబాబు వైపు ఉందని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రపంచవ్యాప్తంగా అభిమానులు మేధావులు రాజకీయ పార్టీల నాయకులు ఖండిస్తున్నారంటే అటువంటి విజన్ గల నాయకుడు అవసరం ఎంతైనా ఉందని అని అన్నారు. రానున్న కాలంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అనంతరం జాతి రహదారిపై ర్యాలీగా వెళ్లి చంద్రబాబుకు మంచి ఆరోగ్యం ప్రసాదించాలని త్వరగా విడుదల కావాలని కోరుతూ షిరిడి సాయి ఆలయంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో రమాకుమారి, ఆ కేటి శాంతి, రమాదేవిలతోపాటు జిల్లా మండల పార్టీ నాయకులు కొప్పిశెట్టి కొండబాబు, అల్లు నరసింహమూర్తి, కోన అప్పలరాజు, పెద్దిరెడ్డి చిట్టిబాబు, కర్రీ వెంకట సత్యనారాయణ, విలియం కేరి, విశ్వనాథ్, నానేపల్లి రాఘవులు, వెలగా శ్రీనివాసరావు, అల్లాడతారావు, సన్యాసిరావు రాము నాగరాజు, కొప్పిశెట్టి వీరబాబు, ఏడిద సత్యనారాయణ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నక్కపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని చినదొడ్డిగల్లు జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నక్కపల్లి నుంచి తుని వైపు పల్సర్ మోటార్ సైకిల్‌పై వెళ్తున్న మాకవరపాలెం ఆ బొడ్డు సతీష్ (35) సం.ల వయసుగల యువకుడిని అదే మార్గంలో వెనకవైపు నుంచి వస్తున్న కంటైనర్ లారీ డీ కొట్టడంతో తలభాగం నుజ్జు నుజ్జు కావడంతో మోటార్ సైక్లిస్ట్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన విషయం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులు స్థలానికి వచ్చి విచారణ చేపట్టారు.

## స్వేరో పదం ఆక్స్ ఫర్డ్ డిక్షనరీలో చోటు సంపాదించడంపై వేడుకలు



నర్సీపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

స్వేరో అనే పదం ఆక్స్ ఫర్డ్ డిక్షనరీలో చోటు సంపాదించడంపై స్వేరో నెట్వర్క్ రాష్ట్ర కన్వీనర్ ఎం.చిట్టియ్య స్వేరో అధ్యక్షతన నర్సీపట్నంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వేరో నెట్వర్క్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల మాట్లాడుతూ 2012లో ఆవిర్భవించిన స్వేరో నెట్వర్క్ నేడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సందర్భంగా ప్రతి ఒక్కరూ. సంబరాలు జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. అమెరికాలో ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చదువుకునేటప్పుడు ఆయన మదిలో మెదిలిన ఈ స్వేరో అనే పదం నేడు ఏకంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆక్స్ ఫర్డ్ డిక్షనరీలో ఒక నామవాచకంగా పేరు సంపాదించడం ఎంతో గర్వంగా ఉందన్నారు స్వేరోలందరూ మరింత కష్టపడి ఈ స్వేరో ఉద్యమాన్ని ప్రచారం. చేయాలని పిలుపునిచ్చారు. స్వేరో ముఖ్య లక్ష్యాలు అయిన అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం అనే లక్ష్యాలు ప్రజలందరిలో సాధికారత పొంది ఒక కొత్త సమాజాన్ని సృష్టించాలని పనిచేయడం స్వేరో ధర్మమన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన స్వేరో ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, తహశీల్దార్ రాధా మాట్లాడుతూ. స్వేరో అనే పదాన్ని మరికొద్ది సంవత్సరాల్లో గా డిక్షనరీలో చూడాలంటే మనం ఎంతో క్రమశిక్షణతో స్వేరో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి సిహెచ్. తలుపులు మాట్లాడుతూ ఎక్కడో ఒక ప్రాంతంలో ఉన్న ఒక పదం ప్రపంచ స్థాయి గుర్తింపు పొందడం ఎంతో చారిత్రాత్మకమని, ఈ సందర్భంగా స్వేరోలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వేరో నెట్వర్క్ వైస్ చైర్మన్ పాఠం జయరాం, కోకన్వీనర్ దుబ్బాక నాగమోహన్, ఎస్సిసీ మెంబర్స్ శివరాజ్, కల్పన, పద్మజ, రమణ, అప్పారమణ, ఓబులేసు, పాపారావు, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు. నర్సీపట్నం డివిజన్: స్వేరో నాయకులు గోమి సత్యనారాయణ. కోడి రాజబాబు, పడవల చక్రవర్తి, మురళీ, వీరబాబు, కనకరాజు, మెల్లిపాక శివ సిహెచ్. అప్పారావు, జల్లూరు ప్రసాద్ వంశీ, గాటీలు, సత్యనారాయణ, ఆనందు హాజరైన వారందరికీ జ్ఞాపికలు అందజేసి ధన్యవాదాలు తెలిపారు.

## చోడవరంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



చోడవరం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

ఈనెల 9వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టుకు నిరసనగా చోడవరంలో రిలే నిరాహార దీక్షలు పార్టీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్నారు మాజీ ఎమ్మెల్యే రాజు ఆధ్వర్యంలో నిరాహార దీక్షల పరంపర కొనసాగుతున్నది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తెలుగు యువత ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం తెలుగు యువత ఆధ్వర్యంలో యువకులు భారీ ఎత్తున పాల్గొని చంద్రబాబు వెంట మేమంతా అని నిరాహార దీక్షలు చేస్తున్నారని రాజు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నాయకుడు చంద్రబాబు అని అలాగే దేశ విదేశాలలో చంద్రబాబు నాయుడుకు మద్దతు పలుకుతూ చంద్రన్న మీవెంట మేము అని నినాదాలు చేస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రోడ్లపై నిరసన తెలియజేశారు. కొన్ని లక్షల మంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో స్థిరపడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజలందరూ గుణపాఠం చెప్పే రోజు త్వరలోనే ఉందని అలాగే చంద్రబాబును అరెస్టు చేసి తన గోతిని తానే చదువుకుంటున్నారని రానున్న రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం తధ్యమని చంద్రబాబు నాయుడు కుమారులు రోజురోజుకు ప్రజలలో ఆదరణ పెరుగుతూ ఉండటంతో జీర్ణించుకోలేని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ విధమైన రాజకీయ కక్షలతో అరెస్టు చేశారని అరచేతితో సూర్యుని ఆపడం సాధ్యం కాదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అవుతుందని వ్యక్తం చేశారు. కుటిల రాజకీయాలు శాశ్వతం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మజ్జి గౌరీ శంకర్, బొడ్డేడ నాగ గంగాధర్, దేవరపల్లి చిన్ని, సూర్యనారాయణ, గూనూరు పెద అచ్చిబాబు, బందారు చిన్న అప్పలనాయుడు, రాజు, శ్రీరామమూర్తి, కొట్యా చిన్ను, పట్నాల సంతోష్, ముడుసు గోవింద, పప్పు శ్రీను, రారా నూకరాజు, రవి, అధిక సంఖ్యలో కార్యకర్తలు, తెలుగు యువత, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## హోమియో వైద్యశాల మరమ్మతుకు నిధులు మంజూరు



మాడుగుల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో గల ప్రభుత్వ హోమియో వైద్యశాల మరమ్మతులకు ఆయుష్మాన్ భవ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.385 వేలు మంజూరు చేసినట్లు గ్రామ సర్పంచ్ గొల్లపల్లి సంజీవరావు మంగళవారం తెలిపారు. విధులతో భవనం మరమ్మతులు ఫ్లోరింగ్ సౌకర్యం విద్యుత్ సౌకర్యం వంటి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. హిందూ సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అవసరమైతే వాస్తు ప్రకారం కూడా పనులు చేపడతామని ఇందుకు వాస్తు సిద్ధాంతి కూడా పరిశీలించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హోమియో వైద్య అధికారితో పాటు వైసిపి నాయకులు పదాల అప్పలనాయుడు, సిద్ధాంతి లక్ష్మీనారాయణ శర్మ పాల్గొన్నారు.

## ప్రారంభమైన గణపతి నవరాత్రి ఉత్సవాలు



మాడుగుల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

వినాయక చవితి పరిష్కరించుకుని గణపతి నవరాత్రి ఉత్సవాలు వాడవాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మాడుగులతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో కూడా ఈ నెల 18న వినాయక చవితి పూజలు ప్రతి ఒక్కరు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకున్నారు. అలాగే వాడవాడలో యువకులు ముందుకు వచ్చి ఎక్కడికి అక్కడ వినాయక మండపాలను ఏర్పాటు చేసుకొని నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. మాడుగుల మూడు రోడ్ల జంక్షన్లో గత 68 సంవత్సరాలుగా సాంప్రదాయంగా నిర్వహిస్తున్న శ్రీ బాల వినాయక సేవ సంఘం వారు కూడా ఉత్సవాలను ప్రారంభించారు. ఇక్కడ ఏకాదశి రోజున మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన అన్నదానం వంటి వివిధ కార్యక్రమాలను ఇక్కడ నిర్వహిస్తుంటారు. అలాగే పల్లెచోట్ల అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుంటారు. మాడుగులలో బస్టాండు రాజా వీధి మోదమాంబ కాలనీ టీచర్స్ కాలనీ జగ్గన్న జావడి గౌరవిది కొబ్బరి తోట వీధి గొర్ల వీధి గణేష్ కాలనీ మసీదు వీధి, దాసర వీధి చిన్న కోమటి వీధి హైదర్ ప్రాంతాల్లో కూడా వినాయక మండపాలు ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. అయితే ఉత్సవ నిర్వాహకులు విధిగా పర్మిషన్ తీసుకోవాలని పోలీసు వారు విజ్ఞప్తి చేశారు. అలాగే చీడికాడ దేవరపల్లి కే కోటపాడు మండలాల్లో కూడా వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.

## వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం



మాడుగుల,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉప ముఖ్యమంత్రి స్వగ్రామమైన తారువ గ్రామంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కుటుంబ సమేతంగా పాల్గొని తొలి పూజ నిర్వహించుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ వినాయక ఉత్సవాలను నిర్వహిస్తున్న యువకులను ఆయన అభినందిస్తూ ఐక్యతకు చిహ్నంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని యువకులకు సూచించారు.

## చీడికాడ మండల వైసీపీ పార్టీ అధ్యక్షులుగా రాజబాబు



మాడుగుల, సెప్టెంబర్19, ప్రభాతవార్త

చీడికాడ మండలం వరహాపురం గ్రామానికి చెందిన గోల్ల విల్లి రాజబాబును చీడికాడ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమిస్తూ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా తారువలోని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి రాజబాబు కృతజ్ఞతలు తెలిపారు. తనపై సిఎం జగన్ ఉంచిన నమ్మకానికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రాజబాబు తెలిపారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ కొండబాబు, చెట్టుపల్లి మాజీ సర్పంచ్ పాతాళం చిన్నం నాయుడు ఉన్నారు.

## వాడవాడలా వెలసిన గణనాధుని మండపాలు...



యలమంచిలి, సెప్టెంబర్ 19,ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలోని వినాయక చవితి ఉత్సవాలను వాడవాడల గణనాధుని నిలిపి ప్రారంభించారు. సోమవారం పట్టణంలోని వివిధ రూపాల్లో వినాయకుని నెలకొల్పి పూజలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండపాలను ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్దారు యలమంచిలి పట్టణంలోని వినాయకుని ప్రతిరూపాలు ప్రత్యేక అలంకార రూపంగా తీర్చిదిద్దారు. వినాయక నవరాత్రుల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మండపాలు నెలకొల్పిన ప్రతి వారి వివరాలను పోలీసు వారు సేకరించారు. పట్టణంలోని పాత వీధిలో వెలసి ఉన్న వినాయకుని వద్ద ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రులు మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు అనకాపల్లి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు కొలకలూరు విజయబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తెదేపా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



యలమంచిలి, సెప్టెంబర్ 19,ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద దీక్ష శిబిరంలో రిలే నిరాహారదీక్ష 7వరోజులో భాగంగా మంగళవారం యలమంచిలి పట్టణం, మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ పప్పల చలపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని, ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీని లేకుండా చేయాలనే ప్రయత్నం చేస్తుందని అది ఎప్పటికీ జరగదని, ఈ ప్రభుత్వానికి కలగానే మిగిలుతుంది అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నో కష్టాలను ఎదుర్కొని పార్టీ నిలబడింది అని తెలిపారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు వస్తారని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు కులుకులూరి విజయబాబు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వర రావు, యలమంచిలి పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, యలమంచిలి మండల అధ్యక్షులు యిత్తంశెట్టి రాజు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు శ్రీను, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, రాష్ట్ర అంగన్వాడి సంఘం ఉపాధ్యక్షులు నారాయణమ్మ, పట్టణ కార్యదర్శి రమణబాబు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు సన్యాసి నాయుడు, శ్రీనివాసరావు, అదిమూర్తి, మాజీ వైస్ చైర్మన్ కొఠారు సాంబ, టీడీపీ పెయ్యల రామకృష్ణ, వెంకు నాయుడు, నమ్మి రమణ, పిల్ల గంగాధర్, గల్లా నూకనాయుడు, బి.నాగేశ్వరరావు, డి.వెంకటస్వామి, కరణంరవి, సాగర్ హుస్సేన్, పిల్ల అది బాబు, కర్రీ స్వామి, బి.చిన్నారావు, ఊడి రామకృష్ణ, మోహన రావు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డి.ఎస్.పిగా ఎంపికైన ఆదివాసి ఆణిముత్యం చిట్టపులి జీవనశ్రీని సన్మానించిన ఆదివాసి సంఘాల ప్రతినిధులు



పాడేరు,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం, పెదబయలు మండల కేంద్రంలో ఉంటున్న ఉపాధ్యాయులు చిట్టపులి రాజ్ పడాల్ రమాదేవి లకుమార్తె చిట్టపులి జీవనశ్రీ ఇటీవలి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాలలో డిఎస్పీగా ఎంపిక కావడం అందరికీ తెలిసిందే. డీఎస్పీగా ఎంపికైన జీవనశ్రిని అభినందిస్తూ వివిధ ఆదివాసి సంఘాల ప్రతినిధులు ఆమెను వారి స్వగృహమునకు వెళ్లి జీవన్‌శ్రీ తల్లిదండ్రులు సమక్షంలో దుశ్శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో విశాఖపట్నంకి చెందిన నాగ జ్యోతిషాలయం ప్రధాన అర్చకులు రమేష్ స్వామిజీ, గిరిజన భగత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొరతం ఈశ్వరరావు, ఆదివాసి జేఏసీ సలహాదారులు కో-ఫౌండర్ కోడా సింహాద్రి, గిరి జాగృతి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మోరి సింహాచలం, స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు స్వీకరి శేషగిరిరావు, ఆదివాసి జేఏసి అరకు కన్వీనర్ సమర్ధి గోపాల్ కో కన్వీనర్లు ఆనంద్, లోకోయి పోతురాజు,కిల్లో రామచందర్, యువసేన నాయకులు కిముడుడు రవికాంత్ నాయుడు, అర్లాబు భాస్కర్, జోగి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా రమ్య స్వామి ఆశీర్వదిస్తూ తక్కువ వయసులోనే ఉన్నత స్థానం అధిరోహించడం శుభ పరిణామం అని పరపతి పలుకుబడి లేని వారు వివిధరకాల కేసులతో సెంట్రల్ జైలలో మగ్గుతున్న ఆదివాసీలను కాపాడవలసిన అవసరం ఉందని డిఎస్పిని కోరారు. కొరతం ఈశ్వరరావు మాట్లాడుతూ నీ లక్ష్యం ఐఏఎస్ సాధించేవరకు పట్టుదలతో చదివి మీ ఆశయాన్ని చేరుకోవాలన్నారు. కోడా సింహాద్రి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆదివాసులు కల్పించిన హక్కుల చట్టాలను పటిష్టంగా అమలు జరగడానికి డిఎస్పీ బాధ్యతలు స్వీకరిస్తున్న మీరు మీ వంతు కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. మోరి సింహాచలం మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో ముఖ్యంగా పాడేరు ఏజెన్సీ ప్రాంతం నుంచి మొట్టమొదటిసారిగా మొదటి ప్రయత్నంలోనే డిఎస్పీగా ఎంపిక కావడం ఆదివాసీలు అందరికీ గర్వకారణం అన్నారు.

## టీచర్ వాలంటీర్, ఎడ్యుకేషన్ వాలంటీర్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

పాడేరు,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త

విద్యా శాఖ సమగ్ర శిక్షా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో గల ఎన్ఆర్ఎస్‌టిసి (నాన్ రెసిడెన్షియల్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్స్)లో టీచర్ వాలంటీర్, ఎడ్యుకేషన్ వాలంటీర్ నియామకం కొరకు 6 నెలల కాల పరిమితితో పని చేయుటకు (నవంబర్ నుండి ఏప్రిల్ వరకు) సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ శంకరరావు క్రింది మండలాల నోటిఫికేషన్ విడుదల చేశారు. చింతపల్లి మండలంలో తప్పలమామిడి, లక్కవరం, జిపిఎస్ టీడబ్ల్యూ, మేదూరు ఎం.పీ.పీ ఎస్.పులిగొంది, పెదలంక, గొందిపల్లి ఎం.పీ.పీ ఎస్.డోకులూరు, జిపిఎస్ టీడబ్ల్యూ, గొందిపల్లి, హుకుంపేట మండలంలో మెరక చింత, మధుము, ఎం.పీ.పీ.ఎస్ బాకూరు, ఎం.పి.పి.ఎస్ కోటగరువు, ముంచంగిపుట్టు మండలంలో గడ్డి బందా, ఎం.పి.పి. ఎస్,రాములు, బర్రెగుల లుక్కురు, తికరపడ బోర్ర పనస, ఎం.పి.యూపీఎస్, కరిముకుపుట్టు ఎం.పీ.పీ. ఎస్, కడతుల, ఎం.పి.పి.ఎస్. కడతుల, ఎం.పీ.పీ.ఎస్, బోంద్రు గూడ జిపిఎస్‌టీ డబ్ల్యూ, సంత వీధి అర్హతలు ప్రభుత్వంచే గుర్తింపు పొందిన కళాశాల నుండి డి.ఎడ్ పూర్తి చేసి ఉండాలనీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన టెట్ క్వాలిఫై అయిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అదే గ్రామానికి (ఎస్ఆర్ఎస్‌టిసి సెంటర్) చెందిన గ్రామస్తుడు, గ్రామస్తురాలు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆ గ్రామంలో క్వాలిఫైడ్ కాండిడేట్ లేకపోతే పక్క గ్రామంలో నుండి ప్రాధాన్యత ఉంటుందనీ అల్లూరి జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటరీ శంకరరావు పేర్కొన్నారు.

## నేడు ముంచంగిపుట్టులో స్పందన.. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వెల్లడి



పాడేరు సెప్టెంబర్19, ప్రభాతవార్త

ఈనెల 20న (బుధవారం) ముంచంగిపుట్టు ఎంపిడిఓ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముంచంగిపుట్టు మండలానికి చెందిన ప్రజలు స్పందనలో పాల్గొని అర్జీలు సమర్పించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులందరూ 20న ఉదయం 10గం.కు స్పందన హాలుకు హాజరు కావాలని ఆదేశించారు.

## 8న పాడేరులో ప్రైవేట్ ఎలక్ట్రీషన్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం



పాడేరు,సెప్టెంబర్19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రైవేట్ ఎలక్ట్రీషన్ అసోసియేషన్ జిల్లా సమావేశం వచ్చేనెల 8న నిర్వహించనున్నామని ఈ సమావేశం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆవరణము వద్ద జరగ నుందని రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు, జిల్లా గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ధనేకుల సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ కే పాల్ రాజు, ప్రధాన కార్యదర్శి కే.శ్రీహరి రావు, కార్యదర్శి బి.మాదన్న, కోశాధికారి శ్రీధర్ రవిబాబు అలాగే అన్ని జిల్లాల నుంచి జిల్లా అధ్యక్షులు, ఎలక్ట్రీషన్ సోదరులు పాల్గొంటారని రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు మరియు జిల్లా గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు తెలిపారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం నూతన జిల్లా ఏర్పడిన తర్వాత నూతన అధ్యక్షులు ఎన్నుకోవడం, జిల్లాలో ఉండే సభ్యుల స్థితిగతులను పరిశీలించి వారి అభివృద్ధి కోసం కృషి చేస్తూ, జిల్లాలో ఉండే ప్రతి ఒక్క ఎలక్ట్రీషన్ సంక్షేమం కొరకు విధి విధానాలను రూపొందించడం జరుగును. అలాగే జిల్లాలో ఉండే ప్రతి ఒక్క ఎల క్ట్రీషన్ సోదరుడు ఈ సమావేశాన్నికి హాజరు కావలసిందిగా రామారావు కోరారు. ఈ సమావేశానికి పాడేరు అధ్యక్షులు బబ్లు, అరకు వెల్లి అధ్యక్షులు వంతల గోవిందరావు, అలాగే పాడేరు సభ్యులు సం దడి దామోదరం, సరమండ వర ప్రసాద్, బంగురు ప్రకాష్, లాకే గిరి పాత్రుడు, ఎరికిరెడ్డి మధు, కులం దొర సత్యారావు, మట్టం స్వామి నాయుడు, కోట సన్యాసిరావు, గోకడ కృష్ణారావు సభ్యులు పాల్గొన్నారు.

## నాలుగవ తరగతి విద్యార్థి మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి



పాడేరు,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, కొయ్యూరు మండలం పరిధిలో ఉన్నటువంటి చీడిపాలెం బాలురు ఆశ్ర పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న కిల్లో వంశీకృష్ణ అనే విద్యార్థి అనారోగ్యంతో బాధపడున్న అక్కడ సిబ్బంది అయినటువంటి వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి, అనారోగ్యంతో బాధ పడుతున్న చూసుకోకుండా నిర్లక్ష్యం చేయడం సరైంది కాదు, గిరిజన విద్యార్థుల ప్రాణాలంటే చులకనగా చూడటం సరియైన విషయం కాదన్నారు. సంబంధిత అధికారులు పరిషణలో నిర్లక్ష్యం వల్లే విద్యార్థి మృతి చెందారన్నారు. విద్యార్థి మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు, విద్యార్థు కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకోవాలి. విద్యార్థి కుటుంబానికి పది లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి. అదేవిధంగా ఆశ్రమం పాఠశాలలో, హాస్టల్స్ హెల్త్ వాలంటీర్స్‌ని నియమించాలి. ఆశ్రమ పాఠశాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి. పౌష్టికమైన ఆహారం ఆదకపోవడమే వల్లనే విద్యార్థులు అనారోగ్య పాలయ్యి మృతి చెందుతున్నారన్నారు. విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, పి.చిన్నారావు హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు విద్యార్థి మృతికి కారకులైనటువంటి వారిపై పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించాలన్నారు లేనియెడల విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్.మత్యరాజు, పి.సింహాద్రి, మండల నాయకులు వి.మహీంద్ర పాల్గొన్నారు.

## విద్యార్థి మరణంపై విచారణ జరపి చర్యలు తీసుకోండి: గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్



పాడేరు,సెప్టెంబర్19, ప్రభాతవార్త

విద్యార్థి మరణంపై విచారణ జరపి చర్యలు తీసుకోవాలని గిరిజన విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి బూడిద మాధవ రావు డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలో గల యు.చీడిపాలెం బాలుర ఆశ్రమ పాఠశాల వద్ద 4వ తరగతి చదువుతున్న వంశీకృష్ణ ఈనెల 13న పాఠశాలలోనే చనిపోవడం జరిగింది. ఆ విద్యార్థి చనిపోయి నాలుగు రోజులు గడుస్తున్న ఆ పాఠశాలలో పనిచేస్తున్న వార్డెన్‌పై ఎటువంటి చర్యలు తీసుకోపోవటం దుర్మార్గమని, ఈ మరణం జరగడానికి గల కారణాలు ఏమిటంటే ఆ పాఠశాలలో పనిచేస్తున్న వార్డెన్ పిల్లలకు సరిగ్గా చూసుకోక పోవటం, అలాగే సంబంధిత అధికారులు ఎటువంటి పర్యవేక్షణ చేయకపోవడం, విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థి సంఘాలకు, ఇతర ప్రజా సంఘాలకు పాఠశాల ఆవరణలోకి రావొద్దని హుకుం జారీ చేసిన అధికారులు విద్యార్థి మరణాలపై నోరు మెదపడం లేదు. ఈ గిరిజన విద్యార్థి మరణానికి కారణమైనటువంటి వారిని కఠినమైన చర్యలు తీసుకొని మృతి చెందిన విద్యార్థికి తగిన న్యాయం చేయాలని అలాగే అన్ని పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్స్‌లను నియమించాలని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగదీష్, రామకృష్ణ, డానియల్, రవి పాల్గొన్నారు.

## శివాలయంలో పోటెత్తిన భక్తులు

పెదబయలు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వాడవాడలా వినాయక చవితి ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో డి సౌండ్స్‌తో మండల కేంద్రం దద్దరిలింది భక్తులు స్థానిక శివాలయంలో పోటెత్తెతారు. మధ్యాహ్నం బోరున వర్షం కురుస్తున్నపటికి స్థానిక మత్యగెడ్డలో భజభజంత్రి మండుగుండు సామాగ్రి మధ్య ఊరేగింపుగా వినాయక నిమగ్నం చేశారు. ఎటువంటి అవంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖపరమైన చర్యలు తీసుకొన్నారు.

## బొజ్జిగుప్పలో రక్తదాన శిబిరం



ఎటపాక, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

మండల పరిధిలోని బొజ్జి గుప్ప గ్రామంలో ప్రధాన మంత్రి జన్మదిన వేడుకలు సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో జనతా పార్టీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మూడే సతీష్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు తుర్రం అశోక్ అలాగే మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజం సత్యనారాయణమ్మ రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని వల్లే ప్రపంచంలో భారతదేశాన్ని అగ్ర స్థానంలో ఉండేలా ఎన్నో విధాలుగా ఎంతో కష్టపడుతున్న వ్యక్తి అని అన్నారు. కరోనా కష్టకాలంలో కరోనా ఉచిత వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తీసుకురావడం వల్లన ఎంత మందికి మేలు జరిగిందని అన్నారు. 80 కోట్ల మందికి ఉచిత బియ్యం సరఫరా ఆయుష్మాన్ భారత్ లాంటివి అనేక పథకాలు ప్రవేశపెట్టి దేశ ప్రజలకు ఉపయోగపడేలా చేసినటువంటి అలాంటి భారత ప్రధానిమంత్రి మోదీ జన్మదినం రోజున నేను రక్తదానం చేయటం నాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు నాతోపాటు యువకులు ముందుకు వచ్చి రక్తం దానం చేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుర్రం విజయ్ మడకం వెంకటేష్ ఊకే రవి తుర్రం సూర్యం పాయం బాబురావు పాయం సంతోష్ కనితి అజయ్ తుర్రం సాయి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రామ్.. ఇంటింటా సర్వే



ఎటపాక, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ప్రత్యూష్ ఆధ్వర్యంలో కన్నాయిగూడెం సచివాలయం పరిధిలోని గ్రామాలలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రామ్‌లో భాగంగా ఇంటింట సర్వే చేపట్టడం జరిగింది.గొల్ల గూడెం గ్రామంలో దీర్ఘ కాళికా వ్యాధులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సేవల గురించి అవగాహ కల్పించ డం జరిగింది. అలానే దీర్ఘ కాళిక వ్యాధులైన బి.పి., షుగర్, థైరాయిడ్ సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించడంజరిగింది. ఈ సర్వేలో సూపర్‌వైజర్ సీతమ్మ, ఎం.ఎల్.హెచ్. పి.దుర్గారావు, ఏ.ఎన్.ఎం. లక్ష్మి, ఆశ కార్యకర్త వరలక్ష్మి పాల్గొన్నారు.

## టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్ష

పీఎం పాలెం, సెప్టెంబర్ 19,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్బంధించినందుకు నిరసనగా చంద్రబాబు నాయుడుకి సంఘీ భావంగా భీమిలి నియోజకవర్గం కార్యాలయంలో ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 5గం. వరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చం నాయుడు, టి.ఎన్.టి.యు.సి అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరా, భీమిలి నియోజవర్గం ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు ఆదేశాల మేరకు టి.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష భీమిలి నియోజకవర్గం కార్యాలయంలో రిలే నిరాహారదీక్ష జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిలి ఇన్‌చార్జి కోరాడ రాజబాబు, 7వ వార్డు కార్పొరేటర్ పిల్ల మంగమ్మ, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, టి.ఎన్.టియు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి నాగోతి సూర్యప్రకాష్, జె.పి రాజు, కోటేశ్వరరావు, కాశి, మురళి, సీతారాం, రాజు, రాము, ఈశ్వరరావు, హేమంత్, వరలక్ష్మి, సత్యవతి, డోలా లక్ష్మి, హసీనా, ఎన్. లక్ష్మి, ఆదిలక్ష్మి, లీల, లావణ్య, కుమారి, నీలిమ, వెంకటేష్, రాజు వాంబేకాలనీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇంటెలిజెన్స్ ఆఫీసర్ పాత్రకు పేరు వచ్చింది: జాన్‌కొక్కెన్

సిరియా యుద్ధంలోదెబ్బతిని శత్రువులకు బందీగా చిక్కిన ఒక యువతి,.. ఆమె ఈ మరణ ప్రపం చాన్నిఎలా తప్పించుకుంటుంది? డిస్నీ ప్లస్‌హాట్‌స్టార్ ఈ ఏడాదిలో అతిపెద్ద ఎక్స్ట్రాక్షన్‌సిరీస్ ది ఫ్రీలాన్సర్‌ను విడుదల చేసింది.. ఈ ధారావాహిక శిరీష్ థోరట్ రచించిన పుస్తకం.. ఎ టికెట్ టు సిరియా ఆధారంగా రూపొందించారు. బావ్‌దూలియా దర్శకత్వం వహించారు. ఫ్రైడే స్టోరీ టెల్లర్స్ నిర్మించారు.. నీరజ్ పాండే సృష్టికర్త..షోరన్నర్‌కూడ.. ఇటీవల డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదలైన ఆదరణ పొందుతోంది.. ఇందులో మెహిత్ రైనా, కాశ్మీరా



పరదేశితో పాటు ప్రముఖ నటుడు అనుపమ్‌ఖేర్ ఉన్నారు. ఈ ధారావాహికలో సుశాం త్ సింగ్, జాన్ కొక్కెన్, గౌరీ బాలా జీ నవనీత్ మాలిక్, మంజిరి ఫడ్నీస్, సారా జేన్‌డయాస్ వంటి ప్రతిభావం తమైన నటులు కూడ ఉన్నారు.. జాన్‌కొక్కెన్ ఈ ధారావాహికలో ఇంటెలి జెన్స్ ఆఫీసర్ పాత్ర పోషించారు. తన ప్రిపరేషన్ గురించి చెప్పారు..ఇదిపూర్తిగా కొత్త పాత్ర అని, ప్రిపరేషన్ పరంగా ఆన్‌లైన్‌లోకంటెంట్‌ను చూడటం జరిగిం దన్నారు.

# పరశురామ్‌చే 'రామ్' ఫస్ట్‌లుక్

నిజ జీవిత కథలను తెరపై ఆవిష్కరించి ప్రేక్షకులను థ్రిల్ చేస్తున్నారు మేకర్స్.. ఈ మధ్యకాలంలో దర్శక, నిర్మాతలతోపాటు ప్రేక్షకుల్లో కూడా ఇలాంటి స్టోరీస్‌లపైనే మక్కువ పెరుగుతోంది.





రియల్ లైఫ్‌లో జరిగిన సంఘట నలను బేస్‌చేసుకుని తెరకెక్కు తున్న సినిమాలు ఆకట్టుకుం టున్నాయి.. ఈ నేపథ్యంలో దీపిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఓఎస్‌ఎం విజన్‌తోకలిసి ప్రొడక్షన్ నెం1గా రామ్ అనే సినిమాను రూపొంది స్తున్నారు. దేశభక్తి నేపథ్యంలో సాగుతుంది.. ప్రముఖ దర్శకుడు పరశు రామ్ చేతుల మీదుగా గ్లింప్స్‌ను విడుదల చేశారు. హీరో డైలాగులు బాగు న్నాయి.. ఈ టైటిల్‌లుక్‌తోనే ప్రేక్షకులు కనెక్ట్ అవుతున్నారు.. దీపి కాంజలి వడ్లమాని నిర్మా ణంలో తెర కెక్కుతోంది.. ఈసినిమాతో సూర్య అయ్యల సోమయజుల హీరోగా పరిచయం అవుతు న్నారు. మిహిరామ్ వైనతేయ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆయనే ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తు న్నారు.ధన్య బాలకృష్ణ హీరో యిన్‌గా నటిస్తోంది.

# 'మహిళల ఆత్మగౌరవానికి విలువిచ్చేలా ఉంటుంది.

ఏనుగంటి ఫిలిం జోన్ బ్యానర్‌పై దర్శక, నిర్మాత లక్ష్మణ్‌చిన్నా ప్రధానపాత్ర పోషిస్తూ, స్వీయ దర్శకత్వంలోనిర్మించినచిత్రం 'నచ్చినవాడు ' సెప్టెంబర్ 22న తెలుగు రాష్ట్రాల్లో విడుదల కానుంది.. ఈసందర్భంగా దర్శకుడు లక్ష్మణ్‌చిన్నామీడియాతోమాట్లాడారు. అందరినీ నచ్చేలా



ఉంటుందన్నారు. ఉన్నత నిర్మాణవిలువలతో, మహిళల ఆత్మగౌరవాన్ని ఇతివృత్తాంతంగా తీసుకుని, నేటితరానికి ఫ్యామిలీ ఆడియెన్స్‌కు నచ్చేలా తీర్చిదిద్దామన్నారు.. ఈచిత్రానికి మలయాళ సంగీత దర్శకుడు మిజో జోసెఫ్ సంగీతం అందిస్తున్నారనితెలిపారు. పదేళ్ల పాటు దర్శకత్వ శాఖలో పనిచేసి, ఒక మంచి కథతో దర్శకుడుగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు తెలిపారు.కొత్తతరం నటులను ప్రోత్సహించాలనే సంకల్పంతోతెలుగు, కన్నడ, నటులకు అవకాశం ఇవ్వటం జరిగిందన్నారు. కర్ణాటక, పాండిచ్చేరి, గోవా వంటి ప్రదేశాల్లో షూటింగ్ జరిగిందని, ఈనెల 22న విడుదల అవుతున్న ఈచిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నా మని తెలిపారు.




న్యూ ఫొటోషూట్: ప్రగ్యాజైస్వాల్

# రాజమౌళే ఆదర్శం: రాము కోన

సీనియర్ నటి జయలలిత సమర్పకురాలిగా ఓ కీలక పాత్రలోనటిస్తున్న చిత్రం 'రుద్రం కోట'.. ఏఆర్‌కె విజువల్స్ బ్యానర్‌పై రాము కోన దర్శకత్వంలో రూపొందుతోంది.. ఇందులోరుద్ర, విభీష జంటగా నటిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 22న విడుదలకానుంది.. ఈ సందర్భంగా దర్శకుడు రాము కోన మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. నేను 2001లో నటుడు



కావాలని వచ్చా.. చాలా ప్రయత్నాలు చేశా,కానీ కుదరలేదు.. ఆ సమయంలో ఒక మేకప్ మ్యాన్ ద్వారా పద్మవ్యూహం సీరియ ల్‌కు కొన్నిరోజులు పనిచేశాను.. ఆ తర్వాత కొని కారణాలతోఅక్కడ మానేశాను.. ఇలా కాదని చెన్నైకి పో యా.. అక్కడ మిత్రుడి ద్వారా దర్శ కుడు సురేష్‌గారి వద్ద ఒక సీరియల్‌కు అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశా.అలా ఆయన వద్ద చాలా వర్క్‌నేర్చుకున్నా... ఆ తర్వాత కొన్ని సీరియల్స్‌కు పనిచేశా.. అలా నా కెరీర్ స్టార్ట్‌అయ్యింది..ఇప్పటి దారా 5వేలకు పైగా ఎపి సోడ్స్‌ను డైరెక్టు చేశా..ఈ సమయంలోనే రుద్రం కోట సినిమా కు డైరెక్టుచేసే అవకాశం లభించింది. రుద్రం కోట వద్ద కొన్ని యదార్ధ సంఘటనల ఆధారంగా ఈచిత్రం చేశాం.. శ్మశాన వాటిక లోపెరిగి పెద్దైన ఓయువకుడి ప్రేమ కథా చిత్రమిది.. భద్రాచలంవద్ద రుద్రంకోట అనే ఊరి నేపథ్యంతోకథ నడుస్తుంది. ఇప్పటి వరకు ఎవరూ చూపించని అంశాలు ఇందులో చూపించటం జరిగింది. అన్నివర్గాలను ఆకట్టుకునే అంశాలుంటాయి.. లవ్ అండ్ లస్ట్‌తో సాగే ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌గా ఉంటుందని చెప్పొచ్చు.. ఇందులోలీడ్ రోల్‌లో జయలలిత గారు నటించారు. కోటమ్మ పాత్రలో ఆమె అలరించనున్నారు. దర్శకుడు నాకు అదర్శం రాజమౌళి గారే.. ఆయన కూడ మొదట శాంతినివాసం అనే సీరియల్ చేశారు. ఆ తర్వాతే సినిమాలు డైరెక్టు చేసి, తెలుగు సినిమాను ఆసానకర్ స్థాయికి తీసుకెళ్లారు. ఆయన ఆదర్శంతోనే సీరియల్ నుంచి నేను కూడ సినిమాలవైపు వచ్చాను.

# తెలుగులో 'పా..పా..' ఫస్ట్‌లుక్

తమిళంలో బ్లాక్‌బస్టర్ అయిన 'దా..దా..' మూవీ ఒలింపియా మూవీస్‌సంస్థ ఎస్.అంబేత్‌కుమార్ సమర్పించారు. తెలుగులోశ్రీమతి నీరజ సమర్పణలోపాన్ ఇండియా మూవీస్, జెకె ఎంటర్‌టైన్



మెంట్స్ సంయు క్తంగా ఎమ్మెస్‌రెడ్డి నిర్మాతగా, శ్రీకాంత్ నూనెపల్లి , శశాంక్ చెన్నూరు సహ నిర్మాతలుగా పా..పా పేరుతో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తు న్నారు..నిర్మాత మాట్లా డుతూ, తమిళంలోమంచి యూత్‌ఫుల్ లవ్,ఫ్యామిలీ, ఎంటర్‌టైనర్‌గా నిలిచిం దన్నారు. అక్కడకొన్ని కోట్లరూ పాయలను వసూళ్లుచేసిందని తెలిపారు. ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశా మని, అలాగే త్వరలో ట్రైలర్‌ను విడు దల చేయను న్నామని తెలిపారు.. తెలుగు ప్రేక్షకులు కొత్తదనాన్ని ప్రోత్సహించటంలో ముందుంటారని, 'పా.. పా.'ను తెలుగు లో బ్లాక్‌బస్టర్ చేస్తామని ఆశిస్తున్నామని,త్వరలో వివరాలు తెలియజేస్తా మన్నారు.

# 'డెవిల్' సాంగ్ ..'మాయే చేశావే'

నందమూరి కళ్యాణ్‌రామ్, వైవిధ్యమైన సినిమాల్లో నటిస్తూ తనదైన ముద్ర వేసుకున్నారు. ఆయన హీరోగా చేస్తున్న తాజా చిత్రం 'డెవిల్'.. రీసెంట్‌గా టీజర్‌కు మంచి స్పందనతో సినిమాపై అంచనాలను పెంచేసింది.. ఈసినిమాకోసంఅభిమానులు,ప్రేక్షకులుఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. డెవిల్ మూవీ నంబర్24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈనేపథ్యం



లో డెవిల్ సినిమానుంచి మాయే చేశావే.. అనే పాటను తొలిసాంగ్‌గా మేకర్స్ రిలీజ్ చేశారు. ఇదొక అదద్భుతమైన మెలోడీసాంగ్ అన్పిస్తోంది. స్వాతంత్ర్యం రాకముందు ఉన్న బ్యాక్‌డ్రాప్‌తో డెవిల్‌ను తెరకెక్కించారు.. సన్నివేశాలు,పాటలను కూడ అలాగే చిత్రీకరించారు.. పాటలో కళ్యాణ్‌రామ్, సంయుక్త అద్భుతమైన నటనతోమెప్పించారు.. త్వరలో ఈచిత్రం గురించి మరిన్ని విశేషాలను తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# ఆడియెన్స్‌కు కావాల్సిన పర్ఫెక్ట్ మూవీ ఇది...

అభయ్ నవీన్, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్‌రెడ్డి, కుశాలిని, రోహిణి నటించిన చిత్రం 'రాక్షస కావ్యం'.. ఈచిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్ పింగోపిక్చర్స్, సినీ వ్యాలీ మూవీస్ బ్యానర్లపై దాముదెడ్డి, శింగనమలకల్యాణ్ నిర్మిస్తున్నారు.. నవీన్‌రెడ్డి, వసుంధర దేవి సహనిర్మా తలుగా వ్యవహరిస్తున్నారు. ఉమెన్ చిక్కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.. రాక్షస కావ్యం చిత్రాన్ని



దర్శకుడు శ్రీమాన్‌కీర్తి రూపొందిస్తున్నారు.. అక్టోబర్6న ఈచిత్రం రాబోతోంది.. తాజాగా ట్రైలర్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజుచేతులమీదుగా విడుదల చేశారు.. అనంతరం దిల్‌రాజు మాట్లాడారు.. కొత్తవాల్లు, చిన్నవాళ్లు కలిసిచేసిన చిత్రమన్నారు. ట్రైలర్ చాలా బాగుందన్నారు. దర్శకుడి పనితీరు బాగుందన్నారు.. మంచి కథతో వస్తే సక్సెస్ అవుతుందన్నారు. కొత్తవాళ్లలో నిర్మాత దాము మంచి ప్రయత్నమేచేశారన్నారు. సినిమా బాగుంటే ప్రేక్షకులకు తప్పకుండా ఆదరిస్తారని తెలిపారు. కార్య క్రమంలో నిర్మాత దాము రెడ్డి, దర్శకుడు శ్రీమాన్ కీర్తి, హీరో అభయ్ నవీన్, అన్వేష్ మైఖేల్, హీరోయిన్ కుశాలిని మాట్లాడారు.

# 'సప్తసాగరాలు దాటి..'

కన్నడలో మంచి హిట్ అందుకున్న సప్తసాగర దాచే ఎల్లో.. చిత్రాన్ని 'సప్తసాగరాలు దాటి..' అనే పేరుతో టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థల్లోఒకటైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది.. రక్షిత్‌శెట్టి హీరోగా నటించి నిర్మించిన చిత్రమిది.. కన్నడలో మంచి హిట్ అందు కుంది.. హేమంత్ ఎం.రావు దర్శకత్వం వహించారు.. రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటించింది. తెలుగులోఈచిత్రం సెప్టెంబర్ 22న ప్రేక్షకులముందుకు రాబోతోంది..తాజాగా యూనిట్ మీడియాతో



మాట్లాడింది. హైదరాబాద్ రామానాయుడు స్టూడి యోస్‌లో జరిగిన కార్యక్ర మంలో యూనిట్‌తో పాటు ప్రముఖ నిర్మాత సురేష్ బాబు, రచయిత బివిఎస్ రవి పాల్గొన్నారు. సురేష్ బాబు మాట్లాడు తూ, చార్లీ సినిమా సమయంలో రక్షిత్‌ను కలిశానని, వారికి సినిమానేజీవితం అన్నా రు. అందుకే వారు ఇలాంటి సినిమాలు చేయగలుగుతున్నారని అన్నారు. టీజర్, ట్రైలర్ చాలా బాగున్నాయని, ఎపుడూ మంచిసినిమాలు తీయాలనే వీరి తపన అభినందనీయమన్నారు. ఈసినిమాను తెలుగులో విడుదల చేయటం సంతోషంగా ఉంద న్నారు. కార్యక్రమంలో రచయిత రవి, హీరో రక్షిత్ శెట్టి, హీరోయిన్ రుక్మిణీ వసంత్, దర్శకుడు హేమంత్ ఎం.రావు, సహనిర్మాత వివేక్ కూచిభొట్ల తదితరులు మాట్లాడారు. ఈచిత్రం ట్రైలర్‌న సోషల్‌మీడియా వేదికగా విడుదల చేసిన నాచురల్‌స్టార్ నాని యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ విషెస్ తెలిపారు. కన్నడలో మంచి హిట్ అందుకున్న ఈచిత్రంలో ఇపుడు తెలుగులోకూడ అంతే హిట్ అవుతుందని నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నమ్మకం వ్యక్తం చేశారు.

20-9Pg 9cheli :Layout 1 1/1/02 5:58 AM Page 1



# పదినిమిషాల్లో బాడీ క్లీనింగ్..



బ్యూటీ లవర్స్‌కి అన్నింటి కంటే అతిపెద్ద సమస్య అవాంఛితరోమాలే. నెలకోసారి పార్లర్‌కి వెళ్లి వాక్సింగ్ చేయించుకోవడం.. లేదంటే ఇంట్లోనే రకరకాల సాధనాలతో అవాంఛిత రోమాలను తొలగించుకోవడం.. తప్పించుకోలేని సమస్యగా మారుతుంది.



అదంతా ఓ విసుగు వ్యవహారం. ఆ సమస్య.. విసుగును కట్ చేస్తుంది. ఈ హెయిర్ రిమూవల్ డివైస్. నొప్పి తెలియకుండా.. సమయమూ ఎక్కువ తీసుకోకుండా శాశ్వత పరిష్కారాన్ని అందిస్తుంది. ఈ లేజర్ హెయిర్ రిమూవల్ డివైస్.. అప్‌గ్రేడ్ వైర్షన్స్‌లో అందుబాటులోకి వచ్చింది. ఇది కేవలం 10 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను మాత్రమే విడుదల చేయడంతో చర్మం కందిపోదు, ఎరుపెక్కదు. వీనిలో 5 లెవెల్స్ ఉంటాయి. అయితే సున్నితమైన భాగాలను బట్టి ఆ లెవెల్స్‌ని పెంచుకోవడం, తగ్గించుకోవడం మన చేతుల్లోనే ఉంటుంది.

ఇందులో మాన్యువల్ మోడ్‌ని.. ప్రధానంగా బికినీ లైన్, అండర్ ఆర్మ్స్, వేళ్లు, పై పెదవి.. భాగాల్లో రోమాలను తొలగించడానికి ఉపయోగించాలి. దీనిలోని ఆటో మోడ్‌ని. చేతులు, కాళ్లు, పొట్ట, వీపు వంటి ఏరియాల్లో వెంట్రుకలను తొలగించడానికి యూజ్ చేయాలి. ఇది ఎరుపు, తెలుపు, గ్రే కలర్ వెంట్రుకలను తీయడానికి పనిచేయదు.

ఇదికేవలం ఎనిమిది నిమిషల్లో మొత్తం బాడీని క్లీన్ చేయగలదు. అయితే ముందుగా షేవ్ చేసుకుని. ఆ తర్వాత ఈ డివైస్‌తో ట్రీట్‌మెంట్ తీసుకోవాలి. దీని వినియోగించే సమయంలో మెషిన్‌తో పాటు వచ్చే ప్రత్యేకమైన కళ్లజోడును ధరించడం మంచిది. సరిగ్గా నాలుగు వారాలపాటు.. దీని మెనూ బుక్‌ని ఫాలో అవుతూ ట్రీట్‌మెంట్ తీసుకుంటే సరిపోతుంది. ఈ డివైస్ ధర సుమారు 7,829 రూపాయలు, ఇలాంటి లేటెస్ట్ మోడల్స్‌ని కొనుగోలు చేసే ముందు రివ్యూలు చదివి.. ఆర్డర్ చేయడం మంచిది. ❑

# చిట్టితల్లి పెద్దరికం

**విన్నీ వాళ్లమ్మ ముఖంలో కంగారు, చిరు చెమటలు. ఆనందించాల్సిన సమయంలో ఎందుకా ఆందోళన? విసుగ్గానే అడిగాడు విన్నీ తండ్రి. 'ఆడదయి పుడితే తెలిసేది నా బాధ ఏంటో' విసురుగా వచ్చిన సమాధానం అర్థం కాక అయోమయంగా చూసాడు.**

విన్నీ రజస్వల అయ్యింది. మూడో తరగతి చదువుతున్న ఎనిదేళ్ళ విన్నీ రజస్వల అయ్యింది. ఇంత చిన్న వయస్సులో యుక్త వయస్సు రావడం.. విన్నీ తల్లికి మతిపోయింది. ఒకప్పుడు ఆడపిల్లలు 14 నుండి 16 సంవత్సరాలవయస్సు వస్తేనే చాపమీద కూర్చునే వాళ్లు, క్రమేపీ ఆ సగటు వయస్సు 13, అక్కడ నుండి 10 నుండి 8 సవత్సరాలు అయ్యింది. సరే, ఇప్పుడేంటి సమస్య? ఆడపిల్ల పెద్ద పిల్ల అయితే ఆనందించాలి కదా.

మరి ఎందుకు గగ్గోలు పెట్టడం అంటారా? విన్నీ అమ్మ గారి మాటల్లో విందాం. రండి.

'స్వయంగా బట్టలే సరిగ్గా వేసుకోవడమే చేతకాని చిన్నారికి ఒక్కసారిగా తన శరీరంలో వచ్చిన మార్పులు ఎలా అర్థం అవుతాయి? నెలసరి సమయంలో ఎలా జాగ్రత్తలు తీసుకోగలదు? పిల్లలతో కలిసి ఆడే పాడే వయస్సులో తమ ఒక్కసారిగా సాటివారి నుంచి వేరు కావడం మానసికంగా ఎటువంటి సమస్యలు తెచ్చి పెడ్తుందో? గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తెలియనితనంతో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవాలో? కళ్ళ నీరు పెట్టుకుంది విన్నీ అమ్మగారు. తన స్నేహితులందరూ చక్కగా ఆడుకుంటుంటే తనను మాత్రమే ఎందుకు 'బయటకు వెళ్ళొద్దు, ఇంట్లోనే ఉండు' అని అమ్మ ఎందుకంటుందో తెలియని పని మనస్సులో అమ్మ మీద కోపం పెరిగిపోతుంది. చక్కగా రోజూ స్కూల్‌కి వెళ్లి, అన్ని తరగతులు వినే తనను, ఇప్పుడు నెలలో మూడు, నాలుగు రోజులు స్కూల్ మాన్పించి, ఎందుకు ఇంట్లోనే ఉండమంటున్నారా? నిన్నటి వరకు భుజాలపై చేతులు వేసుకొని ఆడుకొనే పక్కింటి నానితో కాస్తా దూరంగా కూర్చొని ఆడుకో అని అమ్మ ఎందుకు చెప్పిందో?



తనను చూసి క్లాస్‌లో బాయ్స్ ఎందుకు పకపక నవ్వుతున్నారో? అయోమయం బుజ్జి పాపలో ఆటలాడుకొనే పసితనంలో పెద్దరికం వస్తున్న ప్రతీ అమ్మాయిలోనూ కలిగే అనేక సందేహాలు, ప్రశ్నలు. ఋతుస్రావం ప్రారంభమయ్యే వారం ముందునుండే కడుపు ఉబ్బరం, తలనొప్పి, ఒళ్ళునొప్పులు, వెన్ను నొప్పి, మౌనసికంగా అల్లకల్లోలం ఉంటాయి. ఇటువంటి 'ప్రీమెన్ స్ట్రర్ సింద్రోమ్' ఇబ్బదులను చిట్టితల్లి ఎలా తట్టుకుంటుంది? మానసికంగా పరిపక్వత రాకుండానే శారీరక ఎదుగుదల సమస్యలనే తెస్తుంది. పది ఏళ్ల లోపలనే పిల్లల రజస్వల అవుతున్నారు అంటే వారిలో అధిక శాతం ఏదో ఒక చిన్న ఆరోగ్య సమస్యతో ఉన్నవారే అనేది నిపుణుల మాట. పీరియడ్స్ తొందరగా మొదలయితే 'పాలి సైస్టిక్ ఒవేరియన్ డిసీజ్' (పిసిఒడి) ముప్పు పెరిగే అవకాశాలు ఎక్కువ రుతుక్రమ సమయంలో తీవ్రమైన తలనొప్పి, ఊబకాయం, మదుమేహం, రొమ్ము, మూత్ర నాళ క్యాన్సర్లు, గుండె జబ్బులూ లాంటి సమస్యలు భవిష్యత్తులో వచ్చే అవకాశం ఉంది. చిన్న వయస్సులోనే రజస్వల కావడం వలన కలిగే మొదటి నష్టం ఎముకల పెరుగుదల నెమ్మదించడం, ఎత్తుగా బలంగా ఎదగాల్సిన పిల్లలో వృద్ధి కుంటుపడటం.



ఒక పరిశోధన ప్రకారం గ్రామీణ ప్రాంత అమ్మాయిలు కంటే సిటిలలో పెరిగే ఆడపిల్లలే చిన్న వయస్సులోనే రజస్వల అవుతున్నారు. కారణాలు వెతికితే అడుగడునా కన్పిస్తున్నాయి. తినే ఆహారం, త్రాగే ద్రవాలు, ఆహారం నిల్వ చేసే బాక్సులు, ఇంటర్నెట్ ఇవన్నీ కూడా కారణాలే అంటే ఆశ్చర్యం కలుగుతుంది. పిసిబిడ్డల్లో నిద్రలేమి కూడా చిన్నారుల్లో ఈ సమస్యకు ఒక కారణం తెలిస్తే ముక్కున వ్రేలు వేసుకోవాలి. ప్రోటీన్ ఆహారం కోసం చికెన్ పై ఎక్కువ ఆధారపడి, వారానికి రెండుసార్లు కంటే ఎక్కువగా తీసుకోవడం మరొక కారణం బయటకు వెళ్లిన ప్రతిసారీ స్నాక్స్‌గానో, మెయిన్ కోర్స్‌గానో చికెన్‌ను పిల్లలు ఇష్టపడి తింటారు. పిల్లలు అడిగింది కొని ఇవ్వడం పెద్దల ఆనందం కూడా. అందేంటి చికెన్ మంచిదేగా? అంటారా! నిజమే, చికెన్ మంచిదే కానీ ఆ చికెన్ ఇచ్చే కోడిపిల్ల ఎదిగే క్రమంలోనే ఇబ్బంది. కోడి వేగంగా ఎదగడం కోసం ఇచ్చే మందులు ఆ చికెన్‌తో పాటే పిల్లల శరీరంలోనికి ప్రవేశిస్తున్నాయి. వాటి వలన ఈస్ట్రరోజన్ హార్మోన్స్‌లో అసమతుల్యత ఏర్పడి 'ఎండో క్రైన్ డిస్ రెప్టర్స్'కు కారణాలు అవుతున్నాయి. పాలు పరిపూర్ణ ఆహారం అని చిన్నప్పటి నుంచి చదివి, చదివి పిల్లల ఆరోగ్యం కోసం పాలు త్రాగిస్తూ ఉంటాం. కానీ ఆవులు, గేదెలకు పాలు పడటం కోసం 'ఆక్సిటోసిన్' అనే ఇంజెక్షన్ సాధారణంగా ఇస్తూ ఉంటారు. ఆ పాల ద్వారా ఆ మందు పాప శరీరంలో ప్రవేశించి హార్మోన్స్ వ్యవస్థను పాడు చేస్తుంది. స్కూల్‌కి వెళ్ళే పిల్లలకు లంచ్ బాక్స్ ఇవ్వడం సర్వసాధారణం. అయితే ఆ లంచ్ బాక్సే మన పిల్లల ఇబ్బందులకు కారణం అని ఊహించగలమా? Bisphenol-A సమ్మేళనాలు ఆ ప్లాస్టిక్ బాక్స్ తయారీలో ఉంటే ఆ ప్లాస్టిక్ బాక్స్ పెట్టిన ఆహారంలో బిపిఎ కెమికల్స్ చేరి, చిన్నారులు తక్కువ వయస్సులోనే ఋతుస్రావం అవడానికి అధికా కారణం అవుతుంది. ఆవుపాలు ఉత్పత్తికి కారణమయ్యే 'రీ కాంబినెంట్ బోవిన్ సోమా టోట్రరోపిన్ (ఆర్‌ఎస్‌బిటి) ప్రోటీన్ కూడా ఈ చిన్న వయస్సు రజస్వలకు కారణం అంటే నమ్మబుద్ధి కాదు. ఇప్పుడు నెట్ సహాయంతో ఫోన్ ద్వారా చదువుకోవడం, ఆన్లైన్ క్లాసులు వినడం కామన్ అయిపోయింది. కొన్ని సార్లు స్మార్ట్ ఫోన్ చేసే మాయాజాలం వలన తెలియకుండానే పసిపిల్లలు అడల్ట్ కంటెంట్ ఎక్కువగా చూడటం వలన పిట్యూటరీ గ్రంథిపై ప్రభావం చూపి, లైంగిక ప్రేరేపణకు గురి అవుతారు. అప్పుడు ఈ గ్రంథి హార్మోన్స్ విడుదల చేయ్యడం వలన కూడా యుక్త వయస్సు వేగంగా వచ్చేస్తుంది. నిజానికి పిల్లలలో ఈ చిన్న వయస్సు పెద్దరికాన్ని మనం కాస్తా జాగ్రత్తగా గమనిస్తే ఈ సమస్యను అరికట్టవచ్చు. మనం మన చిన్నారులను గమనించాల్సిన విషయాలు. వారిలో ఆందోళన కనపడినా, చంకలలో రోమాలు పెరుగుదల చూసినా, ఒకసారిగా పొడుగు పెరిగిన, శరీర బరువు ఒక్కసారి పెరిగినా, తగ్గినా.. ఇటువంటి 'ప్రీ కోసియస్ ప్యూబర్టి' లక్షణాలను గమనించగానే వైద్యులను సంప్రదించడం వలన చిన్న వయస్సులోనే వచ్చే ఇబ్బందును అధిగమించవచ్చు. బిపిఎ రహిత బాక్సులు వాడడం, చిట్టిముత్యాలను జాగ్రత్తగా గమనించడం మర్చిపోవొద్దు. చిట్టితల్లులకు వారి బాల్యాన్ని జుర్రుకోనిద్దాం. భవిష్యత్తు మహారాణులను స్వేచ్ఛగా ఎగురనిద్ధాం.

**- జి.వి. శ్రీనివాస్**

# జీవితం సంతృప్తిగా..

**బతకడం వేరు,** జీవించడం వేరు. బతకడంలో ప్రాణం మాత్రమే ఉంటుంది. సంతృప్తి చెందిన జీవితంలో అనుభూతి ఉంటుంది. ఒదిగి వుండటం తెలిసిన వాళ్లకే ఎలా అధిపత్యం చేయాలో తెలుస్తుంది. అన్నీ కోల్పోయినా ఆత్మ విశ్వాసం కోల్పోకూడదు. అదొక్కటే ఉంటేచాలు మనం కోల్పోయిన వాటన్నింటిన తిరిగి దక్కించుకోవచ్చును. మనల్ని గుర్తించాల్సిన అవసరం ప్రపంచానికి లేదు. మనలో ఏముందో ప్రపంచం గుర్తించేలా చేసుకోవాల్సిన బాధ్యత మన మీదే వుంది. అపుడే అది మనకు జోహార్లు అర్పిస్తుంది. మీరు తప్పు చేసినపుడు మీ తప్పును ఒప్పుకోండి. ఆ విషయంలో ప్రశ్నించినపుడు వివరణ ఇవ్వండి. మీకు సందేహం ఏర్పడినపుడు విమర్శించకండి.



ఎదుటివారి ఆలోచనల్ని గౌరవించకపోయినా పరవాలేదు. కాని అపహాస్యం చేయకండి. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక గొప్పతనం ఉంటుంది. మనకు దాన్ని చేసే గుణం ఉండాలి. అభినందించే మంచి మనసు కూడ ఉండాలి. మీరు చేరే గమ్యం, మార్గంలో ఎవరిని పూర్తిగా నమ్మకండి నిన్నుతప్ప. ఎవరి మీద ఆధారపడకండి. మీ ఆత్మవిశ్వాసంతో నడిచే సామర్థ్యం కలిగివుండాలి. పగిలిన అద్దాన్ని అతికించలేని అసహాయతను తలచుకొని రొధించటం కంటే సంస్కృతి నుంచి విసిరేసిన అద్దం అందాన్ని బతుకునిండా నింపుకోవడమే జీవితం. జీవితమనే వృక్షానికి కాసే పండ్లు అధికారం, సంపద అయితే ఆత్మీయులు, స్నేహితులు ఆ వృక్షానికి వేర్లు లేకపోయినా చెట్టు బతుకుతుంది. కాని వేర్లు లేకపోతే బతకలేదు. విజయం గొప్పది కాదు. సాధించినవాడు గొప్ప, బాధపడటం గొప్పకాదు, బాధను తుట్టకోవడం గొప్ప, బాంధవ్యాలు గొప్పకాదు, వాటిని నిలబెట్టేవాడు గొప్ప. మీ కోసం బతకడంలో మీకొక్క ఆనందం మాత్రమే ఉంటుంది. మిమ్ము ప్రేమించే వారి కోసం బతకడంలో మీ జీవితమే ఉంది. మాట అనేది, కంటిలో నలుసు కంటిని నలపకుండా తీయాలి. మనిషిని బాధపెట్టకుండా మాట వుండాలి. చెప్పవలసినవి సున్నితంగా చెప్పాలి. మనిషి మనసు అద్దం లాంటిది. దుమ్ముపడితే తూడవచ్చు. మనసు, అద్దం పగిలితే ఎంత ప్రయత్నించినా అతకదు. మాట మనుషులను దగ్గరకు చేస్తుంది. అదే మాట మనిషికి దూరం చేస్తుంది. మరచిపో, క్షమించు అన్న సూత్రం మానసిక శాంతికి దివ్వౌషధంగా పనిచేస్తుంది. మనల్ని అవమాన పరచిన వ్యక్తిపట్ల, మనకు కీడు చేసిన వ్యక్తి పట్ల, మన మనసులో చెడుభావం మసలుతూ ఉంటుంది. సంతోషమనేది నీవు కొనసాగించే సంబంధాల నుండో, నీవు చేసే ఉద్యోగం నుండో, నీ దగ్గర ఉన్న డబ్బు నుండో రాదు. అదీ మీ వద్దనే ఉంటుంది. ❑

# శుభాలందించే వినాయకుడు



**విఘ్నేశ్వరుడు అంటే** విఘ్నాలకు నాయకుడు. విఘ్నగణాలను ఆయన తన ఆధీనంలో వుంచుకొని భక్తుల ఆవిఘ్నాలను తొలగించి శుభాలను ప్రసాదిస్తూ ఉంటాడు. త్రిమూర్తుల తరువాత విశేషంగా పూజా లందుకునే దైవం వినాయకుడు. ఏ కార్యక్రమమైనా, ఏ పూజా అయినా నిర్విఘ్నంగా పూర్తి కావడానికి విఘేశ్వర పూజాతోనే ఆరంభమవుతుంది. ప్రతి శుభకార్యంలో తొలిసారిగా ఆరాధింపబడే దైవమైన వినాయకుడు భాద్రపద శుక్ల పక్షంలోని నాలుగో రోజున చతుర్థినాడు జన్మించినట్లు పురాణాలు చెబుతునడంతో ఆరోజును వినాయక చవితిగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. గణపతి వాహనం మూషికం. ఈ వాహనానికి ఒక ప్రత్యేకత ఉంది. మన ఇళ్లలో వున్న పదార్థాలను ముషికం ఎలా కాజేస్తుందో, అలాగే విఘేశ్వరుడి వాహనమైన ఎలుక జీవుల హృదయంలో వున్న ఆజ్ఞానాన్ని అపహరిస్తుంది కాబట్టి ముషికాన్ని ఆయన తన వాహనంగా చేసుకున్నటు పురాణాలు చెబుతున్నాయి. గణపతికి సర్వాంతర్యామి అయిన శివుడి మూషికరూపం ధరించాడని చెబుతారు. వినాయకుడుకి గజవదనం, చాటల్లాంటి చెవులు, చిన్న కళ్ళు కల్గిన ఆయన సర్పాలను ఆభరణాలుగా కల్గి ఉంటాడు. గణనాధుని చిరు నేత్రాలు సూక్ష్మబుద్ధికి సూచకంగా చెప్పారు. ఏదిక్కు నుండి పిలిచినా వారి మొరవిని ఆందుకునే వినాయకుడిని పూజిస్తే సర్వవిఘ్నాలు తొలగి సకల విద్యలు, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. దేవతలలో అగ్రగణ్యుడైన గణపతిని అర్చించి నట్లయితే, వారికి ఆస్వామి అనుగ్రహం లభించి ఆత్మజ్ఞానం సిద్ధిస్తుందంటారు. ఇక వినాయక చవితినాడు ప్రతి వీధిలోనూ వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, తొమ్మిది రోజులు పాటు పూజించి ఆ తరువాత నిమజ్జన చేస్తారు. ఈ నిమజ్జనానికి ఒక కారణం ఉంది. యంత్ర ప్రతిష్ఠ జరగనందున తాత్కాలికంగా ప్రతిష్ఠించిన విగ్రహాల రూపురేఖల్లో మార్పులు వచ్చి దోషం ఏర్పడుతుంది. కాబట్టి నిమజ్జన చేయాలని శాస్త్రం చెబుతోంది. అప్పటివరకు తొమ్మిదిరోజులపాటు ఎంతో వైభవంగా పూజలందుకున్న వినాయక విగ్రహాలు నీటిలో వదలగానే రూపురేఖలు కోల్పోయి నీటిలో కలిసిపోతాయి.



**- కాయల నాగేంద్ర.**

ఆధ్యాత్మికం

# నిమ్మకాయ బెల్లం పచ్చడి..

నిమ్మకాయలు- పది, బెల్లం-అరకప్పు, జీలకర్ర-నాలుగు టీస్పూన్లు, ఎండుమిర్చి-ఇరవై, ఉప్పు- రుచికిసరిపడా.

**తయారీ విధానమిలా!...**

- నిమ్మకాయలను నాలుగు ముక్కలుగా కట్‌చేయాలి. ముక్కల్లో ఉన్న గింజలన్నింటినీ తీసేయాలి (గింజలు ఉంటే పచ్చడి చేదుగా వస్తుంది).



- నిమ్మకాయ ముక్కలు, జీలకర్ర వేసికచ్చాపచ్చాగా పేస్టుచేయాలి.
- ఎండుమిర్చి, బెల ంను కలిపి పొడిచేయాలి. ఇప్పుడు నిమ్మకాయ పేస్టులో ఎండుమిర్చి పొడి, రుచికి సరిపడా ఉప్పువేసి కలపాలి.
- తాలింపు కావాలంటే వేసుకోవచ్చు. తాలింపులేకపోయినాబావుంటుంది.
- ఈ చట్నీని వెంటనే కూడా తినవచ్చు. కానీ రెండుమూడు రోజులు మాగాక మరింత రుచిగా ఉంటుంది.
- ఇడ్లీ, దోశ, పరాటా, చపాతీ, అన్నంలోకి ఈ చట్నీ చాలా బావుంటుంది. ❑

**చెలిచిట్కా**



లెదర్ బ్యాగులను అరటి తొక్కలతో రుద్ది పొడివస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# పిల్లలకు దాచడం నేర్పాలి

**పిల్లల్ని గారా బంగా చూసు కోవడమంటే అడిగిందల్లా కొనివ్వడం కాదు. ఆర్థిక క్రమశిక్షణ కూడా నేర్పాలి. పొదుపు, మదుపు అంటే ఏంటో చెప్పాలి. బళ్లో నేర్పని పాఠాలివి.**



- చిన్న వయసులో డబ్బు విషయాలు పిల్లలకి అర్థం కాకపోవచ్చు. అయినా సరే, క్రమం తప్ప కుండా వారితో పొదుపు చేయించండి. అలవాటు పడతారు. బంధువులు, సన్నిహితులు డబ్బు రూపంలో ఇచ్చిన మొత్తాన్ని వారి అవసరాలకు ఎలా ఉపయోగించ వచ్చో చెప్పండి.
- పిల్లలకి డబ్బంటే ఏంటో తెలియకపోయినా దానికోసం ఆరాటపడుతుంటారు. అందుకే కాస్త ఊహ తెలిసినప్పటినుంచే కిడ్డీ బ్యాంకులో ఎలా దాచుకోవాలో చెప్పాలి. ఇంకాస్త పెద్దయ్యాక వీధి చివర పోస్టాఫీసులో పొదుపు ఎలా చేయొచ్చో చూపించొచ్చు. వారు దాచుకున్న మొత్తాలతోనే చిన్న చిన్న అవసరాలను తీర్చండి. అలా చేస్తే దీర్ఘకాలంలో తమకునచ్చినవి అలా కొనుక్కోవడానికి ప్రణాళిక వేసుకుంటారు. తమ అవసరాలు తామే తీర్చుకునేలా డబ్బుని రూపాయి రూపాయీ పోగేసుకునేలా ఉత్సాహపరచండి. వారికి అదెంతో సంతృప్తినిస్తుంది. పైగా ఎవరిమీదా ఆధారపడని వ్యక్తిత్వం అలవడుతుంది.
- పిల్లలకు ఖర్చు పెట్టడమే కాదు.. వాటిని ఆదా చేయడమూ తెలియజేయాలి. వారి స్థాయికి తగ్గ డబ్బులు ఇచ్చి.. కొన్ని వస్తువులు చెప్పి బడ్జెట్ వేయమనండి. దానిలో పొదుపుకీ స్థానం ఇవ్వమని చెప్పండి. దానికో ఖాతానూ రాసుకోమనండి. తేదీల వారీగా ఎంత మొత్తం దాస్తున్నారో లెక్కుంటుంది మరి. దీనివల్ల వారికి కచ్చితత్వం అలపడుతుంది. ❑

# హెన్నా ఎలా పెట్టుకుంటున్నారు?

**ఈ రోజుల్లో జుట్టు పోషణకు, తెల్ల వెంట్రుకలు కనిపించకుండా చేసేందుకు గోరింటాకుని తలకు ఎక్కువగా పెడుతున్నారు. ఇంతకీ దీన్నెలా పెట్టుకోవాలో తెలుసా?**

❖ తలస్నానం చేసి ఆరుబటెట్టుకున్న జుట్టుకే హెన్నాను పట్టించాలి. చాలామంది మురికి తలమీద ప్యాక్ వేస్తుంటారు. ఇలా చేయడం వల్ల ప్రయోజనాలకంటే సమస్యలే ఎక్కువగా వస్తాయి.

❖ ముందుగా టీ/కాఫీ డికాక్షన్‌ని మరిగించి పెట్టుకోవాలి. ఇప్పుడు కప్పు చొప్పున మెహెందీ పౌడర్, మందారాకుల పొడిని అందులో వేసి కలపాలి. రెండు గంటల తర్వాత దీనికి కోడిగుడ్డులోని తెల్లసొన చేర్చి బాగా గిలకొట్టి ఈ మిశ్రమాన్ని తలకు పట్టించాలి. అరగంటయ్యాక చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. మర్నాడు గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి. మీరు కోరుకున్న ఫలితం దక్కుతుంది.

❖ గోరింటాకు జుట్టుకి పోషణ అందిస్తుంది. రంగు మారకుండా, జుట్టు రాలకుండా చేస్తుంది.



అలాగని దీన్ని నేరుగా తలకు పెడితే మాడు పొడిబారి, చుండ్రు సమస్య తలెత్తొచ్చు. అందుకే, కురులను మృదువుగా మార్చే మెంతులు, పెరుగు, మందారపొడి వంటివేటినైనా జత చేయండి.

❖ కప్పు బీట్‌రూట్ రసంలో పావు కప్పు హెన్నా పొడి, చెంచా ఆలివ్ నూనె, చెంచా నిమ్మరసం, అరచెంచా సెనగపిండి కలిపి మూడు గంటలు నానబెట్టండి. తర్వాత బాగా కలిపి తలకు పూత వేస్తే సరి. నలభై నిమిసాల త్వాత నీళ్లతో కడిగేసి గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేయండి. ఈ పదార్థాల్లో ఉండే పోషకాలు జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతాయి. తగిన పోషణ అందించి నిగనిగలాడేలా చేస్తాయి. ❑

వార్త

ఒక్క శత్రువు కూడా లేనివాడికి, ఒక్క మిత్రుడు కూడా ఉండడు.
-డేవిడ్ హ్యూమ్
-ఆల్‌ఫ్రెడ్ టెనిసన్

# చరిత్రలోకి 75 యేళ్ల పార్లమెంటు

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 75ఏళ్ల ప్రస్థానంలో నడిచిన పాతపార్లమెంటు భవనం ఇపుడు తెరమరుగవుతోంది.

ఎన్నో కీలక ఘట్టాలు, కీలకమైన చర్చలు, అత్యంత ముఖ్యమైన చట్టాలను సాధించుకున్న ఈ పార్లమెంటు భవనం ఇపుడు రాజ్యాంగ సదన్‌గా మారుతోంది. సభ్యుల భావో ద్వేగాలకు, ఎన్నో చరిత్రాత్మక ఘట్టాలకు ఈభవనం వేది కగా నిలిచింది. 75 ఏళ్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో ఆనాడుఅద్భుత ఇంజనీరింగ్ నైపుణ్యంతో రూపొందిన ఈ భవనం స్థానంలోనే ఇపుడు కొత్త పార్లమెంటు భవనం వచ్చింది. పవిత్ర గణేశచతుర్థి సందర్భంగా ప్రారంభం అయిన ఈ కొత్తభవనంలో మొట్టమొదటి బిల్లుగా మహిళా బిల్లు చర్చకు వచ్చింది. అమృత్‌కాల్ సమయంలో పార్లమెంటరీ వ్యవస్థ ప్రస్థానం సమీక్షించుకోడానికే ఈ ప్రత్యేక సమావేశాలు కూడా ఏర్పాటయ్యాయి. ప్రపంచంలో అత్యంత యువశక్తి ఉన్న ఆసియాదేశాల్లో భారత్ ముందువరుసలో ఉంది. 2011 జనాభా లెక్కలప్రకారం 66శాతం జనాభా 35 ఏళ్లలోపు వారే కావడం విశేషం. లోక్‌సభలో ఈ యువతరం శాతం చూస్తే పూర్తిగా నిరాశేకలుగుతుంది. మొత్తం 545 మంది సభ్యులున్న ప్రస్తుత లోక్‌సభలో 35 ఏళ్లలోపు ఉన్నవారి సంఖ్య కేవలం 21మంది మాత్రమే. అక్షరాస్యత అంతంతమాత్రంగానే ఉన్న పేదరికం విలయ తాండవం చేస్తున్న సమయంలో ఏర్పడిన 1952 తొలి లోక్‌సభలో యువసభ్యుల సంఖ్య 82. ఆ రికార్డు ఇప్పటికీ అదే కొనసాగుతోంది. అంటే రానురాను చట్టసభల్లో యువతకు ప్రాధాన్యం తగ్గుతున్నదన్నది అవగతం అవుతోంది. ప్రపంచదేశాల్లోనే భారత్ యువజనాభా ఉన్న దేశంగా ఆవిర్భవించినా చట్టసభల్లో యువత ప్రాతినిధ్యం గణనీయంగా పడిపోయింది. తొలి లోక్‌సభలో ఎంపిల సగటు వయస్సు 46.5 అయితే ప్రస్తుత లోక్‌సభలో సగటు వయసు 55 ఏళ్లు అంటే వయసు రీత్యాకూడా భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. అప్పటితో పోలిస్తే పనిదినాలు కూడా తగ్గిపోయాయి. మొట్టమొదటి లోక్‌సభలో పనిదినాలు కనీసం 100 రోజులకు తగ్గకుండా ఉన్నాయి. 1952 నుంచి 1965 వరకూ కూడా ప్రభుత్వ ఆర్డినెన్సులు రెండంకెల సంఖ్యను దాటిపోలేదు. అయితే రెండుదశాబ్దాలుగా మాత్రం ఈ ఆర్డినెన్సులు సంఖ్య రెట్టింపు అవుతోంది. 1980 నుంచి చూస్తే మరింతగా పెరిగాయి సంకీర్ణ ప్రభుత్వాల శకంగా మారిన 1990లలో ఈసంఖ్య మరింత పెరిగింది. 2002నుంచి 2012మధ్య కొంతమేర తగ్గినప్పటికీ ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత సభా నిర్వహణలో అంతరాయం కారణంగా ఆర్డినెన్సులు పెరిగిపోయాయి. తొలినాళ్లలో ఉభయ సభల్లో ప్రశ్నోత్తరాలకు అత్యంతప్రాధాన్యం ఉండేది. దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలు అంశాలపై సభ్యులు ప్రభుత్వాలను నిలదీసి ప్రశ్నించేవారు. కొన్ని అంశాల్లో ప్రభుత్వాన్ని అప్రమత్తంచేసేవారు. అటువంటిది రానురాను ప్రశ్నోతరాలు, జీరో అవర్లు కూడా తగ్గిపోతున్నాయి. ప్రశ్నోత్తరాలపై లోక్‌సభలో వెచ్చిస్తున్న పూర్తి సమయం కూడా తగ్గుతోంది. తొలిలోక్‌సభలో 15శాతం సమయం కేటాయించింది. అంటే 551 గంటల 51నిమిషాలు కేటాయించిందన్నమాట. అదే 14వ లోక్‌సభ నాటికి ఆ సమయం కాస్తా 11.4శాతానికి పడిపోయింది. పార్లమెంటరీ చరిత్రలో డిప్యూటి స్పీకర్ లేని చరిత్ర కూడా నమోదయింది. లోక్‌సభలో స్పీకర్‌ను ఎన్నుకున్న తర్వాత డిప్యూటీ స్పీకర్‌ను కూడా ఎంపికచేసి నియమించడం రివాజు. అయితే ప్రస్తుత 17వ లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీగానే ఉంది. ఎవ్వరినీ ఉప సభాపతిగా ఎన్నుకోకపోవడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యవ్యవస్థకు మచ్చతెచ్చేదిగా ఉంది. కొంతలో కొంత సంతోషించాల్సిన సమయం ఏమంటే మహిళలప్రాతినిధ్యం పెరుగుతున్నది. తొలిసభలో 22 మంది అంటే 4.41శాతం మంది మహిళా ఎంపిలుంటే ప్రస్తుత సభలో వారి సంఖ్య 78కి పెరిగింది. అంటే 14.36శాతంగా ఉంది. ఈ రిజర్వేషన్ బిల్లు అమలుకు వస్తే ఉభయ సభల్లో 33శాతం మహిళా రిజర్వేషన్లు అమలు అవుతాయి. లోక్‌సభ ఎన్నికల చరిత్రలో ఇంత పెద్దసంఖ్యలో మహిళలు ఏ సభలోనూ లేరు. మహిళలకు ఇవ్వాలని రాజకీయపార్టీలు డిమాండ్ చేస్తున్న 33శాతం రిజర్వేషన్లు అమలుకు వస్తే మరింతగా పెరిగే అవకాశం ఉంది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాతనే కొత్త రిజర్వేషన్ బిల్లు అమలుకు వస్తుందనిముందే తెలిసింది. అంటే 2029 నుంచి మహిళా ప్రాతినిధ్యం చట్టసభల్లో పెరుగుతున్నదన్నమాట. మహిళల శాతంపెరుగుతున్నా ఎన్నికల్లో పోటీ చేసే మహిళాప్రతినిధుల సగటు కూడా పెరుగుతోంది. తొలి లోక్‌సభలో 45 మంది ఎన్నికల బరిలో నిలిస్తే 2019లోజరిగిన ఎన్నికల్లో ఏకంగా 726 మంది పోటీపడ్డారు. పాతపార్లమెంటుభవనంలో ఎన్డీయే ప్రభుత్వం అమలుకు వచ్చిన తర్వాత అత్యంత కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి అధికరణం రద్దు, రెండుకేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడం, ట్రిపుల్ తలాక్ రద్దు బిల్లు, ఉమ్మడి పౌరస్మృతి సవరణ బిల్లు, ఇటీవలి కాలంలో జరిగిన ఢిల్లీ ప్రభుత్వ అధికారుల నియామకాలు, బదలీల బిల్లు అందుకు సంబంధించిన ఆర్డినెన్స్ వంటివి కీలకంగా నిలిచాయనడంలో ఎలాంటి సందేహంలేదు. అదేవిధంగా అయోధ్య రామాలయవివాదం, బాబ్రీమసీదు విధ్వంసం వంటి అంశాలు కూడా ఎడతెరిపిలేని చర్చకు వచ్చాయనే చెప్పాలి. ఎన్నో కీలక బిల్లులు, మరెన్నో అత్యంతప్రాధాన్యమైన ఆర్డినెన్సులు అమలుకు వచ్చిన ఉభయసభల్లో సభ్యుల హాజరు మాత్రం పలచగానే ఉందని చెప్పక తప్పదు. 75 ఏళ్లపార్లమెంటరీ వ్యవస్థకు తీపిగుర్తుగా నిలిచిన ప్రస్తుత పార్లమెంటుభవనం కాలగర్భంలో కలిసిపోకుండా ఉండేందుకుగాను రాజ్యాంగసదన్‌గా స్మరించుకునేందుకు పెద్దలు చేసిన నిర్ణయం బహుదా ప్రశంసనీయం అని చెప్పాల్సిందే.

ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులో నుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.



స్వామి వివేకానంద

ప్రపంచం మొత్తం మన నుండి తొలగినప్పుడు, మన ప్రపంచంలోకి అడుగు పెట్టినవాడే నిజమైన మిత్రుడు.



నేతాజీ

## ప్రజావాక్కు



### పోస్టులను క్రమబద్ధీకరించాలి

తెలంగాణ ప్రభుత్వంకాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసేందుకు 26ఫిబ్రవరి 2016న జిఒ నెంబర్ 16ను తీసుకొచ్చింది. దీనికి అనుగుణంగా అసెంబ్లీలో 1,1600మంది రెగ్యులరైజేషన్‌కు అసెంబ్లీ ఆమోదించింది. కానీ 30ఏప్రిల్ 2023న తెలంగాణ రాష్ట్రసచివాలయ ప్రారంభోత్సవం సందర్భంగా 5,500 మందిని మాత్రమే రెగ్యులరైజ్ చేస్తూ జిఒ నెంబర్ 38ని విడుదల చేస్తూ ఇంటర్మీడియేట్‌లో పనిచేస్తున్న 3,550 మందికిగాను 3,093 మందిని మాత్రమే క్రమబద్ధీకరించడానికి అనుమతినిచ్చింది. గత 23ఏళ్లగా ప్రభుత్వ కళాశాలలో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ, వారికి ఉపాధి కల్పించే కోర్సులు బోధించేప్రభుత్వ కళాశాలలను కాపాడుతున్న తమకు, పోస్టులులేవనే కారణంతో రెగ్యులరైజేషన్ మొదటి లిస్టులో కలపకుండా వదిలేయడం జరిగిందని వారు ఆవేదన చెందుతున్నారు.ఉద్యోగాలు రెగ్యులర్ కాకపోవడం వలన సమాజంలో తోటి అధ్యాపకుల నుంచి ఎన్నోరకాల అవమానాలు ఎదుర్కొంటున్నారు.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### ప్రభుత్వ బడుల్లో అల్పాహారం

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుభవార్త తెలిపింది. దసరా కానుకగా అక్టోబరు 24 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు చదువుతున విద్యార్థులకు ముఖ్యమంత్రిఅల్పాహార పథకం అందించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం హర్షణీయం. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పోషకాహారం అందించడంతోపాటు వారికి చదువుపట్ల ఏకాగ్రతను పెంచే దిశగా ఈపథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయి. ఈ పథకం ప్రారంభమైతే విద్యార్థులు ఉదయాన్నే పాఠశాలకు వచ్చిఅల్పాహారంచేసి,చక్కగా చదువుకొని పాఠశాలలోనే మధ్యాహ్నభోజనంచేసి సాయంత్రం ఇంటికి వెళ్లవచ్చు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నిధులు విడుదల చేయాలి

జిల్లా పరిషత్‌లకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలి. గతంలో ఒక వెలుగు వెలిగిన జిల్లా పరిషత్‌లు ప్రస్తుతం నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. కొత్తగాఏర్పడిన జిల్లా పరిషత్‌లకు నిధుల కొరత, ఫర్నీచర్ కొరతతో ఇబ్బందిపడుతున్నాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నూతన జిల్లా పరిషత్‌లకు అధిక నిధులతోపాటు సిబ్బందిని కూడా కేటాయించాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### సాగర్ ఆయకట్టు కింద క్రాప్ హాలిడే

ఈ వర్షాకాలంలో కృష్ణానది ఎగువ నుండి వరద నీరు రాకపోవడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు లేకపోవడం డెడ్ స్టోరేజ్‌కి చేరుకోవడంతో రైతుల ఆశలు నిరాశకావడం, ఐదు జిల్లాల్లో దాదాపు పదిలక్షల ఎకరాల భూముల్లో పంటలు లేకపోవడంతో రైతులు తమపంటలకు సెలవు ప్రకటించడం ప్రభుత్వం కూడా ఆందోళన చెందవచ్చు రైతులతోసహా. ఎందుకంటే సాగర్ ఆయకట్టుకింద ఎక్కువగా వరిసాగు చేస్తారు. పంటలకు సెలవు ప్రకటించడంతో రాష్ట్రంలో వరి తగ్గి బియ్యానికి ధరలు పెరగవచ్చు.అంతేకాకుండా రైతులకు ఆదాయంపోతుంది. కూలీలకు పని దొరకదు. రైస్ మిల్లులకు పని ఉండదు. రైతుల చేతుల్లో డబ్బు లేకపోవడంతో అప్పులు తీర్చలేరు. కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. ఇన్ని సమస్యలతో అన్ని వర్గాలు నష్టపోతాయి. అందుచేత ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ పంటలు ప్రోత్సహించాలి. విరివిగా బోరు బావులకు రైతులకు ఆర్థిక సహాయం అందించి 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

### సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

రాష్ట్రప్రభుత్వం ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించాల్సిన చేనేత సహకార సంఘాల ఎన్నికలను పూర్తిగా మరచిపోయింది. దీంతో చేనేత సంఘాలకు పాలకవర్గాలు ఉన్నాయా లేదా అనే సందేహం వ్యక్తమవుతోంది.ప్రభుత్వ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు,మత్స్యసహకార సంఘాలు, ఇతర సంఘాలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించి ఒక చేనేత విషయంలోనే నిర్లక్ష్యంప్రదర్శిస్తోంది.2013లో ఎన్నికలు నిర్వహించింది.అయితే 2018సంవత్సరంలో కాల పరిమితి పూర్తయినా అప్పటి నుంచి ఇప్పటి వరకు పర్సన్ ఇంఛార్జిలనే నియమించి కార్యకలాపాలు చేస్తోంది. ఇప్పటికే చేనేత కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు.ప్రభుత్వం చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల సదుపాయాలన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

-కూరపాటి శ్రావణ్, జనగామజిల్లా

### మహిళా బిల్లుకు మోక్షం కల్పించాలి

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో మహిళా బిల్లుతోపాటుగా ఎస్సీ వర్గీకరణ అంశాలపై చర్చ జరగాలి. ఇట్టి అంశాలపై సంవత్సరాలుగా పోరాటాలు జరుగుతున్నాయి. ఈ చట్టాలు అమలు అయితే చాలా మందికి మేలు జరుగుతుంది. అన్ని రాజకీయ పార్టీలు ఈ విషయంలో ఏకతాటిపై తీర్మానం చేయాలి. బిల్లుకు మోక్షం కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జమిలి ఎన్నికలు ఆచరణకు సాధ్యమేనా?

**ఎక్కువసార్లు ప్రజలు ఎన్నికలలో పాల్గొనడం కూడా ఒకందుకు మంచిది. రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగని మనస్తత్వం క్రమేపీ ప్రజలు అలవర్చుకొంటే ఎన్నికలకు మించిన ఆయుధం మరొకటి లేదు. జమిలి ఎన్నిక లను గురించి రాజకీయ నాయకులు తర్జనభర్జనలు పడుతున్నప్ప టికినీ ఆ ఎన్నికలు ఆచరణ సాధ్యం కావేమోనన్న దృక్పథం బలపడుతున్నది. అసెంబ్లీ వేరు, లోక్‌సభ వేరు అనైది సైద్ధాంతిక పరంగా ఫెడరలిజాన్ని నిలిపే కట్టడం! దానిని అవసరానికి తగ్గట్లు వాడుకొనే అవకాశం బహు తక్కువ. జమిలి ఎన్నికలు సూత్రప్రాయంగా అంగీకరించినా ఆచరణలో ఏర్పడే ప్రతిబంధ కాలతో ఏ ఎన్నికలు ఆ ఎన్నికలే అన్న స్థితిని అంగీకరించక తప్పదు. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యమా అన్న ప్రశ్న అందుకే నిరంతరం వెంటాడుతూనే ఉంటుంది.**



రావులపాటి సీతారాంరావు

రాజ్యాంగం ప్రకారం మనది సమాఖ్య ప్రభుత్వం (ఫెడరల్ గవర్నమెంట్). ఏకీకృత ప్రభుత్వం (యూనిటరీ గవర్నమెంట్) కాదు! అందువల్ల సమాఖ్య ప్రభుత్వంలో కొన్ని ప్రతిబంధకాలు ఎంత వద్దనుకున్నా అడ్డు తగులుతూనే ఉంటాయి. భారతదేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ అలాంటిదే! సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాల్సిన సమయంలో లోక్‌సభ ఎన్నికలతోపాటు అన్ని రాష్ట్రాలలోని అసెంబ్లీల ఎన్నికలు జరగడం 1960 సంవత్సరం వరకు ఆనవాయితీగా ఉండేది.కానీ ఆ సంవత్సరం చివర్లో ఒకేసారి ఎన్నికల ప్రక్రియకు అవాంతరం ఏర్పడింది. కారణం 356 ఆర్టికల్‌ను కేంద్ర ప్రభుత్వం వాడటం వల్ల! ఈ ఆర్టికల్ ప్రకారం రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలను సస్పెండ్ లేక డిస్‌మిస్ చేసే అధికారం ఇచ్చింది. అంతే కాదు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో విశ్వాసం కోల్పోయిన ప్రభుత్వాలు అధికారం వదులుకోక తప్పదు. అప్పుడు తప్పనిసరిగా ప్రజలలోకి వెళ్లి (ఎన్నికల ద్వారా) అధికారం సంపాదించుకోక తప్పదు. అందువల్ల ఎంత వద్దనుకున్నా కొన్ని రాష్ట్రాలలో ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలతో కలిసి నిర్వహించే వెసులుబాటు లేని తప్పని పరిస్థితి. సార్వత్రిక ఎన్నికలు అన్ని రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికలతోపాటు కేంద్రంలోని లోక్‌సభ ఎన్నికలు జరిగే ప్రక్రియగా ప్రస్తుతం భావించలేం. ఏ ఎన్నికల దారి ఆ ఎన్నికలదే. ఆనిజాన్ని మన దేశంలోని రాజకీయ నాయకులు ఒప్పుకోక తప్పదు. జమిలి ఎన్నికల ప్రస్తావన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సమావేశాల్లో జరుగుతుందని అందరూ అనుకుంటున్న ఈ తరుణంలో ఈ జమిలి ఎన్నికల లాభనష్టాలను బేరీజు చేసుకోవాల్సిన అవసరం ఆసన్నమయింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగితే రెండు లాభాలు స్పష్టంగా గోచరిస్తున్నాయి.ఒకటి ఎన్నికల ఖర్చు తగ్గుతుంది. ఎన్నికల సంరంభం రెండుసార్లు ప్రజలు అనుభవించాల్సిన అవసరం లేదు. రెండు రాజకీయ పార్టీలు అసెంబ్లీ ఎన్నికల నుంచి లోక్‌సభ, లోక్‌సభ ఎన్నికల నుంచి అసెంబ్లీ శాశ్వతంగా ఎన్నికల కోసం ప్రచారాల్లో మునిగితేలాల్సిన అవసరం లేదు. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికల నిర్వహణే అన్న ఆలోచన ఉండదు. అంతేకాదు అయిదు సంవత్సరాలు ప్రభుత్వాలు అభివృద్ధి దిశగా ప్రయత్నాలు చేసే సమయం పుష్కలంగా దొరుకుతుంది. జమిలి ఎన్నికలు కుదరవు అనుకొనే వారి ఆలోచనలు మరోవిధంగా ఉన్నాయి. ఎన్నికల ఖర్చును దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామ్య ప్రక్రియను తాకట్టుపెట్టి, కిరాణ దుకాణదారు మాదిరి లాభనష్టాలు బేరీజు వేసుకోవాల్సిన అవసరంలేదు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాల పేరిట ఖర్చు చేసే క్రమంలో జమిలి ఎన్నికల ఖర్చు ఏపాటిది! అయినా అసెంబ్లీ ఏ కారణం చేతనైనా అర్థాంతరంగా రద్దయినప్పుడు అసెంబ్లీ ఎన్నికలే జరుగుతాయి కానీ ఆ రాష్ట్రానికి సంబంధించిన లోక్‌సభ సభ్యుల ఎన్నికలు జరగవు కదా! రాష్ట్రాల ఎన్నికలు ఎప్పుడు ఏవిధంగా జరుపుకోవాలన్నా కనీస స్వేచ్ఛ ఈ ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలకు దక్కకపోవడం ఫెడరల్ విలువలకే సవాలు లాంటిది! నిజానికి కేంద్రానికి సంబంధించిన మంత్రులూ, జాతీయ రాజకీయ నాయకులు



రాష్ట్ర ఎన్నికల తతంగంలో పాల్గొంటూ వారి విలువైన సమయాన్ని, ఆర్థిక వనరులను కోల్పోవడం అవసరమా? రాష్ట్రాలలోని రాష్ట్ర నాయకులే అక్కడ జరిగే ఎన్నికల్లో పాలుపంచుకుంటే జాతీయ నాయకులు అనవసరపు శ్రమ నుంచి విముక్తులవుతారు. ఆ విషయం కేంద్రంలోని జాతీయ నాయకులు, జాతీయ పార్టీలు ఎందుకు పరిగణనలోకి తీసుకోవడం లేదో అర్థంకావడం లేదని జమిలి ఎన్నికలను ఒప్పుకోనివారి వాదం! కానీ కేంద్రీకృత రాజకీయ సమీకరణాలతో రాజకీయ పార్టీలతో నడిచే మన వ్యవస్థలో ఈ విధమైన విడగొట్టే విధానం సరికాదేమో! మనది ఫెడరల్ ప్రభుత్వం అయినా ప్రధానమంత్రి దేశ రాజకీయాలలో ప్రధాన సూత్రధారి! ఒక విధంగా ప్రసిడెన్షియల్ విధానానికి దగ్గరగా మన ప్రధానమంత్రి వ్యవహారశైలి కాలక్రమేణా రూపుదిద్దుకుంది! అందుచేత భారతదేశ ఎన్నికలు ప్రధాన మంత్రి రాష్ట్రాలలో ముఖ్యపాత్ర నిర్వహించకుండా, భవిష్యత్తులో కూడా జరిగే అవకాశం కనపడటం లేదు.జమిలి ఎన్నికలు కాదనేవారు మరోముఖ్యమైన విమర్శ చేస్తున్నారు. దాదాపు 1.4 బిలియన్ ప్రజలు ఉన్న మనదేశంలో రాష్ట్రాలలో కాని, కేంద్ర పరిధిలోని కానీ, ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం కష్టం. అంచెలంచెలుగా నిర్వహించక తప్పదు. ఒక్కసారి జమిలి ఎన్నికలు జరుపకలిగినా ప్రతిసారీ అలా నిర్వహించగలగటం కష్టం. ఫెడరలిజం ప్రజాస్వామ్యం ఒప్పుకున్న తర్వాత జమిలి ఎన్నికల నిర్వహణ అంత తేలికయినా వ్యవహారం కాదు. సమాఖ్య ప్రభుత్వంగా రూపొందించుకొనడానికి అనేక కారణాలు ఉన్నాయి. భిన్నత్వంలో ఏకత్వం సహజ సిద్ధమైన భారతదేశ రాజకీయ, సాంస్కృతిక,సాంఘిక, సమాజపరమైన విధానాలకు అడ్డంపడుతుండటం చేతనే జమిలి ఎన్నికలు కొంచెం కష్టతరమైన ప్రక్రియగా మారింది. ప్రజాస్వామ్యపరంగా రాష్ట్రాలలోని కొన్ని అంశాలు జాతీయ వ్యవస్థలోని అంశాలలో ఇమడలేవేమో అన్న అనుమానం రాజ్యాంగం నిర్మించిన వారికి ఉండటం చేతనే ఎన్నికల ప్రక్రియలో ఈ వెసులుబాటు కలిగించినట్లయింది. ఒక విధంగా మన రాజ్యాంగం 'చెక్స్ అండ్ బాలెన్సెస్' ఉండే తరహాలో బహుళత్వాన్ని మన ఫెడరల్ ప్రభుత్వ విధానంలో అమర్చిందేమో నన్న భావన కూడా విజ్ఞులకు కలగక మానదు! పార్లమెంటులో లోక్‌సభ, రాజ్యసభ, అసెంబ్లీలో అసెంబ్లీ- కౌన్సిల్ ఏర్పరచడంతో ఎప్పటికప్పుడు అధికారాలను సమన్వయం చేసే ఏర్పాటుతోబాటు మితిమీరిన అధికారాన్ని కేంద్రీకృతం చేయడాన్ని కూడా అరికట్టగలిగింది.మన రాజ్యాంగం రికాల్-ప్లెబిసైట్ లాంటి అంశాలనుపొందుపర్చలేదు.ఎన్నికలు ఒక్కటే ప్రజలకు ఏర్పాటు చేసిన ప్రజాస్వామ్య వ్యవస్థ! ఓటింగ్ ప్రక్రియ ద్వారానే వారి ప్రతినిధులను తమను రిప్రజెంట్ చేసేందుకు పంపుతున్నారు. లోక్‌సభను రాజ్యసభ ఒకవిధంగా ఎప్పటికప్పుడు చెక్‌చేసే విధానాన్ని రాజ్యాంగం ఇచ్చింది. రాష్ట్రాలలోనూ, కేంద్ర పరిధిలోనూ క్రమపద్ధతిలో అవసరం మేర ఎన్నికలు జరుగుతండటం చేత 'రికాల్' అవసరం లేదన్న అభిప్రాయం కలుగుతున్నది. ఎక్కువసార్లు ప్రజలు ఎన్నికలలో పాల్గొనడం కూడా ఒకందుకు మంచిది. రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగని మనస్తత్వం క్రమేపీ ప్రజలు అలవర్చుకొంటే ఎన్నికలకు మించిన ఆయుధం మరొకటి లేదు. జమిలి ఎన్నికలను గురించి రాజకీయ నాయకులు తర్జనభర్జనలు పడుతున్నప్పటికినీ ఆ ఎన్నికలు ఆచరణ సాధ్యం కావేమోనన్న దృక్పథం బలపడుతున్నది. అసెంబ్లీ వేరు, లోక్‌సభ వేరు అనైది సైద్ధాంతిక పరంగా ఫెడరలిజాన్ని నిలిపే కట్టడం! దానిని అవసరానికి తగ్గట్లు వాడుకొనే అవకాశం బహు తక్కువ. జమిలి ఎన్నికలు సూత్రప్రాయంగా అంగీకరించినా ఆచరణలో ఏర్పడే ప్రతిబంధ కాలతో ఏ ఎన్నికలు ఆ ఎన్నికలే అన్న స్థితిని అంగీకరించక తప్పదు. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యమా అన్న ప్రశ్న అందుకే నిరంతరం వెంటాడుతూనే ఉంటుంది. ●

# జి20 దేశాలలో భారత్ స్థానం!

డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

జి-20 దేశాలు ప్రపంచంలో 85 శాతం జిడిపిని 75 శాతం అంతర్జాతీయ వాణిజ్యాన్ని 66.67శాతం జనాభాను కలిగి ఉన్నాయి. భారత్ ప్రపంచం ఆర్థిక వ్యవస్థలో 7.2 శాతాన్ని కలిగి జనాభాలో 17.76 శాతాన్ని అనగా జనాభా రీత్యా నెంబర్ వన్ స్థానంలో ఉంది. అయితే ఒకప్పుడు 1700 సంవత్సరంలో 27.36 శాతం జనాభాతో 24.43 జిడిపినీ కలిగి ఉన్న దేశం మనది. అయితే వలస పాలనలో 1950 నాటికి ఈ జిడిపి 4.17శాతానికి పడిపోయింది. జనాభా కూడా ప్రపంచంలో 14.11 శాతానికి తగ్గిపోయింది. ఈ రీత్యా భారత్ సాధించిన అభివృద్ధి అంతంత మాత్రమే.జి20 దేశాలైన భారత్, ఆస్ట్రేలియా, చైనా, ఇండోనేషియా, జపాన్, సౌత్‌కొరియా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, రష్యా, టర్కీ యునైటెడ్ కింగ్డమ్, యూరోపియన్ యూనియన్, అర్జెంటీనా, బ్రెజిల్ మెక్సికో, కెనడా, యునైటెడ్ స్టేట్స్ సౌత్ ఆఫ్రికా, సౌదీ అరేబియా దేశాలతో పోలిస్తే భారత్ గత దశాబ్దాలుగా అధ్యయనం చేస్తే మానవ వనరుల అభివృద్ధిపరంగా,ఆయుష్ ప్రమాణం పరంగా, మోర్టాల్టీ పరంగా మొదలగు సామాజిక అభివృద్ధి అంశాలపరంగా అత్యంత దయనీయ పరిస్థితుల్లో వెనుకబడిపోతున్నది. ప్రపంచ బ్యాంకు గణాంక వివరాల ప్రకారం భారతదేశం జిడిపి రీత్యా చివరిస్థానంలో ఉంది. 1990-2021 మధ్యకాలంలో మానవ అభివృద్ధి చివరిస్థానం చేరుకున్నది. అనగా విద్య,వైద్య, జీవన ప్రమాణాల రీత్యా జి-20 దేశాలలో చివరి దేశం మనది. ముఖ్యంగా ఉద్యోగకల్పన రీత్యా శ్రామిక శక్తికి పరికల్పనలో కూడా అత్యంత తక్కువగా చివరి రెండో స్థానమైన 19వ స్థానంలో ఉంది. అనగా 15 సంవత్సరాలపైబడిన వారు శ్రామికులుగా చేస్తున్న వారి శాతం 1990లో 54.2 శాతం కాగా భారత్ అప్పుడు 18వస్థానంలో ఉండేది. 2021-22 నాటికి 19వో స్థానానికి పడిపోయింది. అంటే శ్రామికుల పనికల్పన శాతం 49.5 శాతం మాత్రమే. అంటే సగానికి సగం శ్రామిక శక్తి నిరుద్యోగంలో ఉన్నది.అంతేకాకుండా మహిళా సాధికారిక రీత్యా 1998లో 15గా ఉండగా 2022లో 18 స్థానానికి పోయింది. మహిళా రిజర్వేషన్ బిల్లును మనవారు ఎప్పటి నుంచో చేపట్టాలని అనుకుంటూనే ఉన్నారు. మహిళలు పార్లమెంటులో సభ్యులుగా ఉండే సంఖ్యను బట్టి మన ర్యాంకు 2022 నాటికి 18వ స్థానంలో ఉంది. ఆకలితో అలమటిస్తున్న వారి రీత్యా కూడా మనదేశం అత్యంత వెనుకబడి ఉంది. ఆహార ధాన్యాలు ఉత్పత్తిలో గణనీయంగా 7 మిలియన్ టన్నుల నుంచి 330 మిలియన్ టన్నులకు పెరిగినప్పటికీ ప్రజాపంపిణీ ద్వారా ఆహార ధాన్యాల సరఫరా ప్రపంచంలోని ఎక్కువగా మనదేశంలో ఉన్నప్పటికీ పోషక ఆహార లోపంలో ఎక్కువగా ప్రజలు ఉన్న దేశం మనది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2022 ప్రకారం 121 దేశాలలో 107వ దేశం మనది. స్టేట్ ఆఫ్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ ఇన్ ద వరల్డ్ రిపోర్టు 2022 ప్రకారం ఆకలి నిలయంగా మనదేశం 224.3 మిలియన్ ప్రజలు పోషకఆహార లోపంతో అల్లాడుతున్నారు. 50 శాతం స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారు. 74 శాతం ప్రజలు మనదేశంలో ఆరోగ్యవంతమైన పోషక ఆహారం తీసుకోవడం లేదని ఇటీవల ఐక్యరాజ్య సమితి ఏజెన్సీ నివేదిక తెలియచేసింది. మనవాళ్లు మాత్రం భారత్ మెరిసిపోతుందని పేదరికం గణనీయంగా తగ్గిపోతున్నదని చెప్పుకుంటున్నారు. సబ్సిడీలు ఉచితాలు దేశంలో పేదరికంతో పోరాడుతున్నాయని మర్చిపోయారు. ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులలో, ఉత్పత్తులతో ప్రజలు ఉద్యోగం కల్పించి ఆదాయాలు పెంపొందించి పేదరికం తగ్గిన దాఖలాలు లేవు. ఐక్యరాజ్యసమితి ప్రకారం రోజుకి సగటున 130 రూపాయలు ఖర్చుపెట్టగలిగితే వారుపేదలు కారు. మరి ఆ పేదరికపు లెక్కలు మన దగ్గర లేవు.తలసరి ఆదాయం రీత్యా చూస్తే మనదేశం 2020లో 197 దేశాలలో 142వస్థానంలో ఉందంటే ఆశ్చర్యం వేయక మానదు. 20-24 సంవత్సరాల వయసు వారిలో 63 శాతం నిరుద్యోగులు ఉన్నారని సెంటర్‌ఫర్ మానిటరింగ్ ఇండస్ ఎకానమీ తెలియచేస్తున్నది. నేడు మన ప్రధాని జి20 శిఖరాగ్ర సమావేశంలో దేశాలలో జిడిపి పెరిగితే సరిపోదు అందరితో కలిసి అభివృద్ధి జరగాలని సబ్కాసాత్ సబ్కా వికాస్ మంత్రం ప్రపంచ దేశాలకు రోల్‌మోడల్‌గా ఉండాలని ఆకాంక్షిస్తున్నారు. కావున జి-20 దేశాలలో భారత్ అగ్రస్థానానికి ఏమైనా దగ్గరిలో ఉందా అంటే లేదనే చెప్పాలి. జిడిపి రీత్యా భారత్ జి-20 దేశాలలో ఐదు శాతం కన్నా తక్కువగా ఉన్నది. తలసరి ఆదాయం మానవాభివృద్ధి సూచి,కార్మిక జనాభా ఉపాధి అవకాశాల రీత్యా ఆకలి సూచీ రీత్యా మిగతా సభ్యదేశాల కన్నా చాలా వెనుకబడి ఉంది. దేశంలో పై వాటిని సాధించగలిగితే జి-20 దేశాలలో మనదేశం ప్రముఖ దేశంగా ఉండగలదు. దేశంలో చేయవలసిన కర్తవ్యాలను మరచి గ్లోబల్ స్వప్నాలతో వెల్ఫేర్ ఆఫ్ ద వరల్డ్ అని వసుదైవ కుటుంబం అని గొప్పలు చెప్పుకుంటూపోతే సరిపోదు. మనదేశంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సంక్షేమ రీత్యా ఉంటే అప్పుడు మనదేశం ప్రపంచానికి రోల్‌మోడల్‌గా ఉంటుంది. అగ్రరాజ్యాలు అసూయపడే విధంగా 4100 కోట్ల రూపాయలకుపైగా జి-20 సమావేశాల నిర్వహణ కోసం భారత ప్రభుత్వం ఖర్చు చేసింది. ●

# ఏజెన్సీ గిరిజన విద్యకు గ్రహణం

పెనుక ప్రభాకర్

అనేక వేల సంవత్సరాల నుండి అడవులనే నివాసంగా ఏర్పరుచుకొని జీవనం సాగిస్తున్న వారిని సాధారణంగా గిరిజనులు లేదా ఆదివాసులు అంటారు. అయితే రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి ప్రకటించిన జాతులను 342(1) కింద షెడ్యూల్ ట్రైబ్‌గా పరిగణిస్తారు. వీరికి ప్రత్యేక సంస్కృతి భాషలు, సాంప్రదాయాలు ఉంటాయి. వీరి జీవన విధానం జీవనాధారం అటవీ ప్రాంతాల్లోని భూ సంపద, వృక్ష సంపద, నీటి సంపదలపై ఆధారపడి ఉంటుంది. ఇతర వర్గ ప్రజలతో పోలిస్తే అనేక రంగాలలో వెనుకబడి ఉన్న కారణంగా ప్రభుత్వం వీరికి కొన్ని ప్రత్యేక రాజ్యాంగ సదుపాయాలు కల్పించినది. గిరిజనులు అధికంగా నివసిస్తూ అభివృద్ధికి నోచుకోని, ఆర్థిక స్థాయిలో అంతరాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి రాష్ట్రపతికి ఆమోదం కోసం ప్రభుత్వం పంపుతుంది. అలా గుర్తించిన ప్రాంతాలను పాలన కోసం ప్రత్యేకంగా రాజ్యాంగం ఐదవ షెడ్యూల్‌లో నియమాలు పొందుపరిచారు. షెడ్యూల్డ్ ప్రాంతాలను ఏజెన్సీ ప్రాంతాలుగా కూడా పిలుస్తారు. షెడ్యూల్డ్ ప్రాంతాలలో గల భూములపై బదలాయింపుల ద్వారా గిరిజనేతరులకు హక్కులు సంక్రమించవు. గిరిజనులకు మాత్రమే భూములపై ప్రత్యేక హక్కులు ఉంటాయి. ఆ హక్కులను రక్షించడానికి ప్రత్యేక చట్టాలు నిబంధనలు ఉన్నాయి. స్వాతంత్ర్యం అనంతరం 1959లో భూమి క్రమబద్ధీకరణ నిబంధనలు ప్రభుత్వం రూపొందించిన తర్వాత వాటిని సవరిస్తూ 1970లో భూ నిబంధనలు ప్రభుత్వం తీసుకు వచ్చింది. వీటి ద్వారా గిరిజనులు గిరిజనేతరుల మధ్యభూ బదలాయింపులు నిషేధించబడ్డాయి. అలాగే గిరిజనేతరుల మధ్య కూడా భూబదలాయింపులు నిషేధించబడ్డాయి. 1996లో భారత ప్రభుత్వం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో స్థానిక పాలన ఉద్దేశించి ప్రత్యేకంగా పంచాయతీలు ప్రత్యేక నిబంధనల విస్తరణ చట్టం పేసా కూడా చేసింది. దీని ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం 1998లో షెడ్యూల్ ప్రాంతాల కోసం ప్రత్యేకంగా రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి కొత్త చట్టాన్ని తెచ్చింది. దీని ద్వారా గ్రామ సభలకు గ్రామపంచాయతీలకు మండల ప్రజాపరిషత్‌లకు స్థానిక పాలనలో ప్రత్యేక అధికారాలు, బాధ్యతలు కల్పించబడ్డాయి. భారత రాజ్యాంగ ఆర్టికల్ 29(1) ప్రకారంగా భారతదేశ భూభాగంలో నివసిస్తున్న పౌరుల్లో ఏదైనా విభాగంలో దాని సొంత భాష లిపి లేదా సంస్కృతిని కలిగి ఉన్న భాగాన్ని రక్షించే హక్కును కలిగి ఉంటుంది. 1954 నుంచి ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాలు ప్రజాపరిషత్ పాఠశాలలు పరిమితంగా అక్కడక్కడ ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలల్లో గిరిజన విద్య పరిమాణం శూన్యం. కనుక రాష్ట్రంలో గిరిజన అక్షరాస్యత 49.51 శాతం కనుక రాష్ట్రంలో ఇది దేశంలోని అతి తక్కువగా ఉందని 2011



లెక్కలు చెబుతున్నాయి. 1974-1975లో మొదలైన గిరిజన ఉపప్రణాళిక 20ఏళ్ల తర్వాత కూడా గిరిజన అభివృద్ధిలో మార్పు రాలేదని గిరిజన విద్యపై చిత్తశుద్ధి లేకపోవడమేనని 1974 తర్వాత గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా గిరిజన సంక్షేమ శాఖ వారు అక్కడక్కడ పాఠశాలలు స్థాపించారు. దీనిని ఆధారంగా చేసుకొని నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 1986 సంవత్సరంలో షెడ్యూల్ ఏరియాలో షెడ్యూల్ ట్రైబ్‌లతో భాష సంస్కృతిని రక్షించడానికి ఆ ప్రాంతంలో భాషా ప్రావీణ్యత కలిగిన షెడ్యూల్ ట్రైబల్ అభ్యర్థులకు ఉపాధ్యాయ పోస్టులు కల్పించి అక్షరాస్యత శాతాన్ని పెంచుటకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేయాలని తెలియచేసింది. ఆర్టికల్ 350ఏ ప్రకారంగా ప్రాథమిక దశలో మాతృభాషలో బోధనకు సౌకర్యాలు కల్పించాలని పిల్లలకు భాషాపరమైన మైనార్టీ వర్గాలకు చెందిన విద్య,ప్రాథమిక దశలో మాతృభాషలో బోధన కోసం తగిన సౌకర్యాలు అందించడం కోసం భారత రాజ్యాంగం ఆర్టికల్ 244(1) ఐదవ షెడ్యూల్ పేరా 5(1) ప్రకారంగా దీనికి అనుగుణంగా గవర్నర్ కేంద్ర ప్రభుత్వం ట్రైబల్ అడ్వైజర్ కమిటీ తీర్మానం ద్వారా ఒక నోటిఫికేషన్ జారీ చేసి జీవో ఎంఎస్ నెంబర్ 275 ద్వారా నియమాలు చేపట్టారు. 1998 ఐపాడ్ నిధులతో ప్రతి గిరిజన గూడానికి గిరిజన విద్యా వికాస కేంద్రాలు జివివికే మంజూరు చేసింది, ఏజెన్సీ జీవో అనుసరించి పాఠశాలకు రెండు కిలోమీటర్ల దూరంలో స్థానిక గిరిజనులతో భర్తీ చేసి వారికి తగిన శిక్షణ ప్రభుత్వమే ఇచ్చింది. అప్పుడు గిరిజనేతరులు ఈ జిఒను సుప్రీంకోర్టులో సవాలు చేయగా కోర్టు జీవో నెంబర్ 275ను 1998లో మరోమారు రద్దు చేసింది. చివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని విధివిధానాలు సవరణ చేసుకొని చట్టపరమైన అడ్డంకులు రాకుండా టిపిసిని సంప్రదించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన జీవో ఎంఎస్ నెంబర్ 3ను 10 జనవరి 2000 సంవత్సరంలో జారీ చేసింది. ఐదవ షెడ్యూల్‌లోని 342(1) అధికరణ ప్రకారం 1950 జనవరి 26 నుంచి అటవీ ప్రాంతంలో స్థిరనివాసం ఉన్న గిరిజనులు మాత్రమే అర్హులు అవుతారని కాబట్టి జీవో నెంబరు 3 అనుసరించి కొన్ని పోస్టులు మంజూరు చేసింది. ఆ తర్వాత జీవో నెంబర్ 3ని కూడా గిరిజనేతరులు ట్రిబ్యునల్‌లో సవాల్ చేయగా 19 సెప్టెంబర్ 2000 రోజున జీవో ఎంఎస్ నెంబర్ 3రద్దు కాబడింది. అప్పటి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు హైకోర్టులో పిటిషన్ వేయగా తిరిగి జీవో నెంబర్ 3ని 23 నవంబర్ 2001 నుంచి పునరుద్ధరించారు. ఆ తర్వాత 2008, 2012, 2013 డిఎస్సీలలో వంద శాతం గిరిజనులకు నియామకాలు పదోన్నతులు దక్కాయి. 21 ఏళ్ల తర్వాత జీవో నెంబర్ 3పై సుప్రీంకోర్టు ఇచ్చిన అనుకూల తీర్పు వల్ల 29 రకాల ఏజెన్సీ ఉత్తర్వులపై ప్రభావం పడింది. ఇందుకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రభుత్వాలు చొరవ తీసుకొని సుప్రీంకోర్టులో రివ్యూపిటిషన్ వేసి నాలుగు ఏళ్లు అవుతున్నా ఏ తీర్పు రాకపోవడంతో రాష్ట్రాల గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విధంగా ప్రాంతీయ గిరిజనుల భాషలో విద్యార్థులకు అందాల్సిన విద్యకు ఇక నుంచి గ్రహణం పట్టినట్లు అవుతుంది. ఇప్పటికైనా ఆయా ప్రభుత్వాలు చొరవ తీసుకొని ఏజెన్సీ జీవోలను కాపాడవలసిన అవసరం ఉన్నది. ●




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.